www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 24-3-2024 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 356

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం; తిథి: చతుర్దశి ఉ. 9.57 తదుపరి పౌర్ణమి; నక్షత్రం: పుబ్బ ఉ. 7.35 తదుపరి ఉత్తర; వర్జ్యం: మ.3.42-5.30; దుర్ముహూర్తం: సా.4.47-5.36; అమృతఘడియలు: రా.2.31-4.20; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.20; సూర్యాస్తమయం: 6.24

వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఎస్ఐబీ మాజీల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం

ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావుపై లుక్‌ఔట్ నోటీసు

ఇద్దరు అదనపు ఎస్పీల విచారణ.. అరెస్టు

2 గదుల్లో ట్యాపింగ్.. విదేశీ టెక్నాలజీ వాడకం

ప్రణీత్‌రావు విచారణలో కీలక ఆధారాల సేకరణ

హైదరాబాద్ సిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీలోని మాజీ అధికారుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ట్యాపింగ్ కుట్రలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు ఆయన హయాంలో పనిచేసిన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహా మొత్తం 8 మంది పోలీసు అధికారులు, ఓ మీడియా సంస్థ యజమాని, పలువురు రాజకీయ నేతలు భాగస్వాములని విచారణాధికారులు గుర్తించారు. కస్టడీలోని ప్రణీత్‌రావు

మిగతా 13వ పేజీలో...

మోదీ వేటకు విలవిల!

'మాయాబజార్' సినిమాలో ఘటోత్కచుడి సైన్యం 'కోర్ కోర్ శరణు కోర్' అని ప్రత్యర్థులను వేటాడినట్టుగా ఇప్పుడు ప్రధాన మంత్రి మోదీ రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఇదే ఆశిస్తున్నారు. శరణు కోరిన వారు మాత్రమే రాజకీయాల్లో మనగలుగుతున్నారు. ప్రాంతీయ పార్టీల స్వయంకృతాపరాధమే ఇది. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల సందర్భంగా మద్యం వ్యవహారంలో ముడుపులు తీసుకోవలసిన అవసరం ఉండేది కాదు కదా? ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ర్టాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అయితే, అప్పుడు ఆమెకు తెలియదు- తన చర్య వల్ల ఏర్పడిన శూన్యాన్ని ప్రధాని మోదీ తన పార్టీకి అనుకూలంగా మార్చుకుంటారని! తత్వం బోధపడే సరికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు కనీసం సొంత రాష్ట్రంలో అయినా అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ అనే రాజకీయ పెనుభూతానికి తల వొంచక తప్పదని గుర్తించారు.

2019కి ముందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కాంగ్రెస్‌తో చేతులు కలిపి... ప్రతిపక్షాలను ఏకం చేసే ప్రయత్నం చేసి, ఆ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నారు. ఫలితంగా రాష్ట్రం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల్లోకి వెళ్లి విలవిల్లాడుతోంది. తత్వం బోధపడిన చంద్రబాబు మరోమారు ప్రధాని మోదీని ఆశ్రయించారు.

మోదీ ఎంతటి ప్రమాదకర రాజకీయ నాయకుడో గుర్తించగలిగిన వారు ఆయన పట్ల విధేయత ప్రదర్శిస్తూ రాజకీయం చేసుకోగలుగుతున్నారు. ధిక్కరించిన వారు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి.

జగన్ రెడ్డిపై నమోదైన కేసులతో పోల్చితే అరవింద్ కేజ్రీవాల్ పై పెట్టిన కేసు ఏ పాటిది? లిక్కర్ వ్యవహారంలో చేతులు మారిన మొత్తం వంద కోట్లని ఈడీ అధికారులే చెబుతున్నారు. వేల కోట్ల అవినీతితో పోల్చితే వంద కోట్లు ఏ మూలకు? అవినీతికి పాల్పడాలనుకున్నా అనుభవం కూడా కావాలి. ఆ అనుభవం లేనందువల్ల కాబోలు కేజ్రీవాల్ దొరికిపోయారు.

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాలు అంటూ గాల్లో మేడలు కట్టారు. మహారాష్ట్రలో జెండా పాతాలనుకుంటే సొంత రాష్ట్రంలోనే ప్రజలు ఆయన గులాబీ జెండాను పీకేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కుమార్తె కవితను ఈడీ అధికారులు అరెస్టు చేసి తీసుకెళ్లినా నోరు కూడా విప్పలేని పరిస్థితిలో కేసీఆర్ ఉన్నారు.

4

గడచిన దశాబ్దకాలంగా దేశంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే, భారతీయ జనతా పార్టీతో తీవ్రంగా విభేదించిన వారే కాదు- అతిగా అంట కాగిన వారు కూడా బతికి బట్ట కట్టలేని పరిస్థితి. ఒడిసా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వంటి వారు జాతీయ రాజకీయాల జోలికి పోకుండా ఉన్నందునే కడుపులో నీళ్లు కదలకుండా అధికారంలో కొనసాగగలుగుతున్నారు.

ఇండియా కూటమిలో మిగిలిన బలమైన నాయకుడు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక్కరే. ఈ ఎన్నికల తర్వాత కూడా స్టాలిన్ ఇదే విధంగా ప్రధాని మోదీని వ్యతిరేకించి నిలబడతారని చెప్పలేం. ప్రాంతీయ పార్టీల సంహారం అనే రాజసూయ యాగం నుంచి ప్రస్తుతానికి తప్పించుకున్న పార్టీల పరిస్థితి తాజాగా జరగనున్న లోక్ సభ ఎన్నికల తర్వాత ఎలా ఉంటుందో చెప్పలేం.



కొత్త పలుకు!

యావత్ భారతావని కాషాయ దళం ఏలుబడిలోకి వచ్చేవరకు ప్రధాన మంత్రి విశ్రమించక పోవచ్చు. 2024 తర్వాత దేశంలో పరిస్థితులు ఎలా ఉండబోతున్నాయో తెలిసిపోతోంది. స్వతంత్రంగా పనిచేసే వ్యవస్థల కోసం వెతుక్కోవాల్సిందే! ప్రధానమంత్రి మోదీ ప్రస్తుతానికి మహా శక్తిమంతుడు కావొచ్చు. కానీ ఆయనకంటే ప్రకృతి మరింత శక్తిమంతమైనది. సమతుల్యం కోసం ప్రకృతి కల్పించుకుంటుంది. భారతీయ జనతా పార్టీ ఇప్పుడు తిరుగులేని శక్తిగా కనిపించవచ్చు. అయితే ఆ పార్టీ పునాదులు బలహీనపడుతున్నాయి. అది కూడా ప్రధాని మోదీ చర్యల వల్లే.

నాటి ఇందిరా గాంధీ బాటలోనే ప్రస్తుత ప్రధాని మోదీ కూడా నడుస్తున్నారు. బలమైన నాయకులను పక్కన పెట్టి అసమర్థులను, బలహీనులను ముఖ్యమంత్రులను చేస్తున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఇదే జరిగింది. ఇందిరా గాంధీ లేకపోతే కాంగ్రెస్ లేదు అనే భావన ఒకప్పుడు ఉండేది. ఇప్పుడు అదే విధంగా నరేంద్ర మోదీ లేకపోతే భారతీయ జనతా పార్టీ పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మోదీ రూపంలో ప్రస్తుతం బీజేపీకి లభిస్తున్న బలమే దీర్ఘకాలంలో ఆ పార్టీకి బలహీనత అవుతుంది. కాంగ్రెస్‌కు పట్టిన దుర్గతే భవిష్యత్తులో బీజేపీకి కూడా పట్టవచ్చు.

కాంట్రాక్టులు దక్కాలంటే 8 నుంచి 15 శాతం వరకు కమీషన్ తీసుకోవడం ఇప్పుడు సర్వసాధారణం అయింది. ఎలక్టోరల్ బాండ్స్ అని ఇప్పుడు కొత్తగా వచ్చాయి. విచిత్రం ఏమిటంటే అదానీ గ్రూప్ మాత్రం బాండ్లు కొన్నట్టు ఎక్కడా వివరాలు లేవు. నిజంగా ఇది ఎనిమిదో వింతే. దర్యాప్తు ఏజెన్సీలను చూపెట్టి బాండ్లు వసూలు చేసుకోవడం కూడా అవినీతికి మరో రూపమే.

ఉగాది తర్వాత కేసీఆర్ రోడ్‌షో

బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్‌లు కూడా

మరో మూడు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్

నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి బరిలో క్యామ మల్లేశ్

16 స్థానాలకు పూర్తయిన ఎంపిక

హైదరాబాద్‌కు ఖరారుకాని అభ్యర్థి



హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారం చేజారడంతో క్యాడర్‌లో స్థైర్యం దెబ్బతిన్న వేళ.. నేతలంతా ఒక్కొక్కరుగా కారు దిగుతుండడంతో పార్టీ బలహీనపడిన వేళ.. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మూడో స్థానమేనని సర్వేలన్నీ స్పష్టం చేస్తున్న వేళ.. అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతున్నారు. శ్రేణుల్లో ధైర్యం నింపి.. కనీస సంఖ్యలోనైనా ఎంపీ సీట్లను దక్కించుకోవడం ద్వారా పార్టీ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయిన నేపథ్యంలో ఉగాది పండుగ (ఏప్రిల్ 9వ తేదీ) తరువాత ప్రచారం మొదలుపెట్టనున్నారు. గతంలో భారీ బహిరంగ సమావేశాలకే ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్.. ఈసారి వాటితోపాటు రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఎక్కువగా పాల్గొనాలని నిర్ణయించారు. తద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని భావిస్తున్నారు. మొత్తం 17 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం ఉండేలా పార్టీ శ్రేణులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగాను 13 స్థానాలకు ఇంతకుముందే అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. మరో మూడు స్థానాలకు అభ్యర్థులను శనివారం ప్రకటించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్‌ను బరిలోకి దింపాలని



పద్మారావు గౌడ్



కంచర్ల కృష్ణారెడ్డి



క్యామ మల్లేశ్

మిగతా 12వ పేజీలో...

కవిత ఆడపడుచు కొడుకు
మేక శరణ్‌పై ఈడీ ఫోకస్!

ఆయన ఇల్లు, మరికొన్ని చోట్ల సోదాలు

మద్యం కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

సౌత్ గ్రూప్ ఆర్థిక లావాదేవీల్లో ఆయన కీలక పాత్ర పోషించాడని ఈడీ అఫిడవిట్

అక్రమ సొమ్మును బదిలీ చేసిందీ శరణే

2సార్లు విచారణకు పిలిచినా రాలే: ఈడీ

కవిత కస్టడీ మరో 3 రోజుల పొడిగింపు

26 వరకు ఈడీ విచారణకు కోర్టు ఓకే

'రౌజ్ అవెన్యూ'లో కవిత బెయిల్ పిటిషన్

న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆడపడుచు అఖిల కొడుకు మేక శరణ్‌పై దృష్టి సారించింది. అతని కుటుంబం నివాసం ఉండే హైదరాబాద్ మాదాపూర్‌లోని డీఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో, మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. శనివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు కొనసాగిన సోదాల్లో ఈ కేసుకు సంబంధించి కొన్ని

మిగతా 13వ పేజీలో...

ఢిల్లీ హైకోర్టులో కేజ్రీ పిటిషన్

తన అరెస్టు చట్ట వ్యతిరేకమని, వెంటనే విడుదలకు ఆదేశించాలని కోరిన ఢిల్లీ సీఎం

14

విచారణకు 27 వరకు ఆగాల్సిందే: కోర్టు

ఆయనను నిష్పాక్షికంగా విచారించాలన్న జర్మనీ

మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యమా?: భారత్



మిర్యాలగూడలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడ్‌తో బారులు తీరిన ట్రాక్టర్లు

సన్నాల మాటున.. దొడ్డు మోసం!

రేషన్ బియ్యం కేజీ రూ.10కి కొని రీసైక్లింగ్

బ్రాండెడ్ సన్న బియ్యంగా రంగురంగుల బస్తాల్లోకి

కేజీ రూ.40 చొప్పున విక్రయం.. మిల్లులు అడ్డాగా దందా

కోతల వేళ సిండికేట్‌గా మిల్లర్లు.. సన్నాల ధరలు ధమాల్

క్వింటాకు రూ.500 తగ్గింపు.. మిర్యాలగూడలో దందా

గన్నీ సంచులకు ఖాప్రా చీడ.. మిల్లర్లకు కష్టాలు

ఆ సంచుల్లోని బియ్యం తీసుకోవడానికి ఎఫ్‌సీఐ నో

వరంగల్, నల్లగొండ, జగిత్యాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మీరు సన్నబియ్యం అనుకుంటూ వండుకుంటున్న బియ్యం అసలు సన్న బియ్యమే కాకపోవచ్చునేమో! ఆ బియ్యం కోసం మీరు నాలుగైదింతల మేర ధర ఎక్కువగా పెట్టి కొని ఉండవచ్చేమో! దొడ్డు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి మీకు సన్న బియ్యంగా అంటగడుతున్నారేమో! ఎందుకంటే వ్యాపారులు, రైస్ మిల్లర్లు కలిసి సన్న బియ్యం పేరుతో వినియోగదారులను నిండా ముంచుతున్నారు. ఈ 'రేషన్ బియ్యం మాఫియా' దందా యథేచ్ఛగా జరుగుతున్నా పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల

మిగతా 2వ పేజీలో...

సచివాలయం ఖర్చు డబుల్!



అంచనా రూ.617 కోట్లు..

వ్యయం రూ.1,140 కోట్లు

సవరించిన అంచనాల్లో పొందుపర్చిన ఆర్‌అండ్‌బీ

రేవంత్ సర్కారు విస్మయం

వివరాలు ఇవ్వాలని ఆర్ అండ్ బీకి ఆదేశం

13

రాష్ట్రపతిపై సుప్రీంకోర్టులో
కేరళ సర్కారు దావా

4 బిల్లులపై సంతకాలు చేయడం లేదు.. కారణాలూ చెప్పడం లేదని ఆరోపణ



ఆమోదించొద్దని కేంద్రం సలహా ఇచ్చినట్టు ఆక్షేపణ

రిట్ పిటిషన్‌లో ప్రతివాదిగా మాత్రం రాష్ట్రపతి కార్యదర్శి పేరు

గవర్నర్ పైనా వ్యాజ్యం.. బిల్లులపై తాత్సారం చేస్తున్నారని విమర్శ

కోర్టు ఆర్డర్ల నుంచి తప్పించుకునేందుకే రాష్ట్రపతి పరిశీలనకు పంపారని వ్యాఖ్య

14



కరువు సాయంపై సుప్రీంలో
కర్ణాటక పిటిషన్

ఎన్డీఆర్ఎఫ్ నిధుల్ని తక్షణం విడుదల చేసేలా కేంద్రానికి సూచనలివ్వాలి

గత్యంతరం లేకే పోరాటం: సిద్దరామయ్య

100 రోజుల పాలనకు ఓటు



లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రచారాస్త్రమిదే

రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకున్న ఉత్సాహం.. వంద రోజుల పాలనతో ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న సానుకూలత.. ప్రత్యర్థి పార్టీల్లో ఒకటి పూర్తిగా బలహీనపడటం. సర్వేలన్నీ తామే ఎక్కువ సీట్లు గెలుస్తామని చెబుతున్న నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ రెట్టించిన ఉత్సాహంతో సిద్ధమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసివచ్చిన తుక్కుగూడలో మరోసారి సభ నిర్వహించి ప్రచారాన్ని ఉధృతం చేయనుంది.

తుక్కుగూడ నుంచే ఎన్నికల శంఖారావం

ఏప్రిల్ తొలి వారంలో భారీ బహిరంగ సభ

రాహుల్, మల్లికార్జున ఖర్గే హాజరయ్యే అవకాశం

తెలుగులో మేనిఫెస్టో విడుదల చేయనున్న నేతలు

పథకాలు, పాలన చూసి ఓటేయాలని ఓటర్లను కోరనున్న హస్తం పార్టీ

లోక్‌సభ, అసెంబ్లీ, బూత్‌స్థాయిలో కమిటీలు

హైదరాబాద్/మహేశ్వరం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల శంఖారావానికి సన్నద్ధమవుతున్న తెలంగాణ కాంగ్రెస్.. వంద రోజుల పాలనను అస్త్రంగా ఉపయోగించుకోనుంది. ఇదే అంశంతో రాష్ట్రంలో ప్రజలను ఓటు అడగాలని పార్టీ నిర్ణయించింది. వంద రోజుల్లో అమలు చేసిన పథకాలు, హామీలను ప్రజలకు వివరించి, తమకు ఓటేయాలని కోరనుంది. రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలన వచ్చిందని చెబుతున్న కాంగ్రెస్.. దీన్ని ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్లనుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో భారీ బహిరంగ సభను

మిగతా 12వ పేజీలో...

కన్నీటి మాస్కో

150కి పెరిగిన మృతుల సంఖ్య

దాడులు తమ పనేనని ఐఎస్ ప్రకటన

క్రైస్తవుల సమావేశమే లక్ష్యం

సిరియాలో రష్యా జోక్యంపై ప్రతీకారంగానే?

ఉక్రెయిన్ హస్తం ఉంది: పుతిన్

దాడిని ఖండించిన ప్రధాని మోదీ



మాస్కో, మార్చి 23: రష్యా రాజధాని మాస్కోలో శుక్రవారం రాత్రి జరిగిన ఉగ్రదాడిలో మృతుల సంఖ్య 150కి పెరిగింది. ఈ మారణహోమం తమ పనేనని ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ అఫ్గానిస్థాన్ శాఖ ప్రకటించింది. అయితే, ఉగ్రవాదులకు ఉక్రెయిన్‌తో సంబంధాలున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. దీనిని ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది. తమతో యుద్ధాన్ని మరింతకాలంపాటు పొడిగించటానికే పుతిన్ ఈ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించింది. ఉగ్రదాడి నేపథ్యంలో

మిగతా 14వ పేజీలో...

ఉచిత ఇసుకకు అడ్డంకులొద్దు!

సొంత ఇళ్లు, నిర్మాణాలు చేపట్టే ప్రజలు ఫ్రీగా తీసుకెళ్లొచ్చు

12

గ్రామాలు, మండల కేంద్రాల్లోని ప్రజలకు అవకాశం

ఇందిరమ్మ ఇళ్లకూ ఫ్రీ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు

1, 2, 3 క్యాటగిరీ ఇసుక రీచ్‌లకు వర్తింపు



789 టీఎంసీలు కేటాయించాలి

పాత ప్రాజెక్టులకు 299, నిర్మాణంలో ఉన్నవాటికి 238

2

కట్టబోయేవాటికి 216, తాగునీటి అవసరాలకు 36!

కృష్ణా ట్రైబ్యునల్‌లో తెలంగాణ స్టేట్ ఆఫ్ కేస్

న్యాయమైన వాటా కింద కేటాయించాలని వినతి

తనది కాని భూమిని ఎలా అమ్ముతారు?

» హైకోర్టు ప్రశ్న.. మహాభారతంలోని ఉద్యోగ పర్వం ప్రస్తావన

» పిటిషనర్లకు రూ.వేయి వంతున జరిమానా

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): "మహాభారతంలోని ఉద్యోగ పర్వంలో శ్రీకృష్ణుడు పాండవులకు కనీసం ఐదు ఊళ్లు అయినా ఇవ్వాలని కోరినప్పుడు.. నాది కానిది.. ఇతరులకు దానం చేసిన రాజ్యాలను పాండవులకు ఎలా ఇవ్వగలనని.. దుర్యోధనుడు సమాధానం ఇస్తాడు. దీని ప్రకారం ఒక ఆస్తిపై టైటిల్ హక్కును కోల్పోయిన తర్వాత దానిని ఇతరులకు మళ్లీ కేటాయించలేమన్న విషయం స్పష్టమయింది"అని హైకోర్టు వ్యాఖ్యానించింది. అలాంటప్పుడు 1983లో జరిగిన విక్రయ లావాదేవి(సేల్ ట్రాన్సాక్షన్) అమల్లో ఉన్నప్పుడు.. అదే భూమిని 1997లో కొనుగోలు చేశాం.. 2013లో కొనుగోలు చేశాం.. 2005లో కొనుగోలు చేశాం.. అంటూ ఇతరులు దావాలు వేయవచ్చా అని ప్రశ్నిస్తూ ఈ కథను జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం ప్రస్తావించింది. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లి రెవెన్యూలో (శంకర్ హిల్స్ లేఅవుట్) సర్వే నెంబర్ 111, 134 సహా అనేక సర్వే నంబర్లలో ఉన్న ప్లాట్లలో 500 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెంబర్ 700 వారసత్వం ద్వారా సీతాఫల్‌మండికి చెందిన పిటిషనర్ గోపు నాగమణికి సంక్రమించింది. దాదాపు 460 ఎకరాల్లో 1983 నుంచి 1986 మధ్యలో 3,328 మంది ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసి 1989లో అసోసియేషన్‌గా ఏర్పడ్డారు. ప్లాట్ ఓనర్స్ అభివృద్ధి పనులను మున్సిపాల్టీ అడ్డుకోగా వారు హైకోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకుని.. హద్దును మళ్లీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పిటిషనర్ విద్యుత్ కనెక్షన్ కోసం ఎస్పీడీసీఎల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆ భూమి వివాదాస్పద స్థలం అని పేర్కొంటూ విద్యుత్ సంస్థ కనెక్షన్ ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. కాగా ఈ వ్యాజ్యంలో భూవివాదంలో టైటిల్ క్లెయిం చేస్తున్న జైహింద్ గ్రీన్‌ఫీల్డ్ సంస్థ, ఇతరులు ఇంప్లీడ్ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం.. పిటిషనర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఎస్పీడీసీఎల్‌కు ఆదేశాలు జారీచేసింది. సంబంధం లేని పిటిషన్‌లో ఇంప్లీడ్ అయినందుకు ప్రతిపాదిత పార్టీలకు రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించింది.

బొల్లారంలో 2.5 కిలోల అల్ఫా పీహెచ్‌పీ డ్రగ్ పట్టివేత

» మంఖాల్‌లో 11.5 కిలోల 3-ఎంఎంసీ స్వాధీనం

» సొత్తు విలువ రూ.2.3 కోట్లు.. ఇద్దరి అరెస్ట్

జిన్నారం/హైదరాబాద్ సిటీ, మార్చి 23: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం పారిశ్రామిక వాడలోని రసాయన పరిశ్రమలపై డ్రగ్ కంట్రోల్, ఎక్సైజ్ శాఖ దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి మెడికెమ్ పరిశ్రమంలో సోదాలు చేసిన అధికారులు.. 2.5 కిలోల నిషేధిత అల్ఫా పీహెచ్‌పీ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి మెడికెమ్ ల్యాబ్స్ నిర్వాహకుడు పెద్దోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. అధికారుల విచారణలో ఈ డ్రగ్‌ను నెదర్లాండ్స్‌కు ఎగుమతి చేస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మంఖాల్‌లోని వనమాలి ఆర్గానిక్స్‌లోనూ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.1.15 కోట్ల విలువ చేసే 11.5 కిలోల 3-మిథైల్‌మెత్కాథినోన్(3-ఎంఎంసీ) అనే నిషేధిత డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ కేవీ.రాజగోపాల్‌ను అరెస్టు చేశారు. ఈ డ్రగ్‌ను నెదర్లాండ్స్ తదితర దేశాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

పరారీలో కల్వకుంట్ల కన్నారావు ?

» ఓ భూఆక్రమణ కేసులో ప్రధాన నిందితుడు

ఆదిభట్ల, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఓ భూఆక్రమణ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు పరారైనట్టు సమాచారం. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడ పరిధి సర్వే నంబర్ 32లో ఉన్న 2.15ఎకరాలకు సంబంధించిన భూవివాదంపై ఓఎస్ఆర్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ శ్రీనివాస్ ఈ నెల 3న ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్వకుంట్ల కన్నారావు సహా 38 మందిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కన్నారావు ప్రధాన అనుచరుడు డేనియల్ సహా ఎనిమిది మందిని ఇప్పటిదాకా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జక్కిడి సురేందర్‌రెడ్డి, జక్కిడి హరినాథ్, కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు, శివ, డేనియెల్ ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీళ్లలో నలుగురిని ఇప్పటికే రిమాండ్ చేశారు. అయితే, తనపై ఆదిభట్ల పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కన్నారావు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. అయితే, కన్నారావు మాత్రం ప్రస్తుతం పరారీలో ఉన్నారు. దీంతో కల్వకుంట్ల కన్నారావును పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

లింగ నిర్ధారణ గుట్టు రట్టు

» వరంగల్ దేశాయిపేటలో వైద్యురాలు, నర్సు అరెస్టు

వరంగల్ మెడికల్, మార్చి 23: వరంగల్ దేశాయిపేటలోని ఓ స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. శనివారం సాయంత్రం ఓ మహిళా కానిస్టేబుల్‌తోపాటు మరో కానిస్టేబుల్ మఫ్టీలో వెళ్లగా.. ఆ సమయంలో స్కానింగ్ సెంటర్‌లో ముగ్గురు గర్భిణులున్నట్లు సమాచారం. అనంతరం అక్కడ గర్భ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు నిర్ధారించుకున్నాక మఫ్టీలో ఉన్న పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారమివ్వడంతో వారు అక్కడికి చేరుకుని స్కానింగ్ మిషన్ స్వాధీనం చేసుకోవడంతోపాటు వైద్యురాలు, నర్సును అదుపులోకి తీసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సమాచారం అందడంతో డిప్యూటీ డీఎంహెచ్‌వోతోకూడిన ఓ బృందాన్ని అక్కడికి పంపారు. ఈ బృందం కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపినట్లు ధ్రువీకరించడంతో స్కానింగ్ సెంటర్ నిర్వాహకులపై డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాలరావు ఇంతేజార్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వైద్యురాలు డాక్టర్ సవిత, నర్సు మాధవిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలను పోలీసులు ఆదివారం వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

కెనడాలో తాత్కాలిక విదేశీ కార్మికులపై పరిమితులు

» మే 1 నుంచి అమలులోకి రానున్న ఆంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 23: తాత్కాలిక విదేశీ కార్మికుల వలసలపై కెనడా ప్రభుత్వం తొలిసారిగా కఠిన ఆంక్షలు విధించడానికి సిద్ధమైంది. రానున్న మూడేళ్లలో తాత్కాలిక నివాసితుల సంఖ్యను 5 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆ దేశ జనాభాలో ఇది 6.2 శాతం (25 లక్షల మంది)గా ఉంది. దేశంలోని ప్రావిన్సులతో సంప్రదింపుల అనంతరం ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. విద్య, ఉపాధి కోసం విదేశాల నుంచి వలసలు పోటెత్తడంతో కెనడాలో గృహసంక్షోభం తలెత్తింది. భారీ వలసల కారణంగా గృహాలకు కొరత నెలకొందని, సేవల కోసం డిమాండ్లు పెరుగుతున్నాయని ఇప్పటికే కొన్ని ప్రావిన్సులు ఆందోళన వ్యక్తం చేశాయి. తాత్కాలిక విదేశీ కార్మికులకు అనుమతులపై మే 1 నుంచి ఆంక్షలు అమలులోకి రానున్నాయి.

మొయిత్రా నివాసాల్లో సీబీఐ సోదాలు

న్యూఢిల్లీ/ కోల్‌కతా, మార్చి 23: లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు బహుమతులు తీసుకున్నారన్న కేసులో తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎంపీ మహువా మొయిత్రా నివాసాల్లో శనివారం సీబీఐ సోదాలు జరిపింది. మహువాపై వచ్చిన ఆరోపణల మీద దర్యాప్తు చేయాలని లోక్‌పాల్ ఆదేశించడంతో ఈ సోదాలు చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణ నగర్‌లో ఉన్న రెండు అపార్ట్‌మెంట్లు, కోల్‌కతాలోని ఆలీపూర్‌లో ఆమె తండ్రి దీపేంద్రలాల్ మొయిత్రా ఉంటున్న అపార్ట్‌మెంట్లో తనిఖీలు జరిపింది. పెద్దసంఖ్యలో కేంద్రబలగాలు రక్షణగా రాగా సీబీఐ అధికార్లు ఈ సోదాలు చేశారు. రానున్న ఎన్నికల్లో కూడా ఆమె తృణమూల్ కాంగ్రెస్ తరఫున కృష్ణనగర్ నుంచే పోటీ చేయనుండడం గమనార్హం.

ఆస్ట్రేలియా విద్యార్థి వీసా నిబంధనలు కఠినతరం

న్యూఢిల్లీ, మార్చి 23: విద్యార్థి వీసా ప్రక్రియను ఆస్ట్రేలియా కఠినతరం చేస్తోంది. తీవ్ర గృహ సంక్షోభం ఎదుర్కొంటున్న ఆ దేశంలో భారీ వలసలతో హౌసింగ్ మార్కెట్‌పై ఒత్తిడి పెరిగింది. గణాంకాల ప్రకారం 2023లో భారత్, చైనా, ఫిలిప్పీన్స్ నుంచి వచ్చిన విద్యార్థులతో ఆస్ట్రేలియాలో రికార్డుస్థాయి వలసలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో కఠిన చర్యలకు ప్రభుత్వం సిద్ధమైంది. అంతర్జాతీయ విద్యార్థులు కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా చదువుకోవడానికి తమ దేశానికి వచ్చేలా చూడాలని భావిస్తోంది. దీనిలో భాగంగా ఈ శనివారం (మార్చి 23) నుంచి స్టూడెంట్, గ్రాడ్యుయేట్ వీసాలకు అవసరమైన ఆంగ్ల ప్రావీణ్య స్థాయులను పెంచింది. ఇకపై ఆ దేశంలో చదవాలనుకొనే విద్యార్థులు ఆంగ్ల భాషా నైపుణ్య పరీక్షలో అత్యధిక రేటింగ్ సాధించాల్సి ఉంటుంది. అలాగే వారి వసతి వివరాలను నిశితంగా పరిశీలించనున్నారు. కొంతమంది సందర్శకులకు వారి వీసాలపై 'నో ఫర్దర్ స్టే' షరతులతో పని ఎంపికలు పరిమితం చేస్తారు. అంతర్జాతీయ విద్యార్థులను రిక్రూట్ చేసే సమయంలో వీసా నిబంధనలను తరచుగా ఉల్లంఘిస్తున్న ఎడ్యుకేషన్ ప్రొవైడర్లను సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలను..ఆ ప్రాంతాల్లో

కట్టాలని చెప్పిందెవరు?

బ్యారేజీలు నీటి మళ్లింపు కోసమా? నిల్వ కోసమా?.. డీపీఆర్‌లపై సీడబ్ల్యూసీ అభ్యంతరాలను పరిష్కరించారా?

» సీడీవో, క్వాలిటీ కంట్రోల్ సలహాలను పాటించారా?

» బ్యారేజీలకు ప్రమాదాలు పొంచి ఉంటే ఏం చేయాలి?

» రాష్ట్ర నీటి పారుదల శాఖకు నిపుణుల కమిటీ ప్రశ్నలు

» ఈ నెల 26 కల్లా ప్రశ్నలకు వివరణ ఇవ్వాలని ఆదేశం



హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఆయా ప్రాంతాల్లో కట్టాలని చెప్పిందెవరని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ.. రాష్ట్ర నీటిపారుదల శాఖను ప్రశ్నించింది. 2019 వానాకాలం తర్వాత ప్రమాద సంకేతాలిచ్చినా.. నివారణ చర్యలు తీసుకోకపోవడంతోనే కాలక్రమేణా తీవ్రత పెరిగి మూడు బ్యారేజీలకు నష్టం పెరిగిందా? బ్యారేజీలను ప్రారంభించిన కొద్దిరోజులకే వాటి దిగువన రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్లింత్ శ్లాబు, సీసీ బ్లాకులు, టోయ్‌వాల్, లాంచింగ్ అప్రాన్ వంటివి ఎందుకు కొట్టుకుపోయాయి? వాటికి నష్టం ఎందుకు జరిగింది? అని కమిటీ ప్రశ్నించింది. ఈ నెల 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లో పర్యటించి రాష్ట్ర నీటిపారుదల శాఖలోని అన్ని విభాగాలతో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించిన చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ.. తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రశ్నావళిని అందించింది. వీటికి సమాధానాలను వెంటనే సీల్డ్‌కవర్‌లో అందజేయాలని కోరింది. అయితే మంగళవారం కల్లా అందజేస్తామని నీటిపారుదల శాఖ అధికారులు నివేదించగా.. సమ్మతి తెలిపింది. కాగా, బ్యారేజీలకు ప్రమాదాలు పొంచి ఉన్నట్టు/నష్టాలు జరిగినట్టు గుర్తించిన సమాచారాన్ని వరుస క్రమంలో తెలియజేస్తూ సమగ్ర నివేదికను అధికారులు సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో.. ప్రమాదాలు పొంచి ఉన్నట్టు గుర్తించినప్పుడు నీటిపారుదల శాఖ అధికారులు తీసుకున్న చర్యలేంటి? నిర్మాణ సంస్థలకు జారీ చేసిన ఆదేశాలేంటి? నిర్మాణ సంస్థలు తక్షణమే మరమ్మతులు చేపట్టాయా? వంటి వివరాలు ఈ నివేదికలో ఉండాలి. ఒకవేళ ముందుజాగ్రత్త చర్యలేమైనా తీసుకుంటే తెలపాలి. చర్యలు తీసుకోకపోతే కారణాలు వెల్లడించాలి. బ్యారేజీల్లో ఏదైనా అసాధారణ పరిణామం గుర్తించిన సందర్భాల్లో పరిశీలన డేటా నమోదు, విశ్లేషణ, అన్వయం (డేటా ఇంటర్‌ప్రిటేషన్), వాటి ఆధారంగా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసే విభాగం (అధికారి) ఏది? దీనికోసం ఎలాంటి ప్రోటోకాల్స్ అనుసరిస్తున్నారు? అని అయ్యర్ కమిటీ ప్రశ్నించింది.

జరిగిన తప్పులేంటి? కారకులెవరు?


రాష్ట్ర నీటిపారుదల శాఖలోని వివిధ విభాగాల పనితీరు, సమన్వయాన్ని అర్థం చేసుకోవడంలో భాగంగా శాఖ మౌలిక స్వరూపంపై పలు కీలక ప్రశ్నలను అయ్యర్ కమిటీ సంధించింది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన లోపాలు, లోటుపాట్లను గుర్తించి.. బాధ్యులను ధ్రువీకరించడానికి ఈ సమాచారం కీలకం కానుంది. శాఖలోని అన్ని విభాగాల ఈఎన్‌సీల నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల స్థాయి వరకు ఉన్న అధికారాల క్రమాన్ని తెలియజేసేలా శాఖ ఆర్గనైజేషన్ చార్ట్‌ను సమర్పించాలని కోరింది. బ్యారేజీల నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో) చీఫ్ ఇంజనీర్, రామగుండం చీఫ్ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్ అండ్ ఇన్‌స్పెక్షన్ విభాగం చీఫ్ ఇంజనీర్‌తోపాటు ఈఎన్‌సీ(ఓఅండ్‌ఎం)లు తమ పై అధికారిగా ఎవరికి రిపోర్ట్ చేస్తారని ప్రశ్నించింది. సీడీవో, క్వాలిటీ కంట్రోల్ అండ్ ఇన్‌స్పెక్షన్ విభాగాలు ఇచ్చే సలహాలు/ఆదేశాలకు ప్రాజెక్టుల కన్‌స్ట్రక్షన్ విభాగం కట్టుబడి ఉంటుందా? అని అడిగింది. బ్యారేజీల గేట్లను ఎత్తే సమయం(ఆపరేషన్ షెడ్యూలింగ్)ను నిర్ణయించడంలో బాధ్యులు ఎవరు? ఈ విషయంలో సీడీవో/ తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబ్(టీఎస్‌ఈఆర్ఎల్)ల సలహాను ఏమైనా ఉల్లంఘించారా? అని ప్రశ్నించింది. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జలసంఘానికి (సీడబ్ల్యూసీకి) సమర్పించడానికి ముందు దాని రూపకల్పన, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా పర్యవేక్షణ చేసే విభాగం ఏది? దీనికోసం నీటిపారుదల శాఖలో ఎలాంటి ప్రొటోకాల్స్ ఉన్నాయో తెలపాలి? అని పేర్కొంది.

బ్యారేజీలు నీటి మళ్లింపునకా? నిల్వకా?

మూడు బ్యారేజీల ప్లానింగ్, డిజైన్లు, నిర్మాణాన్ని.. నీటి నిల్వ అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేశారా? లేక నీటి మళ్లింపు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జరిపారా? అన్న కీలక ప్రశ్నను అయ్యర్ కమిటీ సంధించింది. బ్యారేజీలను ప్రారంభించిన నాటి నుంచి నిల్వ స్థాయులను నెలవారీగా తెలియజేసే నివేదికను సమర్పించాలని కోరింది. బ్యారేజీలకు తనిఖీలు, మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం ఎప్పుడైనా నిల్వలను తగ్గించారా? చేస్తే వివరాలు అందించాలని సూచించింది. ప్రతి బ్యారేజీకి సంబంధించిన నిర్మాణం ప్రారంభం, ముగింపు తేదీలను అందించాలని కోరింది. డీపీఆర్‌ల ప్రకారం మూడు బ్యారేజీల విశిష్టతలను తెలపాలని పేర్కొంది. నిర్మాణంలో వీటిని పాటించారా? ఏమైనా ఉల్లంఘనలు జరిగాయా? అని అడిగింది. బ్యారేజీల నిర్మాణానికి ముఖ్య లక్ష్యాలేంటి? కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు మూడు బ్యారేజీల నిర్మాణానికి అనుమతిస్తూ జారీ చేసిన జీవోలను సమర్పించాలని సూచించింది. డీపీఆర్ మదింపు సందర్భంగా సీడబ్ల్యూసీలోని హైడ్రాలజీ డైరెక్టరేట్, ఇతర డైరెక్టరేట్‌లు అభ్యంతరాలు ఏమైనా తెలిపారా? సీఎస్ఎంఆర్ఎస్, జీఎస్ఐ, సీజీడబ్ల్యూబీ వంటి ఇతర సంస్థల కామెంట్లు/అబ్జర్వేషన్లు ఏంటి? నిర్మాణానికి ముందు అన్ని కామెంట్లు/అబ్జర్వేషన్లను పరిష్కరించారా? కామెంట్లు/అబ్జర్వేషన్లు, వాటిపై తీసుకున్న చర్యలను పట్టిక రూపంలో సమర్పించాలని అయ్యర్ కమిటీ కోరింది.

నిర్మాణ దశ డిజైన్లు ఎవరివి?

నిర్మాణ దశలో మూడు బ్యారేజీల డిజైన్లు, బ్యారేజీల వివిధ విభాగాల డ్రాయింగ్స్‌ను రూపొందించింది ఎవరని అయ్యర్ కమిటీ ప్రశ్నించింది. బ్యారేజీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతాల ఎంపిక కోసం జరిపిన అధ్యయనాలతోపాటు తుది ప్రాంతాల ఎంపికను సమర్థించే కారణాలేంటి? బ్యారేజీల కింద భూగర్భంలో నీటి ప్రవాహంపై చేసిన అంచనాలేంటి? పంపింగ్ ఏర్పాట్లను డిజైన్ చేసే సమయంలో ఈ లెక్కలను పరిగణనలోకి తీసుకున్నారా? అని అయ్యర్ కమిటీ అడిగింది. లోపాలు బహిర్గతమైన తర్వాత మూడు బ్యారేజీలకు నిర్వహించిన సబ్ సర్ఫేస్ జియోలాజికల్/జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ నివేదికలు సమర్పించాలని అయ్యర్ కమిటీ కోరింది. ఈ పరీక్షలు నిర్వహిస్తే సరిపోతుందా? సర్వేలు, ఇన్వెస్టిగేషన్ల పరిధి.. సీడబ్ల్యూసీ మార్గదర్శకాలు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉన్నాయా? లేక లోటు ఉందా? అని ప్రశ్నించింది. మేడిగడ్డ బ్యారేజీ ర్యాఫ్ట్, పియర్లు కుంగిపోవడానికి కారణాలేంటి? మూడు బ్యారేజీల పునాదుల కింద ఇసుక కొట్టుకుపోయి బుంగలు ఏర్పడి సీపేజీ జరగడానికి కారణాలేంటి? వచ్చే వానాకాలంలో బ్యారేజీలకు మరింత నష్టం జరగకుండా రక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలేంటి? బ్యారేజీలను రక్షించడానికి తీసుకోవాల్సిన దీర్ఘకాలిక చర్యలేంటి? అని పునరుద్ధరణ పనులపై నీటిపారుదల శాఖ అభిప్రాయాన్ని అయ్యర్ కమిటీ కోరింది.



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నిజామాబాద్	37.9	22.9
ఆదిలాబాద్	38.3	23.8
హనుమకొండ	36.5	22.0
రామగుండం	37.7	22.1
ఖమ్మం	38.0	25.0
సంగారెడ్డి	36.0	25.0

రాష్ట్రంలో భానుడి భగభగలు

» 5 రోజుల పాటు సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు

» 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరుగుతాయన్న వాతావరణ కేంద్రం

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అయిదు రోజుల పాటు సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేర పెరుగుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శుక్రవారం నుంచి తెలంగాణలో గాలులు దక్షిణ దిశగా వీస్తున్నాయని, రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని పేర్కొంది. రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున వివిధ పనుల కోసం ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు ఎండ వేడి, వడగాల్పుల నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ కేంద్రం సూచించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 36 నుంచి 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



విశాఖ డ్రగ్స్ కేసులో అంతర్జాతీయ ముఠాలు!

» డ్రగ్స్‌ను గుర్తించకుండా ఇతర పదార్థాలతో కలిపి రవాణా

» ఇన్ యాక్టివ్ ఈస్ట్‌లో కొకైన్..

» కిలోకు 100 గ్రాములు మిక్సింగ్.. 2,500 కిలోల డ్రగ్స్ రవాణా?

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం డ్రగ్స్ కేసులో అంతర్జాతీయ ముఠాల ప్రమేయముందని సీబీఐ అనుమానిస్తోంది. నార్కోటిక్ డ్రగ్స్‌ను ఇతర పదార్థాలతో కలిపి రవాణా చేసే నెట్‌వర్క్ ఇందులో భాగస్వామ్యమైందని భావిస్తోంది. బ్రెజిల్ నుంచి ఇన్‌యాక్టివ్ (డ్రై) ఈస్ట్ పేరుతో విశాఖపట్నం బయలుదేరిన కంటెయినర్‌లో డ్రగ్స్ వస్తున్నాయని తెలిసి సీబీఐ రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. ఈ డ్రగ్స్ నేరుగా వాటి అసలు రూపంలో కాకుండా 'కటింగ్ ఏజెంట్స్' రూపంలో దిగుమతి అవుతున్నట్టు ఇంటర్‌పోల్ పేర్కొనడంతో ఆ కోణంలో విచారణ చేపట్టింది. కొకైన్, హెరాయిన్ వంటి డ్రగ్స్‌లో కల్తీ పదార్థాలు కలిపి.. తక్కువ మొత్తంలో తీసుకుంటే ఎక్కువ మత్తు కలిగేలా చేస్తారు. ఇలా కలిపే కల్తీ పదార్థాలను కటింగ్ ఏజెంట్స్‌గా వ్యవహరిస్తారు. ఈ డ్రగ్స్‌ను సులువుగా రవాణా చేయడానికి, అధికారుల కళ్లు కప్పడానికి వేరే పదార్థాలతో కలిపేస్తారు. గమ్యస్థానం చేరిన తరువాత ప్రత్యేక విధానంలో వాటిని వేరు చేసి తీసుకుంటారు. ఈస్ట్ అనేది తేమతో కూడిన పులుపు పదార్థం. తేమతో ఉన్నప్పుడు యాక్టివ్ ఈస్ట్ అంటారు. కొంత ఉష్ణోగ్రత వద్ద వేడి చేస్తే పొడిరూపం (గ్రాన్యువల్)లోకి మారిపోతుంది. దానిని 'ఇన్‌యాక్టివ్' లేదా 'డ్రై ఈస్ట్' అని అంటారు. వేయి సంచుల్లో వచ్చిన ఈస్ట్‌ను బయటకు తీసి నార్కోటిక్ డ్రగ్స్ టెస్ట్ కిట్‌తో ప్రాథమిక పరీక్షలు చేశారు. ఇరవై శాంపిల్స్‌లో డ్రగ్స్ ఉన్నట్టు పాజిటివ్ ఫలితం వచ్చింది. ఇంకా పక్కాగా పరీక్షలు నిర్వహించి, అవి డ్రగ్సే అని నిర్ధారించుకోవడానికి ప్రత్యేక ల్యాబొరేటరీకి పంపించారు.

కొకైన్ ఎలా మిక్స్ చేస్తారంటే..

డ్రగ్స్‌ను గుర్తించకుండా ఇతర పదార్థాలతో ఎలా మిక్స్ చేస్తారని ఆంధ్ర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ ప్రొఫెసర్‌ను అడగగా కొన్ని విషయాలు వెల్లడించారు. కిలో బరువున్న ఇన్‌యాక్టివ్ ఈస్ట్‌లో వంద గ్రాముల కొకైన్‌ను కలిపితే గుర్తించడం కష్టమని, అది ఈస్ట్‌గానే కనిపిస్తుందన్నారు. కొకైన్‌ను మళ్లీ ఈస్ట్ నుంచి విడదీయాలంటే గోరువెచ్చటి నీటిలో సోడియం హైడ్రోక్లోరైడ్ కలిపి, ఆ ద్రావణంలో ఈ మిక్స్‌డ్ పౌడర్ వేసి తిప్పితే ఈస్ట్ అంతా కిందికి వెళ్లిపోయి కొకైన్ గుండ్రటి గడ్డలుగా పైకి తేలుతుందని వివరించారు. కిలోకు 100 గ్రాములు లెక్క వేసుకుంటే, 25 వేల కిలోల ఈస్ట్‌లో 2,500 కిలోల డ్రగ్స్ వచ్చి ఉంటాయనేది అంచనా. ఈ లెక్కలు, అందులో ఏయే రకాలు ఉన్నాయనేది తెలియడానికి రెండు, మూడు వారాల సమయం పట్టే అవకాశముంది. కాగా, బ్రెజిల్ నుంచి వచ్చిన కంటెయినర్‌ను బామర్ లారీ లాజిస్టిక్ పార్క్‌కు తరలించాలని సీబీఐ అధికారులు నిర్ణయించారు. అయితే శనివారం సాయంత్రం నాటికి ఇంకా అది వీసీటీపీఎల్ ఆవరణలోనే ఉంది.

789 టీఎంసీలు కేటాయించాలి

» పాత ప్రాజెక్టులకు 299, నిర్మాణంలో ఉన్నవాటికి 238

» కట్టబోయేవాటికి 216, తాగునీటి అవసరాలకు 36..!

» కృష్ణా ట్రైబ్యునల్‌లో స్టేట్ ఆఫ్ కేస్ దాఖలు చేసిన తెలంగాణ



హైదరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): కృష్ణా జలాల్లో తమకు 789 టీఎంసీలను కేటాయించాలని బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం కోరింది. వీటిలో పాత ప్రాజెక్టులకు 299, నిర్మాణంలో ఉన్నవాటికి 238, భవిష్యత్‌లో కట్టేవాటికి 216, తాగునీటి అవసరాలకు 36 టీఎంసీలను కేటాయించాలని నివేదించింది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టం-1956లోని సెక్షన్-3 ప్రకారం కృష్ణా జలాలను రాష్ట్రాల వారీగా పంచాలని కోరుతూ తెలంగాణ గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. దీనిపై గత ఏడాది అక్టోబరు 6న కేంద్ర జలశక్తి శాఖ విచారణ విధివిధానాలు జారీ చేసింది. దీనిపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ విచారణ చేపట్టింది. జలాలను ఏ విధంగా కేటాయించాలనేదానిపై స్టేట్ ఆఫ్ కేస్ (ఎస్‌వోసీ) దాఖలు చేయడానికి ఈ నెల 20వ తేదీ వరకు తెలంగాణకు గడువిచ్చింది. కాగా, అదే రోజు తెలంగాణ ఎస్‌వోసీ సమర్పించినట్లు సమాచారం. ఇదే సమయంలో ఏపీ కూడా ఎస్‌వోసీ ఇచ్చేదాకా ఆ రాష్ట్రానికి తమ పత్రాలు అందించొద్దని నివేదించింది. దీనికి ట్రైబ్యునల్ అంగీకారం వ్యక్తం చేసినట్లు సమాచారం.

మరోవైపు ఎస్‌వోసీలోని వివరాల ప్రకారం.. బేసిన్ ప్యారామీటర్ ఆధారంగా 68 శాతం క్యాచ్‌మెంట్ ఏరియా తెలంగాణలో ఉందని, 2 కోట్ల జనాభా కృష్ణా పరివాహకంలో ఉంటున్నారని, కరువు పీడిత ప్రాంతాలను కలుపుకొని న్యాయమైన వాటాగా 789 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. కనీస మొత్తంగా 75 శాతం డిపెండబులిటీ (ప్రతి నాలుగేళ్లలో కచ్చితంగా మూడేళ్లు వచ్చే వరద ఆధారంగా నిర్ధారించేది)ని ఆధారం చేసుకుని 555 టీఎంసీలు, 65 శాతం డిపెండబులిటీ ఆధారంగా 575 టీఎంసీలు కేటాయించాలని తెలంగాణ నివేదించింది.

1,050 టీఎంసీల్లో సగానికి పైగా

బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలను కేటాయించగా, బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 194 టీఎంసీలను అదనంగా జత చేసింది. మొత్తంగా 1,005 టీఎంసీలు ఉమ్మడి ఏపీకి ఉన్నాయి. కాగా, పోలవరం నిర్మాణానికి కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) అనుమతి ఇస్తే దాని ద్వారా కృష్ణా డెల్టా సిస్టమ్ (కేడీఎస్)కు తరలించే 80 టీఎంసీలకు బదులుగా, సాగర్ ఎగువన ఉండే రాష్ట్రాలు 80 టీఎంసీల కృష్ణా జలాలను వినియోగించడానికి బచావత్ ట్రైబ్యునల్ వెసులుబాటు ఇచ్చింది. ఈ మేరకు ఉమ్మడి ఏపీకి దక్కిన 45 టీఎంసీలు కలుపుకొని 1,050 టీఎంసీలను తెలుగు రాష్ట్రాలకు పంచడానికి కేంద్రం విచారణ విధి విధానాలు జారీ చేసింది. ఇందులో సగానికి పైగా కేటాయించాలని తెలంగాణ కోరుతోంది.

టీఎంసీల వారీగా కోరిందిలా

చిన్న నీటిపారుదల (89.15), సాగర్ ఎడమ కాల్వ (105.70), భీమా (20), జూరాల (17.80), తాగునీటి సరఫరా(5.70), పాకాల చెరువు (2.60), వైరా చెరువు (3.70), పాలేరు (4), డిండి (3.50), కోయిల్‌సాగర్ (3.90), ఆర్డీఎస్ (15.90), మూసీ (9.40), లంకాసాగర్ (1), కోటిపల్లి వాగు (2), ఊకచెట్టివాగు (1.90) నిర్మాణంలో ఉన్న ఎస్ఎల్‌బీసీ (40), కేఎల్ఐకు (53), నెట్టెంపాడు(25.4), పాలమూరు-రంగారెడ్డి(90), డిండి (30). కాగా, కోయిల్‌కొండ, గండీడ్, జూరాల వరద కాల్వ నిర్మాణం జరగాల్సి ఉందని, వీటికి 216 టీఎంసీలు కేటాయించాలని గుర్తు చేసింది.

సన్నాల మాటున దొడ్డు మోసం!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ ద్వారా సరఫరా చేస్తోంది దొడ్డు బియ్యం కావడంతో లబ్ధిదారుల్లో చాలామంది తినడానికి ఇష్టపడం లేదు. ఫలితంగా రేషన్ మాఫియా గ్రామాల్లోంచి రేషన్ బియ్యాన్ని కిలోకు రూ.10 నుంచి రూ.12 చొప్పున కొని, దగ్గర్లోని రైస్ మిల్లులకు తరలిస్తోంది. అక్కడ ఆ దొడ్డు బియ్యానికి సన్నమరతో రీసైక్లింగ్ చేస్తున్నారు. కిలో దొడ్డు బియ్యాన్ని సన్నమరతో ఆడిస్తే 700గ్రాముల బియ్యం వస్తుండగా మిగతా 300గ్రామాలు నూకగా మారుతోంది. ఈ సన్న బియ్యానికి పాలిష్ కోటింగ్ ఇచ్చి వివిధ బ్రాండెడ్ కంపెనీల పేర్లతో ముద్రించి ఉండే సంచుల్లోకి నింపి ప్యాక్ చేస్తున్నారు. సదరు కంపెనీల పేర్లలోని ఒకట్రెండు అక్షరాలను అటూ ఇటూ చేసి.. వినియోగదారులు బ్రాండెడ్ బియ్యమే అని భ్రమించేలా ప్యాకింగ్ చేసి మార్కెట్లోకి వదిలి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కిలోకు రూ.10 చొప్పున కొని, రీసైక్లింగ్ చేసి కిలోకు రూ.40కి పైగా విక్రయిస్తున్నారు. ఇక యాసంగి వరి కోతలు మొదలైన తరుణంలో రైతులకు మిల్లర్లు చుక్కలు చూపెడుతున్నారు. సీజన్ ఆరంభంలో సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.2,800 నుంచి 3,000 వేల దాకా కొన్న మిల్లర్లు, ఇప్పుడు ధాన్యం ఎక్కువగా వస్తుండటంతో ధరలు రూ.500 మేర తగ్గించేశారు. ఇక్కడున్న 84 రైస్ మిల్లుల్లో కేవలం 25 మిల్లుల్లోనే ధాన్యం కొనుగోలు చేస్తుండటంతో మిల్లుల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. కాగా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెడితే మిల్లర్లపై చర్యలు తీసుకుంటాం. నాణ్యత పేరుతో ధర తగ్గిస్తే ఉపేక్షించేది లేదని నల్లగొండ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి.వెంకటేశ్వర్లు చెప్పారు. ఇక జగిత్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో బియ్యం బస్తాలకు ఖాప్రా పురుగు సోకుతోంది. నెల రోజులుగా జగిత్యాలతో పాటు ఇతర జిల్లాలోని పలు రైస్ మిల్లులు, గోదాముల్లో నిల్వ ఉంచి బియ్యం బస్తాలకు సోకినట్లు అధికారులు, మిల్లర్లు గుర్తించారు.



బియ్యం సంచిపై కనిపిస్తున్న ఖాప్రా చీడ

అన్నం ముద్దలు ముద్దలవుతోంది



ఇటీవల భూపాలపల్లిలోని ఓ రైస్ డిపోలో సోనామసూరి 25కేజీల బ్యాగ్ తీసుకున్నాను. ఇంటికెళ్లి వండితే అన్నం దొడ్డుగా, ముద్దలుముద్దలైంది. వెంటనే బియ్యం కొనుగోలు చేసిన షాపు వద్దకు వెళ్లి అడిగాను. "మేమేం చేయలేం. ఇంకోసారి తీసుకోకు" అంటూ సమాధానం చెప్పారు.

- శ్యామ్‌ప్రసాద్, సింగరేణి అధికారి, భూపాలపల్లి జిల్లా

రీసైక్లింగ్ బియ్యమే విక్రయిస్తున్నారు



భూపాలపల్లిలోని ఓ బియ్యం షాపులో నెలకు 25కేజీల బియ్యం బస్తా తీసుకెళ్తా. షాపు యజమానులు హెచ్ఎంటీ, సాంబమసూరి, సోనా మసూరి, జైశ్రీరాం అని రకరకాల బియ్యం ఇస్తూ ఉంటారు. గత నెల ఇంటికెళ్లాక అన్నం దొడ్డు అవుతుందని.. బియ్యం ఎక్కడ తెచ్చావని, ఇంట్లో వాళ్లు గోలపెడితే చేసేదేం లేక వాపసు ఇచ్చేందుకు వెళ్లా.

-రాజేందర్, సింగరేణి కార్మికుడు, భూపాలపల్లి

రైతు ఆత్మహత్యపై విచారణకు కలెక్టర్ ఆదేశం

» ఇది గత సర్కారు పాపమే: కోదండ రెడ్డి

» పుట్టెడు దుఃఖంతో టెన్త్ పరీక్షకు రైతు కూతురు



తండ్రి మృతదేహం వద్ద రోదిస్తున్న కూతురు మహాలక్ష్మి

బచ్చన్నపేట/జనగామ, మార్చి 23: జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వాపూర్‌కు చెందిన రైతు కొమ్మాట రఘుపతి ఆత్మహత్య ఘటనపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం విచారణకు ఆదేశించారు. భూమి పట్టా కోసం బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్‌కు రూ.4.5 లక్షలు ఇచ్చినా.. పనిచేయకపోవడంతో తన భర్త శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడని రఘుపతి భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్.. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసినికి విచారణ బాధ్యతలు అప్పగించారు. కాగా, బీఆర్ఎస్ సర్కారు చేసిన పాపాలే రైతు రఘుపతి ఆత్మహత్యకు కారణమని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. శనివారం రఘుపతి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. రఘుపతి మరణానికి కారణమైన అధికారులపై రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేషీకి ఫిర్యాదు చేశారు.

కన్నీటిని దిగమింగుతూ పరీక్షకు కూతురు..

ఆత్మహత్య చేసుకున్న రైతు రఘుపతి రెండో కూతురు మహాలక్ష్మి పుట్టెడు దుఃఖంలోనూ శనివారం టెన్త్ వార్షిక పరీక్షకు హాజరైంది. గణితం పరీక్ష రాయటానికి వెళుతూ తండ్రి మృతదేహం వద్ద నిలబడి తనను ఆశీర్వదించమంటూ మహాలక్ష్మి రోదించడం అక్కడున్న వారిని కలచివేసింది. పరీక్ష రాసి వచ్చిన అనంతరం ఆమె తండ్రి అంత్యక్రియల్లో పాల్గొంది.

ఆర్మూర్‌లో వివాహిత దారుణ హత్య

» గొంతు కోసి చంపిన దుండగులు.. బంగారం కోసమే..?



రాసూరి లాస్య

ఆర్మూర్‌టౌన్, మార్చి 23: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఓ మహిళను గుర్తుతెలియని దుండగులు శనివారం దారుణంగా హత్య చేశారు. ఆమె ఇంట్లోనే గొంతు కోసి కిరాతకంగా చంపేశారు. వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రాసూరి లాస్య (22)కు రెండేళ్ల క్రితం ఆర్మూర్‌కు చెందిన రాసూరి రాకేశ్‌తో వివాహం జరిగింది. వీరికి ఎనిమిది నెలల చిన్నారి ఉంది. భర్త రాకేశ్ బతుకుదెరువు కోసం దుబాయి వెళ్లాడు. లాస్య ఆమె అత్తయ్యతో కలిసి ఆర్మూర్‌లోని సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటోంది. శనివారం ఉదయం లాస్య అత్తయ్య చిన్నాబాయి జగిత్యాల జిల్లా కోరుట్లలో ఉన్న తన కూతురు వద్దకు వెళ్లింది. మధ్యాహ్నం వరకు కాలనీలో ఒకరి ఇంట్లో బీడీలు చేసిన లాస్య.. ఆ తర్వాత తనింటికి వెళ్లిపోయింది. మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని దుండగులు లాస్యను హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యారు. మృతురాలి బిడ్డ ఏడుపు విని పక్కింట్లో ఉన్న మహిళ వెళ్లి చూడగా.. లాస్య రక్తపు మడుగులో పడి ఉంది. దీంతో కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లాస్య ఇంట్లో మూడున్నర తులాల బంగారం మాయమైనట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. దుండగులు బంగారం కోసమే ఆమెను హత్య చేసినట్లు భావిస్తున్నామని చెప్పారు. ఇతర కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ, నిమ్మరసం

» వేసవి తీవ్రత దృష్ట్యా సరఫరా: సజ్జనార్

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఆర్టీసీ ఉద్యోగులు, ట్రాఫిక్ సూపర్‌వైజర్లకు మజ్జిగ, నిమ్మరసం అందించనున్నట్లు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ.సజ్జనార్ శనివారం తెలిపారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయా డిపో మేనేజర్లను సజ్జనార్ ఆదేశించారు. ప్రధానంగా ఆర్టీసీ కార్యాలయాలు, బస్ డిపోలు, బస్‌స్టేషన్లు, బస్‌షెల్టర్ల వద్ద మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ, నిమ్మరసం అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే వేసవి తీవ్రత తగ్గే వరకు బస్‌డిపోలు, బస్ స్టేషన్లు ఇతర ప్రాంతాల్లో చల్లని మంచి నీరు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

కూతురి అరెస్టుపై స్పందించలేదేం?

కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే బ్లాక్ డే అనడంలో మర్మమేంటి?.. కేసీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్న

» లిక్కర్ స్కాంపై ఆధారాలున్నాయి

» ధైర్యముంటే కేసీఆర్ చర్చకు రావాలి

» బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలేవీ?: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తన కూతురు కవితను ఈడీ అరెస్టు చేసినప్పుడు నోరు విప్పకుండా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే ఎందుకు స్పందించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. దీని వెనుక మర్మమేంటో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. "ఢిల్లీ లిక్కర్ స్కాంలో మీ కుటుంబసభ్యుల పాత్ర లేదని నిరూపించగలరా? కేజ్రీవాల్‌కు, ఆప్ నేతలకు ఈ కుంభకోణంతో సంబంధం లేదని చెప్పే ధైర్యముందా?" అని సవాల్ చేశారు. కవిత వ్యాపార లావాదేవీలు ఎందుకు రాతపూర్వకంగా ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేజ్రీవాల్, కవితల అవినీతిపై విచారణ జరపకుండా విడిచిపెట్టమంటారా? అని ప్రశ్నించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ అరెస్టును బ్లాక్ డేగా కేసీఆర్ పేర్కొనడం గురువింద సామెతలా ఉందన్నారు. ఈ లిక్కర్ స్కాంకు సంబంధించి ఆధారాలు తన వద్ద ఉన్నాయని, కేసీఆర్‌కు ధైర్యముంటే అమరవీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని సవాల్ చేశారు. మద్యం వ్యాపారంతో తెలంగాణలో దోచుకున్నట్లే ఢిల్లీలో కూడా దోపిడీ చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీలో మార్పులకు సంబంధించి కేజ్రీవాల్‌కు కవిత పూర్తిగా సహకరించారని, ఈ విషయాన్ని సీబీఐ గుర్తించిందని చెప్పారు.

రాష్ట్రం నుంచి ఏఐసీసీకి ఆర్‌జీ ట్యాక్స్

దేశవ్యాప్తంగా ఏఐసీసీ కార్యకలాపాలన్నింటికీ తెలంగాణ నుంచే ఆర్‌జీ ట్యాక్స్ పేరిట వసూళ్లు చేసిన మొత్తాన్ని వెచ్చిస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు వారి ప్రభుత్వ హయాంలో భూ సెటిల్‌మెంట్లు చేశారని, వాటిని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ సెటిల్‌మెంట్లు నిర్వహిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు ఇచ్చారు కాబట్టి.. తమకూ ఇవ్వాలంటూ మద్యం వ్యాపారులను, కాంట్రాక్టర్లను, రియల్ ఎస్టేట్ సంస్థలను కాంగ్రెస్ నేతలు భయపెట్టి ఆర్‌జీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీ మనుషులు హైదరాబాద్‌లో తిష్టవేసి వసూళ్లు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. "చదరపు గజానికి ఇంతరేటు.. అని కర్ణాటకలో కొనసాగుతున్న వసూళ్ల వ్యవస్థను తెలంగాణలో కూడా అమలు చేస్తున్నారు. అంతేకాదు.. వ్యాపారులు ఢిల్లీ వెళ్లి ఆర్‌జీ ట్యాక్స్ కట్టాలని ఇక్కడి కాంగ్రెస్ నేతలు ఆదేశిస్తున్నారు. ఏఐసీసీ కార్యకలాపాలన్నీ తెలంగాణ నుంచి వసూలు చేసే సొమ్ముతోనే కొనసాగుతున్నాయి" అని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా.. అంటూ ఆనాడు ప్రతిపక్ష నేతగా తనకు సవాల్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు అధికారం ఆయన చేతిలోనే ఉన్నా ఎందుకు స్పందించడం లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుపక్కల రూ.లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల కబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసే పరిస్థితి లేదని, బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే అవకాశం లేదని స్పష్టం చేశారు.

కారుణ్య నియామకాలకు..

ఏకీకృత విధానం: జెన్ కో

» విద్యుత్ సంస్థలతో పాటు.. ఉత్తర, దక్షిణ డిస్కమ్‌లలోనూ అమలు

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లో కారుణ్య నియామకాలకు ఏకీకృత విధానం అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ట్రాన్స్‌కో/జెన్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు దక్షిణ, ఉత్తర డిస్కమ్‌లలో కూడా అమలుకానున్నాయి. గతంలో తొలితరం వారికి(ప్రత్యక్ష పద్ధతిలో నియమితులైన వారికి) మాత్రమే కారుణ్య నియామకం కింద అవకాశం ఉంటుందని... ఇదివరకే కారుణ్య నియామకం కింద కొలువులు పొంది... విధి నిర్వహణలో చనిపోతే రెండో తరంలో ఆ కుటుంబంలో ఎవరికీ ఉద్యోగం ఇవ్వరాదని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజాగా కొత్త ప్రభుత్వం ఆ నిబంధనలను సడలించింది. దీని ప్రకారం విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి చనిపోయినా... లేక తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఉద్యోగం చేయడానికి పనికి రాకున్నా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాల్సిందేనని నిర్ణయం తీసుకున్నారు. చనిపోయిన లేదా విధులకు పనికి రాని ఉద్యోగులు తొలి తరమా.. రెండో తరమా.. అనే దాంతో సంబంధం లేకుండా విధి నిర్వహణలో చనిపోయారా లేదా అన్నదే ప్రామాణికంగా తీసుకోవాలని నిర్దేశించారు. ఇందుకు పూర్తి పత్రాలతో దరఖాస్తు చేసుకొంటే స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి, సిఫారసు చేయాలి. అన్ని విభాగాల అధికారులు కారుణ్య నియామకాలపై ఏకీకృత విధానం అమలుచేయాలన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

జగిత్యాలలో గంజాయి ముఠా అరెస్టు

» 10 కిలోల గంజాయి, రెండు బైకుల స్వాధీనం

» ఏపీలోని సీలేరు నుంచి తీసుకొచ్చి స్థానికంగా విక్రయం

జగిత్యాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): గంజాయిని తరలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఐదుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి, 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడించారు. రాయికల్‌కు చెందిన పెనుగొండ గణేశ్(25) హైదరాబాద్‌లో బీటెక్ చదివే సమయంలోనే గంజాయి అలవాటు చేసుకున్నాడు. ఇంజనీరింగ్ విద్యను మధ్యలోనే ఆపేసి రాయికల్ వచ్చి ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు నుంచి గంజాయి దొరుకుతుందని, అతడి స్నేహితుల ద్వారా తెలుసుకొని వివరాలు సేకరించాడు. ఈ నేపథ్యంలో అల్యానాయక్ తండాకు చెందిన మాలవత్ సతీష్ కుమార్ (19), మల్లాపూర్ మండలం రేగుంటకు చెందిన రావులకారి నితిన్ (21), రాయికల్ మండలం కుమ్మరిపల్లికి చెందిన తోట అజయ్ (24), ఉప్పుమడుగుకు చెందిన ఆవుల సాగర్ (20)తో పాటు మరికొంత మంది బర్త్‌డే పార్టీల్లో గంజాయి సేవిస్తూ స్నేహితులయ్యారు. వీరిలో పెనుగొండ గణేష్, మలావత్ సతీష్ కుమార్ కలిసి ఏపీ నుంచి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి, ఇక్కడ విక్రయించడం ద్వారా ఎక్కువ డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. నితిన్, అజయ్, సాగర్ సైతం కొంత సొమ్మును వీరికి పెట్టుబడిగా అందించారు. ఇటీవల బైక్‌పై సీలేరు వెళ్లిన గణేశ్, సతీష్.. అక్కడ రాజు అనే వ్యక్తి వద్ద 10 కిలోల గంజాయి కొని రాయికల్ తీసుకొచ్చారు. ఆ గంజాయిని నితిన్, అజయ్, సాగర్ చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి రాయికల్ పరిసర గ్రామాల యువకులకు విక్రయించారు. వారు తెచ్చిన గంజాయి అయిపోవడంతో మరోమారు ఈనెల 19న అదే బైక్‌పై సీలేరు వెళ్లి గంజాయి తీసుకొచ్చారు. దాన్ని విక్రయించేందుకు తరలిస్తున్న క్రమంలోనే జగిత్యాల జిల్లాలోని రాయికల్ శివారులో పోలీసులు వాహన తనిఖీల్లో గణేశ్, సతీశ్ పట్టుబడ్డారు. బైక్‌పై వస్తున్న వారిని తనిఖీ చేయగా.. వారి వద్ద ఉన్న కాలేజీ బ్యాగులో ఆరు కిలోల ఎండు గంజాయి లభించింది. మరో ఘటనలో మెట్‌పల్లి సమీపంలోని రేగుంట-గొర్రెపల్లి మధ్య వాహన తనిఖీలు చేపట్టగా.. నాలుగు కిలోల గంజాయితో నితిన్ పట్టుబడ్డాడు. వారిచ్చిన సమాచారంతో మరో ఇద్దరిని అరెస్టు చేశారు.

అనవసరంగా ముందస్తు అరెస్టులా..?

» పీడీ చట్టం అమలులో తెలంగాణను విమర్శించిన సుప్రీం

» కూలీని గూండాగా పేర్కొని అరెస్టు చేసిన పోలీసులపై ఫైర్

న్యూఢిల్లీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తాము గతంలో ఇచ్చిన తీర్పులను పట్టించుకోకుండా, స్వంత వివేకాన్ని ఉపయోగించకుండా ముందస్తు అరెస్టు (ప్రివెంటివ్ డిటెన్షన్) ఉత్తర్వులను జారీ చేయడాన్ని మానుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని గట్టిగా మందలించింది. ఓ వ్యక్తి ముందస్తు అరెస్టుకు సంబంధించి రాచకొండ పోలీసు కమిషనర్ జారీ చేసిన ఒక ఉత్తర్వును దృష్టిలో ఉంచుకుని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జె.బి. పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రెండు రోజుల క్రితం ఈ మేరకు ఇచ్చిన ఆదేశాలు శనివారం అధికారికంగా వెల్లడయ్యాయి. నేనావతి రవి (బుజ్జి) అనే కూలీని గుండాగా పేర్కొని రాచకొండ పోలీసు కమిషనర్ అరెస్టు చేశారు. దీన్ని సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా దాన్ని ఆ న్యాయస్థానం అనుమతించలేదు. దీన్ని కూడా సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఒక వ్యక్తి నేరాలకు పాల్పడే అవకాశాలున్నాయని, దాని వల్ల ప్రజా జీవన భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ప్రభుత్వం భావిస్తేనే అతడిని అరెస్టు చేయాలని తెలిపింది. ఈకేసులో అతడి నిర్బంధానికి కారణాలు సరిగా లేవని అభిప్రాయపడింది. దోపిడీలకు సంబంధించిన ఆరోపణలపై రెండు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసినంత మాత్రాన అతడిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించింది. కేవలం అనుమానంతోనే పోలీసులు అతడిని నిర్బంధించి ఉంటారని తెలిపింది. పి.డి.చట్టం కింద అరెస్టులు చేసినప్పుడు అడ్వైజరీ బోర్డు రాజ్యాంగ పరంగా పనిచేయాల్సి ఉంటుందని పేర్కొంది. కానీ ఈ కేసులో అది యాంత్రికంగా పనిచేసి అరెస్టును సమర్థించడం సరైంది కాదని తీవ్రంగా విమర్శించింది. ఇది రబ్బరు స్టాంపుగా మారకూడదని తెలిపింది. గతంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన అనేక అక్రమ ముందస్తు నిర్బంధాలను కోర్టులు తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేసింది. నిందితుడిని వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. ఈ సందర్భంగా ముందుస్తు అరెస్టులపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రివెంటివ్ డిటెన్షన్‌కు సంబంధించిన నిబంధన క్రూరమైనదని పేర్కొంది. దీనిని ప్రజా జీవన భద్రత (పబ్లిక్ ఆర్డర్)కు భంగం కలిగినప్పుడు మాత్రమే ఉపయోగించాలి తప్ప, సాధారణ శాంతి-భద్రతల సమస్యల విషయంలో కాదని స్పష్టం చేసింది.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

▪ఆర్కే RK



కొత్తపలుకు

మోదీ వేటకు విలవిల!

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దీంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజసూయ యాగం ముగిసినట్టేనా? ఈ ప్రశ్నకు ఇప్పుడే సమాధానం లభించదు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడిలోకి రావాలన్న మోదీ సంకల్పం ఇంకా నెరవేరలేదు కనుక రాజసూయ యాగం సాగుతూనే ఉండవచ్చు. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజ్రీవాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమే అని చెప్పవచ్చు. ఎవరు చేసుకున్న కర్మకు వారే బాధ్యులు అవడం అంటే ఇదే. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు

> “ బాండ్ల వివరాలు బయటకు వచ్చాక అందరూ అందరే అని స్పష్టం అవుతోంది. అయితే కేంద్రానికి కొరకరాని కొయ్యగా మారినవారే కేసుల్లో ఇరుక్కుంటున్నారు. లిక్కర్ వ్యాపారుల నుంచి ముడుపులు తీసుకోని ముఖ్యమంత్రులు ఉన్నారని చెప్పగలరా? ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక, మద్యం వ్యాపారాల్లో ఏం జరుగుతోందో కేంద్రానికి తెలియదా? కాకపోతే జగన్‌రెడ్డి తమకు విధేయుడిగా ఉన్నారు కనుక ఏజెన్సీల దాడుల నుంచి మినహాయింపు లభిస్తోంది. కేజ్రీవాల్ కూడా ఇండియా కూటమిలో చేరకుండా ఎన్డీయేతో జట్టు కట్టి ఉంటే ఇప్పుడు జైలుకు వెళ్లాల్సి వచ్చేది కాదు. ఈ పరిస్థితులలో ఈ దేశ రాజకీయాల్లో మనగలగాలంటే ప్రధాని మోదీ ఆధిపత్యానికి తలొగ్గి పరిమిత స్థాయిలో రాజకీయం చేసుకోవాలి. అలా కాకుండా అన్ని రాష్ట్రాలకూ విస్తరించాలనుకుంటే కేజ్రీవాల్‌కు పట్టిన గతే పడుతుంది. ధిక్కరించిన వారిని మోదీ అనే పెనుభూతం వదలదు.

విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. 'ఢిల్లీ ఏం సరిపోతుంది. దేశాన్నే ఏలేద్దాం' అని అనుకున్న కేజ్రీవాల్ తన పార్టీని పలు రాష్ట్రాలకు విస్తరించారు. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపిస్తోంది.

పోరు వారిది.. ఫలం మోదీది!

ఢిల్లీ కేంద్రంగా 2011లో అన్నా హజారేతో కలసి చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమం ఫలితంగా 2014లో యూపీఏ ప్రభుత్వం అధికారం కోల్పోయింది. అప్పటి వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి అవినీతి వ్యతిరేక ఉద్యమ ఫలితాలను తనకు అనుకూలంగా మలచుకొని ప్రధానమంత్రి అయ్యారు. అప్పట్లో తాము ఒక రాజకీయ పెను భూతానికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన విషయం కేజ్రీవాల్‌కు గానీ, కాంగ్రెస్ పార్టీతో విభేదించిన ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులకు గానీ తెలియదు. 2014 తర్వాత కాంగ్రెస్ పార్టీ బలహీనపడటంతో ప్రాంతీయ పార్టీల నాయకుల్లో రాజకీయ దురాశ పెరిగిపోయింది. అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు మమతా బెనర్జీ, నితీశ్ కుమార్, శరద్ పవార్, కేసీఆర్ వంటి వారు ప్రధానమంత్రి పదవిపై కన్నేశారు. తాము సారథ్యం వహిస్తున్న ప్రాంతీయ పార్టీలను పొరుగు రాష్ట్రాలకు విస్తరించారు. ఫలితంగా ఎన్డీయే వ్యతిరేక ఓటు చీలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా బలపడుతూ వచ్చారు. ప్రాంతీయ పార్టీలు ఈ దేశానికే అరిష్టం అని చెబుతూ వస్తున్న ప్రధాని మోదీ ముందుగా ప్రాంతీయ పార్టీల అధినేతల బలహీనతలపై దృష్టి కేంద్రీకరించారు. ఐటీ, సీబీఐ, ఈడీ వంటి సంస్థలకు చెందిన అధికారులను కిరాయి సైనికులుగా మార్చుకొని ప్రాంతీయ పార్టీల పైకి ఉసిగొల్పారు. ఫలితంగా అనేక మంది నాయకులు కేసుల్లో ఇరుక్కున్నారు. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. 'మాయాబజార్' సినిమాలో ఘటోత్కచుడి సైన్యం 'కోర్ కోర్ శరణు కోర్' అని ప్రత్యర్థులను వేటాడినట్టుగా ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఇదే ఆశిస్తున్నారు. శరణు కోరిన వారు మాత్రమే రాజకీయాల్లో మనగలుగుతున్నారు. ప్రాంతీయ పార్టీల స్వయంకృతాపరాధమే ఇది. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల సందర్భంగా మద్యం వ్యవహారంలో ముడుపులు తీసుకోవలసిన అవసరం ఉండేది కాదు కదా? ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అయితే, అప్పుడు ఆమెకు తెలియదు— తన చర్య వల్ల ఏర్పడిన శూన్యాన్ని ప్రధాని మోదీ తన పార్టీకి అనుకూలంగా మార్చుకుంటారని! తత్వం బోధపడే సరికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు కనీసం సొంత రాష్ట్రంలో అయినా అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ అనే రాజకీయ పెనుభూతానికి తల వొంచక తప్పదని గుర్తించారు. ఈ కారణంగానే ఇండియా కూటమి గురించి ఆమె ఇప్పుడు పెద్దగా మాట్లాడటం లేదు. అంతకు ముందు ఆమె ఢిల్లీలో తరచూ హడావిడి చేయడాన్ని చూశాం. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ప్రధానమంత్రి కావాలని కలలు కన్నవారే. అయితే, ఆయనకు ముందుగానే జ్ఞానోదయమై ఇండియా కూటమి నుంచి తప్పుకొని బీజేపీతో కలసి మరోమారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో ఇలా....

తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, 2019కి ముందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కాంగ్రెస్‌తో చేతులు కలిపి... ప్రతిపక్షాలను ఏకం చేసే ప్రయత్నం చేసి, ఆ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నారు. ఫలితంగా రాష్ట్రం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల్లోకి వెళ్లి విలవిల్లాడుతోంది. తత్వం బోధపడిన చంద్రబాబు మరోమారు ప్రధాని మోదీని ఆశ్రయించారు. మోదీని ధిక్కరిస్తే ఏం జరుగుతుందో గ్రహించడం వల్లనే చంద్రబాబు తనను తాను తగ్గించుకొని ఎన్డీయేతో జట్టు కట్టారు. కేంద్రం శక్తి ఏమిటో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రధాని మోదీ పట్ల వినయ విధేయతలు ప్రదర్శిస్తూనే ఉన్నారు. బెయిలు కోసం అప్పుడు అధికారంలో ఉన్న సోనియా గాంధీ వద్దకు కుటుంబ సభ్యులను పంపి కాళ్ల బేరానికి దిగిన చరిత్ర జగన్‌ది. దాని ఫలితమే అవినీతి కేసులలో జగన్‌పై విచారణ కూడా జరగని పరిస్థితి. వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన అవినాశ్ రెడ్డిని అరెస్టు చేయలేని పరిస్థితిలో సీబీఐ ఉందంటే, పైవాడి ఆశీస్సులు లేకుండా సాధ్యమా? నరేంద్ర మోదీ ఎంతటి ప్రమాదకర రాజకీయ నాయకుడో గుర్తించగలిగినవారు ఆయన పట్ల విధేయత ప్రదర్శిస్తూ రాజకీయం చేసుకోగలుగుతున్నారు. ధిక్కరించిన వారు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రధాని వద్ద చంద్రబాబు సాగిలపడ్డారని నిందించి ప్రయోజనం ఏమిటి? ధిక్కరిస్తే ఏం జరుగుతుందో తెలుసు కనుకే చంద్రబాబు రాజీపడిపోయారు. జగన్‌రెడ్డిపై నమోదైన కేసులతో పోల్చితే అరవింద్ కేజ్రీవాల్‌పై పెట్టిన కేసు ఏ పాటిది? లిక్కర్ వ్యవహారంలో చేతులు మారిన మొత్తం వంద కోట్లని ఈడీ అధికారులే చెబుతున్నారు. వేల కోట్ల అవినీతితో పోల్చితే వంద కోట్లు ఏ మూలకు? అవినీతికి పాల్పడాలనుకున్నా అనుభవం కూడా కావాలి. ఆ అనుభవం లేనందువల్ల కాబోలు కేజ్రీవాల్ దొరికిపోయారు.



కేసీఆర్, పవార్... మరికొందరు

ఇప్పుడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విషయానికి వద్దాం! తెలంగాణను ఉద్ధరించమని ప్రజలు ఆయనకు రెండో పర్యాయం కూడా అధికారం కట్టబెడితే జాతీయ రాజకీయాలు అంటూ గాల్లో మేడలు కట్టారు. మహారాష్ట్రలో జెండా పాతాలనుకుంటే సొంత రాష్ట్రంలోనే ప్రజలు ఆయన గులాబీ జెండాను పీకేశారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ కేసులో కుమార్తె కవితను ఈడీ అధికారులు అరెస్టు చేసి తీసుకెళ్లినా నోరు కూడా విప్పలేని పరిస్థితిలో కేసీఆర్ ఉన్నారు. ఒకప్పుడు మోదీపై కత్తులు దూసిన కేసీఆర్ ఇప్పుడు సొంత పార్టీని కూడా కాపాడుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మహారాష్ట్రలో ప్రధానమంత్రి మోదీతో విభేదించిన శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే అధికారంతోపాటు సొంత పార్టీని కూడా కోల్పోయారు. ఏక్‌నాథ్ షిండేను ప్రోత్సహించిన బీజేపీ పెద్దలు శివసేనను చీల్చి ఉద్ధవ్ ఠాక్రేను బలహీనుడ్ని చేశారు. మరో వృద్ధ నేత శరద్ పవార్ పరిస్థితి కూడా ఇదే. ఆయన ప్రారంభించిన ఎన్సీపీ కూడా చీలిపోయింది. పార్టీ గుర్తును కూడా శరద్ పవార్ కోల్పోయారు. గడచిన దశాబ్దకాలంగా దేశంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే, భారతీయ జనతా పార్టీతో తీవ్రంగా విభేదించినవారే కాదు— అతిగా అంటకాగినవారు కూడా బతికి బట్ట కట్టలేని పరిస్థితి. ఒడిసా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వంటి వారు జాతీయ రాజకీయాల జోలికి పోకుండా ఉన్నందునే కడుపులో నీళ్లు కదలకుండా అధికారంలో కొనసాగగలుగుతున్నారు. మమతా బెనర్జీ వంటి వారు రాజీ పడిపోవడం వల్లనే కేసుల బెడద లేకుండా మనగలుగుతున్నారు. ఇండియా కూటమిలో మిగిలిన బలమైన నాయకుడు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక్కరే. ఆ రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే ఆయన కూడా బీజేపీని వ్యతిరేకిస్తున్నారు. ఫలితంగా తమిళనాడు మంత్రులపై కేసులు నమోదవుతున్నాయి. ఈ ఎన్నికల తర్వాత కూడా స్టాలిన్ ఇదే విధంగా ప్రధాని మోదీని వ్యతిరేకించి నిలబడతారని చెప్పలేం. ఒకప్పుడు తమిళనాట ఎంజీ రామచంద్రన్, కరుణానిధి కేంద్ర ప్రభుత్వాలను ధిక్కరించి అధికారం కోల్పోయారు. అప్పుడు ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ శక్తిని తట్టుకోలేక చివరకు రాజీ పడిపోయారు. అప్పటి నుంచి ద్రవిడ పార్టీలు కేంద్రంతో సఖ్యతగా మెలుగుతున్నాయి.

> “ 2014 తర్వాత కాంగ్రెస్ పార్టీ బలహీనపడటంతో ప్రాంతీయ పార్టీల నాయకుల్లో రాజకీయ దురాశ పెరిగిపోయింది. అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు మమతా బెనర్జీ, నితీశ్ కుమార్, శరద్ పవార్, కేసీఆర్ వంటి వారు ప్రధానమంత్రి పదవిపై కన్నేశారు. తాము సారథ్యం వహిస్తున్న ప్రాంతీయ పార్టీలను పొరుగు రాష్ట్రాలకు విస్తరించారు. ఫలితంగా ఎన్డీయే వ్యతిరేక ఓటు చీలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా బలపడుతూ వచ్చారు. ప్రాంతీయ పార్టీలు ఈ దేశానికే అరిష్టం అని చెబుతూ వస్తున్న ప్రధాని మోదీ ముందుగా ప్రాంతీయ పార్టీల అధినేతల బలహీనతలపై దృష్టి కేంద్రీకరించారు. ఐటీ, సీబీఐ, ఈడీ వంటి సంస్థలకు చెందిన అధికారులను కిరాయి సైనికులుగా మార్చుకొని ప్రాంతీయ పార్టీల పైకి ఉసిగొల్పారు. ఫలితంగా అనేక మంది నాయకులు కేసుల్లో ఇరుక్కున్నారు. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు.

కేసీఆర్‌కు కష్టకాలం

మద్యం కేసులో కవిత అరెస్టయిన తర్వాత కేంద్ర పెద్దలతో సంధి కుదుర్చుకోవడానికి కేసీఆర్ అండ్ కో ఎన్ని ప్రయత్నాలు చేసినా కేంద్ర పెద్దలు సందు ఇవ్వలేదు. తెలంగాణలో ప్రస్తుతం బీజేపీ గాలి వీస్తోందని ప్రధాని మోదీ నమ్ముతున్నారు. ఈ కారణంగానే భారత రాష్ట్ర సమితి నుంచి వస్తున్న పొత్తు ప్రతిపాదనలను కూడా తిరస్కరిస్తున్నారు. ప్రాంతీయ పార్టీల సంహారం అనే రాజసూయ యాగం నుంచి ప్రస్తుతానికి తప్పించుకున్న పార్టీల పరిస్థితి తాజాగా జరగనున్న లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎలా ఉంటుందో చెప్పలేం. ప్రధాని మోదీ అనే రాజకీయ పెనుభూతం నుంచి ఎవరికైనా తాత్కాలిక రక్షణ మాత్రమే లభిస్తుంది. పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయన్న నమ్మకం కుదిరాక మిగిలిన పార్టీలను కూడా మింగేస్తారు. యావత్ భారతావని కాషాయ దళం ఏలుబడిలోకి వచ్చేవరకు ప్రధానమంత్రి విశ్రమించక పోవచ్చు. సుదీర్ఘ కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఏ స్థితిలో ఉందో చూస్తున్నాం. ఆ పార్టీ ఖాతాలో ఉన్న నిధులను ఆదాయం పన్ను శాఖ స్తంభింపజేసింది. నిబంధనల ప్రకారం పదేళ్ల క్రితం వ్యవహారాల్లో తదుపరి చర్యలు తీసుకోవడానికి ఐటీ శాఖకు అధికారం ఉండదు. అయినప్పటికీ పదిహేను సంవత్సరాల క్రితం కేసును తిరగదోడి కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింపజేశారు. ఈ వివరాల్లోకి వెళ్లడానికి తీరిక లేని న్యాయస్థానాలు కూడా కాంగ్రెస్ పార్టీకి ఉపశమనం ఇవ్వడం లేదు. 2024 తర్వాత దేశంలో పరిస్థితులు ఎలా ఉండబోతున్నాయో తెలిసిపోతోంది. స్వతంత్రంగా పనిచేసే వ్యవస్థల కోసం వెతుక్కోవాల్సిందే! ప్రధానమంత్రి మోదీ ప్రస్తుతానికి మహా శక్తిమంతుడు కావొచ్చు. కానీ ఆయనకంటే ప్రకృతి మరింత శక్తిమంతమైనది. సమతుల్యం కోసం ప్రకృతి కల్పించుకుంటుంది. భారతీయ జనతా పార్టీ ఇప్పుడు తిరుగులేని శక్తిగా కనిపించవచ్చు. అయితే ఆ పార్టీ పునాదులు బలహీనపడుతున్నాయి. అది కూడా ప్రధాని మోదీ చర్యల వల్లే. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీని కను సైగలతో శాసించిన ఇందిరాగాంధీ... రాష్ట్రాలలో బలమైన నాయకులను అణచివేశారు. తోలు బొమ్మలను తెరపైకి తీసుకొచ్చి ముఖ్యమంత్రులను చేశారు. ఆమెను ఎదిరించగల నాయకుడే కనిపించలేదు. రాజీవ్‌గాంధీ కూడా ఇదే విధానాన్ని అనుసరించారు. యూపీఏ హయాంలో కూడా ఇలాగే జరిగింది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన బలమైన నాయకులు పార్టీని వదిలిపెట్టి సొంత పార్టీలు పెట్టుకున్నారు. మమతా బెనర్జీ, పీఏ సంగ్మా, శరద్ పవార్ వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు. బలమైన నాయకులను దూరం చేసుకోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత దుస్థితి దాపురించింది. నాటి ఇందిరా గాంధీ బాటలోనే ప్రస్తుత ప్రధాని మోదీ కూడా నడుస్తున్నారు. బలమైన నాయకులను పక్కన పెట్టి అసమర్థులను, బలహీనులను ముఖ్యమంత్రులను చేస్తున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఇదే జరిగింది. ప్రతిపక్షాలే వణికిపోతున్న మోదీ అనే పెనుభూతాన్ని బీజేపీ నాయకులు మాత్రం ఎలా ఎదిరించగలరు? ఇందిరాగాంధీ లేకపోతే కాంగ్రెస్ లేదు అనే భావన ఒకప్పుడు ఉండేది. ఇప్పుడు అదే విధంగా నరేంద్ర మోదీ లేకపోతే భారతీయ జనతా పార్టీ పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. వ్యక్తి ఆరాధన పెరిగిన ఏ పార్టీలోనైనా ఇదే పరిస్థితి ఉంటుంది. 'అబ్ కీ బార్ మోదీ సర్కార్' అని నినదిస్తున్నారేగానీ బీజేపీ సర్కార్ అని అనడంలేదు. మోదీ రూపంలో ప్రస్తుతం బీజేపీకి లభిస్తున్న బలమే దీర్ఘకాలంలో ఆ పార్టీకి బలహీనత అవుతుంది. రాష్ట్రాలలో బలహీనమైన నాయకులను అందలం ఎక్కించడం వల్ల కాంగ్రెస్‌కు పట్టిన దుర్గతే భవిష్యత్తులో బీజేపీకి కూడా పట్టవచ్చు.

> “ మన దేశంలో రాజకీయ పార్టీలన్నీ ప్రైవేట్ కంపెనీలు ఇచ్చే ముడుపులపై ఆధారపడి బతుకుతున్నాయి. భారతీయ జనతా పార్టీ మాత్రం అవినీతికి మినహాయింపు అని చెప్పుకోవడం అతిశయోక్తి అవుతుంది. పార్టీయే ప్రధాని – ప్రధానే పార్టీ అయిన చోట అవినీతి మరకల నుంచి నరేంద్ర మోదీకి మినహాయింపు ఉండబోదు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాత్రమే తప్పు చేశారని చెప్పడం ఆత్మవంచనే అవుతుంది.

చట్టబద్ధంగా 'కమీషన్లు'

తల ఎగరేస్తున్న ప్రతిపక్ష నాయకులు నరేంద్ర మోదీ అధికార బలానికి సమిధలు కావడానికి కారణం రాజకీయాలలో డబ్బు ప్రభావం పెరిగిపోవడమే. కంపెనీలు, వ్యక్తులకు మేళ్లు చేసి ప్రతిఫలం పొందడంలో ఏ రాజకీయ పార్టీ కూడా మినహాయింపు కాదు. రాజకీయ పార్టీలకు అందుతున్న ముడుపులు ఒక్కో దశలో ఒక్కో రూపంలో ఉంటున్నాయి. అధికారంలో ఉన్న వారితో సఖ్యతగా ఉండటం కోసం ఒకప్పుడు విరాళాలు ఇచ్చేవారు. ఆ తర్వాత కాలంలో ప్రభుత్వం నుంచి మేళ్లు పొందేందుకు పర్సెంటేజీలు ఇవ్వడం మొదలైంది. కాంట్రాక్టులు దక్కాలంటే 8 నుంచి 15 శాతం వరకు కమీషన్ తీసుకోవడం ఇప్పుడు సర్వసాధారణం అయింది. ఎలక్టోరల్ బాండ్స్ అని ఇప్పుడు కొత్తగా వచ్చాయి. సుప్రీంకోర్టు పుణ్యమా అని ఏయే పార్టీకి ఏయే కంపెనీలు బాండ్లు కొని ఇచ్చాయో తెలిసిపోయింది. ఈ బాండ్ల వ్యవహారమంతా చట్టబద్ధంగా సాగించిన కమీషన్ల బాగోతమే. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన కంపెనీలే బాండ్లు కొని సమర్పించుకున్నాయి. విచిత్రం ఏమిటంటే అదానీ గ్రూప్ మాత్రం బాండ్లు కొన్నట్టు ఎక్కడా వివరాలు లేవు. నిజంగా ఇది ఎనిమిదో వింతే. గత పదేళ్లలో అదానీ ఎంతలా విస్తరించారో మనం చూశాం. ఎయిర్ పోర్టులు, పోర్టులు అదానీ గుత్తాధిపత్యంలోకి వచ్చాయి. ఇతర సంస్థలు నెలకొల్పిన పోర్టులు, ఎయిర్ పోర్టులు చేతులు మారడానికి ముందు ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఐటీ, సీబీఐ, ఈడీ వంటి సంస్థలు ఎటువంటి పాత్ర పోషించాయో చూశాం. అయినా ఎలక్టోరల్ బాండ్లు కొనే అవసరం అదానీకి ఏర్పడకపోవడం ఆశ్చర్యంగా ఉంది. మిగతా కంపెనీలకు భిన్నంగా అదానీ గ్రూపు ఎలా తప్పించుకున్నదో మిస్టరీయే. తెర వెనుక ఏం జరిగిందో తెలియాల్సి ఉంది. ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారాన్ని తరచి చూస్తే వీటి వెనుక క్విడ్ ప్రో కో ఉన్నట్టు అర్థమవుతుంది. ప్రభుత్వాల నుంచి మేళ్లు పొందిన కంపెనీలు అన్నీ దాదాపుగా బాండ్లు కొన్నాయి. ప్రతిపక్షాల నోళ్లు మూయించేందుకు వాటికి కూడా కొన్ని బాండ్లు కొనిచ్చాయి. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక ఈ బాండ్లు ప్రవేశపెట్టారు. ఎన్నికల కమిషన్‌కు అందిన వివరాల ప్రకారం మొత్తం బాండ్ల విలువలో 50 శాతం వరకు భారతీయ జనతా పార్టీ ఖాతాలోనే జమయ్యాయి. అటు కేంద్రంలో, ఇటు అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్నందువల్లే ఎలక్టోరల్ బాండ్లలో బీజేపీకి సింహభాగం దక్కాయి. పార్టీల మీద అభిమానంతో మాత్రమే ఆయా కంపెనీలు ఈ బాండ్లు కొని సమర్పించుకున్నాయని చెప్పడం బూతు అవుతుంది. ఈ బాండ్ల బాగోతాన్ని లోతుగా విశ్లేషిస్తే అసలు బాగోతం బయటపడుతుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక సందర్భంలో వ్యాఖ్యానిస్తూ, ఈ బాండ్ల వివరాలు బయటకొస్తే ప్రతిపక్షాల బండారం కూడా బయటపడుతుంది అన్నారు. 'మీలో పాపం చేయని వారు ఎవరో చెప్పండి?' అని ఏదో సినిమాలో పాటలో ప్రశ్నించినట్టుగా మన దేశంలో రాజకీయ పార్టీలన్నీ ప్రైవేట్ కంపెనీలు ఇచ్చే ముడుపులపై ఆధారపడి బతుకుతున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మాత్రం అవినీతికి మినహాయింపు అని చెప్పుకోవడం అతిశయోక్తి అవుతుంది. ఆ పార్టీ కూడా ప్రైవేటు సంస్థలకు మేళ్లు చేసి ఉండాలి. లేదా సదరు కంపెనీలు అంతకు ముందు

> “ మోదీని ధిక్కరిస్తే ఏం జరుగుతుందో గ్రహించడం వల్లనే చంద్రబాబు తనను తాను తగ్గించుకొని ఎన్డీయేతో జట్టు కట్టారు. కేంద్రం శక్తి ఏమిటో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తెలుసుకున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రధాని మోదీ పట్ల వినయ విధేయతలు ప్రదర్శిస్తూనే ఉన్నారు. బెయిలు కోసం అప్పుడు అధికారంలో ఉన్న సోనియా గాంధీ వద్దకు కుటుంబ సభ్యులను పంపి కాళ్ల బేరానికి దిగిన చరిత్ర జగన్‌ది. దాని ఫలితమే అవినీతి కేసులలో జగన్‌పై విచారణ కూడా జరగని పరిస్థితి. వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడైన అవినాశ్ రెడ్డిని అరెస్టు చేయలేని పరిస్థితిలో సీబీఐ ఉందంటే, పైవాడి ఆశీస్సులు లేకుండా సాధ్యమా? ఈ నేపథ్యంలో ప్రధాని వద్ద చంద్రబాబు సాగిలపడ్డారని నిందించి ప్రయోజనం ఏమిటి? ధిక్కరిస్తే ఏం జరుగుతుందో తెలుసు కనుకే చంద్రబాబు రాజీపడిపోయారు.

చేసిన పాపాలకు శిక్ష పడకూడదనుకుంటే బాండ్లు కొనైనా ఇచ్చి ఉండాలి. దర్యాప్తు ఏజెన్సీలను చూపెట్టి బాండ్లు వసూలు చేసుకోవడం కూడా అవినీతికి మరో రూపమే. తళతళ మెరిసే నరేంద్ర మోదీ దుస్తుల్ని చూపించి, అవినీతి మరక లేని ప్రధాని అని గొప్పలు చెప్పుకొంటే సరిపోదు. పార్టీయే ప్రధాని — ప్రధానే పార్టీ అయిన చోట ఆ మరకల నుంచి మోదీకి మినహాయింపు ఉండబోదు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాత్రమే తప్పు చేశారని చెప్పడం ఆత్మవంచనే అవుతుంది. బాండ్ల వివరాలు బయటకు వచ్చాక అందరూ అందరే అని స్పష్టం అవుతోంది. అయితే కేంద్రానికి కొరకరాని కొయ్యగా మారిన వారే కేసుల్లో ఇరుక్కుంటున్నారు. లిక్కర్ వ్యాపారుల నుంచి ముడుపులు తీసుకోని ముఖ్యమంత్రులు ఉన్నారని చెప్పగలరా? ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక, మద్యం వ్యాపారాల్లో ఏం జరుగుతోందో కేంద్రానికి తెలియదా? కాకపోతే జగన్‌రెడ్డి తమకు విధేయుడిగా ఉన్నారు కనుక ఏజెన్సీల దాడుల నుంచి మినహాయింపు లభిస్తోంది. కేజ్రీవాల్ కూడా ఇండియా కూటమిలో చేరకుండా ఎన్డీయేతో జట్టు కట్టి ఉంటే ఇప్పుడు జైలుకు వెళ్లాల్సి వచ్చేది కాదు. ఈ పరిస్థితులలో ఈ దేశ రాజకీయాల్లో మనగలగాలంటే ప్రధాని మోదీ ఆధిపత్యానికి తలొగ్గి పరిమిత స్థాయిలో రాజకీయం చేసుకోవాలి. అలా కాకుండా అన్ని రాష్ట్రాలకూ విస్తరించాలనుకుంటే కేజ్రీవాల్‌కు పట్టిన గతే పడుతుంది. ధిక్కరించిన వారిని మోదీ అనే పెనుభూతం

పరిష్కారం సాధ్యం కాని వేల ఏళ్ల పగ!

ఒక స్త్రీకి వివాహమైంది. భర్త యుద్ధంలోకి వెళ్లాడు. తిరిగి రాలేదు. చనిపోయాడని అధికారులు చెప్పారు. కొన్నేళ్లకు ఆమె ఇంకొకరిని పెళ్లి చేసుకుంది. ఈ భర్తతో కలిసి బతుకుతుండగా మొదటి భర్త తిరిగి వచ్చాడు. ఇప్పుడామె ఎవరితో ఉండాలి? ఇది ఒక సినిమా కథ అవునా? ఇటువంటిదే పాలస్తీనా సమస్య, లేక నేటి గాజా—ఇజ్రాయెల్ ఘర్షణ సమస్య.

క్రీస్తు జీవితకాలం నాటికి నేటి పాలస్తీనా, జోర్డాన్‌లు కలిసిన ప్రాంతమంతా యూదుల నివాస భూమి. క్రీ.శ. మొదటి శతాబ్దం చివరలో ఆ ప్రాంతమంతటినీ రోమన్ ప్రభుత్వం ధ్వంసం చేసి యూదు జనాభాను అక్కడి నుంచి వెళ్లగొట్టింది. యూదులు ప్రపంచంలో అన్ని దేశాలకు చెదిరిపోయారు, రెండువేల సంవత్సరాలు ప్రవాసులుగానే బతికారు. కాని తమ మాతృభూమిపై మమకారాన్ని, ఏనాటికైనా మళ్లీ అక్కడకు చేరుకుని కలిసి బతకాలనే కోరికను మాత్రం నిలబెట్టుకొనే ఉన్నారు. ఈ మధ్యకాలంలో అరేబియాలో మహమ్మదీయ మతం పుట్టడం, ముస్లింలైన అరబ్బులు ఆ పాలస్తీనా ప్రాంతంలో నివాసం ఏర్పరచుకొని కొన్ని శతాబ్దాలు నివసించారు.

యూరప్ దేశాలన్నిటిలోనూ యూదులు తీవ్ర వివక్షకు, సామూహిక వధలకు గురయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ నియంత హిట్లరు ఏకంగా అరవై లక్షల మంది యూదులను మట్టుబెట్టాడు. ఈ హోలోకాస్ట్‌తో ప్రపంచ వ్యాప్తంగా యూదుల పట్ల సానుభూతి పెల్లుబికింది. అప్పటికి మూడు దశాబ్దాల క్రితమే బాల్ఫరు ప్రకటనలో ఇంగ్లండు తన పెత్తనంలో ఉన్న పాలస్తీనాకు ప్రపంచం అంతటి నుంచి యూదులు వచ్చి స్థిరపడనిస్తానని ప్రకటించింది. అన్ని దేశాల నుంచి యూదులు పాలస్తీనాకు వచ్చి స్థిరపడడమూ ఆరంభమైంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఈ వలసలు ఉధృతమయ్యాయి. దీనితో స్థానిక ముస్లిం అరబ్బుల నుంచి వ్యతిరేకత ఎదురైంది, ముస్లింలు మూకదాడులు జరిపి యూదులపై సామూహిక వధలకు పాల్పడ్డారు. మొదట్లో బలైపోయినా తరువాత యూదులు ఎదురుదెబ్బ తీయగలిగారు. ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను రెండుగా విభజించి ఒకటి యూదుల రాజ్యంగా, మరొకటి ముస్లింల రాజ్యంగా ఏర్పరచాలని తీర్మానించింది. ఈ లోపల యూదులు ఇజ్రాయెల్‌ను తమ స్వతంత్ర దేశంగా ప్రకటించుకొన్నారు. తమపైకి దాడి చేసిన అరబ్బు దేశాలను ఓడించి పాలస్తీనా ముస్లింలను ఇజ్రాయెల్ నుంచి తరిమివేశారు. 1967లో అరబ్బు దేశాలు, ఈజిప్టు మళ్లీ దాడి చేయగా వాటిని ఓడించి గాజా, వెస్ట్‌బాంక్ ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. తరువాత కొంతకాలానికి వెస్ట్‌బ్యాంక్‌లోను, గాజాలోను అక్కడి ముస్లింలను స్వపరిపాలన చేసుకోనిచ్చారు.

> ఇజ్రాయెల్–పాలస్తీనా ఘర్షణలోని ప్రమాదకరమైన లక్షణం ఏమిటంటే దీనికి న్యాయమైన పరిష్కారం లేదు. యావత్ప్రపంచాన్ని చుట్టబెట్టి వినాశనంలోకి లాగగల శక్తి మాత్రం ఈ వివాదానికి ఉంది. పాలస్తీనా ముస్లింలు, ఇజ్రాయెలీ యూదులు కూడా ఈ భూభాగం తమదని చెప్పుకోదగిన చరిత్రను కలిగివున్నారు. ఇరుపక్షాలు పరస్పర స్నేహంతో కలిసి అక్కడే ఉండడం ఒక పరిష్కారం. కాని పాము, ముంగిస కలిసి ఉండడం ఎంత సాధ్యమో ఇదీ అంతే!



తరిమికొట్టబడ్డ పాలస్తీనా ముస్లింలు అరబ్బు దేశాలలో శరణార్థులుగా బతుకుతున్నారు. వారికి తమ భూభాగంలోకి, అంటే ఇప్పటి ఇజ్రాయెల్‌లోకి మళ్లీ వచ్చి నివసించాలని కోరిక. అది యూదులకు సమ్మతం కాదు. పాలస్తీనా ముస్లింల పట్ల అరబ్బు దేశాలకు సానుభూతి ఉంది. ఇజ్రాయెల్‌కు యూరప్ దేశాలు, అంతకుమించి అమెరికా అండదండలు ఉన్నాయి. అమెరికా దన్నుతోటే ఇజ్రాయెల్ తన చుట్టూ గల అరబ్బు దేశాలను లెక్కచేయకుండా మనగలుగుతోంది.

పన్నెండు శతాబ్దాలకు పైగా అక్కడ నివసించారు కనుక ఆ భూభాగంపై పాలస్తీనా ముస్లింలకూ అధికారం ఉంది. అదే భూభాగంపై యూదులకూ అధికారం ఉంది—రోమన్లు తమను వెళ్లగొట్టక ముందు అదే వాళ్ల నివాసభూమి కనుక, వాళ్లు అక్కడకు తిరిగి వచ్చి నివసించడానికి అంతర్జాతీయ సమాజం అనుమతించింది కనుక. అది తమకు దేవుని చేత వాగ్దత్తమైన భూమి అనేది వాళ్లలో జీర్ణించుకుపోయిన మత విశ్వాసం. ఇద్దరు అప్పచెల్లెళ్లకు ఒకే శరీరం అని మనలో ఒక మోటు సామెత ఉంది. సరిగ్గా ఆ పరిస్థితే ఇప్పుడు ఇజ్రాయెల్/పాలస్తీనా అనబడే భూభాగానిది.

యూదుల మాతృభూమి సమస్య ఎప్పుడూ మానవజాతికి పెను సమస్యే. ఆ సమస్య ఈనాటిది కాదు. క్రీస్తు పూర్వం రెండువేల సంవత్సరాల నాటికి యూదులు ఈ పాలస్తీనా నివాసులే. (అప్పుడు ఈ ప్రాంతాన్ని కనాన్ అనేవారు.) కరువు కారణంగా వాళ్లు ఈ ఎడారి ప్రాంతం నుంచి ఈజిప్టుకు వలసవెళ్లి అక్కడ చాలా తరాలు ఉన్నారు. అక్కడ ఎదురైన వివక్ష, కష్టాల కారణంగా క్రీపూ. 14వ శతాబ్ది ప్రాంతంలో మోజెస్ నాయకత్వంలో మళ్లీ ఈజిప్టు నుంచి ఇక్కడకు వచ్చేశారు. ఆ సందర్భంలోనే మోజెస్ యూదు జనాభా అంతా తన మాట ప్రకారం నడుచుకునేలా చెయ్యడానికి వాళ్లకు జెహోవా అనే దేవుడిని పరిచయం చేసి... తనను ఆ దేవుడి ఆదేశాలను అందించేవాడిగా ప్రతిష్ఠించుకున్నాడు. అప్పటికి ఈ ప్రాంతంలో స్థిరపడి నివసిస్తున్న కనానైట్లను, అమోనైట్లను, హిత్తైట్లను, మోయబైట్లను, ఫిలిస్తీన్లను, ఇతర జాతులను యూదులు ఊచకోత కోసి, తమ రాజ్యాన్ని స్థాపించుకున్నారు. ఆ తరువాత కొన్ని శతాబ్దాలకు మళ్లీ అస్సీరియన్లు, బాబిలోనియన్లు ఆ రాజ్యాన్ని విధ్వంసం చేసి యూదు జనాభానంతటినీ బానిసలుగా తరలించుకుపోగా, క్రీపూ. 5వ శతాబ్ది ప్రాంతంలో పర్షియన్ చక్రవర్తి సైరస్ అనుగ్రహంతో మళ్లీ ఆ భూమిలోకే వచ్చి జెరూసలెంలో గుడి, కోట కట్టుకొని బతకడం మొదలుపెట్టారు. తరువాత మళ్లీ క్రీ.శ. మొదటి శతాబ్దంలో రోమన్ చక్రవర్తితో ఘర్షణ, మాతృభూమి నుంచి బహిష్కరణ, ఇరవయ్యవ శతాబ్దంలో మళ్లీ అక్కడకే వచ్చి ఇజ్రాయెల్ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడం, దానిని వెన్నంటి ఈ పరిష్కారం లేని ఘర్షణలు, విధ్వంసం, రక్తపాతం.

ఈ ఘర్షణలోని ప్రమాదకరమైన లక్షణం ఏమిటంటే దీనికి న్యాయమైన పరిష్కారం లేదు. యావత్ప్రపంచాన్ని చుట్టబెట్టి వినాశనంలోకి లాగగల శక్తి మాత్రం ఈ వివాదానికి ఉంది. పాలస్తీనా ముస్లింలు, ఇజ్రాయెలీ యూదులు కూడా ఈ భూభాగం తమదని చెప్పుకోదగిన చరిత్రను కలిగివున్నారు. ఇరుపక్షాలు పరస్పర స్నేహంతో కలిసి అక్కడే ఉండడం ఒక పరిష్కారం. కాని పాము, ముంగిస కలిసి ఉండడం ఎంత సాధ్యమో ఇదీ అంతే సాధ్యం. అన్యదైవ ద్వేషం, అన్యమత ద్వేషం ఇరుపక్షాలకు మతసూత్రాల పరంగా సమానలక్షణాలు. ఈ లక్షణం మోజెస్ యూదులలో ప్రవేశపెట్టిన జెహోవా మత వ్యవస్థలోనే ఉంది. ఆ వ్యవస్థ నుంచే, ఆ లక్షణాలతోనే క్రైస్తవ, ఇస్లాం మతాలు కూడా పుట్టాయి. కనుక ఒకే దేశంలో ఆ రెండు సమూహాలు స్నేహంగా కలిసివుండడం జరగని పని.

రెండు రాజ్యాల ఏర్పాటు దీనికి హేతుబద్ధమైన పరిష్కారం. మొదట్లో ఐక్యరాజ్యసమితి దీనినే తీర్మానించింది. ప్రస్తుతం భారతదేశం, అమెరికా కూడా దీనినే బలపరుస్తున్నాయి. కాని ఆ ప్రాంతపు భౌగోళికత ఇందుకు అనుకూలంగా లేదు. అదీగాక అలా చేస్తే అతి తక్కువ జనాభా గల యూదులకు ఎక్కువ భూభాగం, అత్యధిక జనాభా గల ముస్లింలకు తక్కువ భూభాగం కేటాయించవలసి వస్తుంది ఇప్పటి వారి వారి వ్యాప్తి ప్రకారం. దీనివల్ల మాకు అన్యాయం జరిగిందని ముందు ముందు ముస్లింలు, యూదులూ ఆందోళన లేవదీయడం తథ్యం. ఇజ్రాయెల్‌ను వదిలిపెట్టి ఇంకెక్కడికైనా పొమ్మని యూదులకు చెప్పడం కుదిరే విషయం కాదు. ఇజ్రాయెల్ ఉనికికి సమ్మతించడం పాలస్తీనా ముస్లింలకు సాధ్యం కాదు. ఈ వివాదాన్ని కాలం ఎలా పరిణమింపజేస్తుందో, యూదుల మాతృభూమి సమస్య మానవజాతిని ఎటు తీసుకుపోతుందో చూడవలసిందే.

▪ వి.వి. సుబ్రహ్మణ్యం

శనివారం ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 36.5°C | కనిష్ఠం : 22.0°C

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : ఆదివారం సా : 6.33 గం..
సహర్ : సోమవారం ఉ : 4.54 గం..

ఇంటర్వ్యూ

ఓటింగ్ శాతం పెంచుతాం..





- ప్రతీ ఒక్కరు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం
- చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు
- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నాం
- అందుబాటులో కంట్రోల్ రూమ్‌లు, 1950 టోల్ ఫ్రీ నెంబరు
- ఏప్రిల్ 15వరకు కొత్త ఓటరు నమోదుకు అవకాశం
- వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

మే నెలలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కోరారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శనివారం 'ఆంధ్రజ్యోతి ప్రతినిధి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎన్నికల గురించి పలు విషయాలను చర్చించారు. - ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

7

ఆనందాల కేళి.. హోలీ..

రంగుల పండుగకు సర్వం సిద్ధం

- కొన్నిచోట్ల నేడు.. మరికొన్ని ప్రాంతాల్లో రేపు..
- నేడు కామదహనం.. ఆలయాల్లో పౌర్ణమి హోమాలు, పూజలు
- రసాయన రంగులతో ప్రమాదమంటున్న పర్యావరణ వేత్తలు





రంగుల పండుగ వచ్చింది.. హోలీ వేడుకలు సంబురంగా జరుపుకునే వేళ ఆసన్నమైంది. కొన్నిచోట్ల ఆదివారం (నేడు), కొన్నిప్రాంతాల్లో సోమవారం (రేపు) హోలీని ఆడుకోవడానికి ప్రజలు సన్నద్ధమయ్యారు. ఈ పండుగ పురాణ ఇతిహాసాల్లోనూ చోటు సంపాదించుకుంది. తెలుగు మాసాల్లో చివరిదైన 'ఫాల్గుణ మాసం' అంటే శ్రీమహావిష్ణువుకు మహా ఇష్టమని ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ మాసంలోనే స్వామికి ప్రీతిపాత్రమైన లక్ష్మీదేవి ఉద్భవించిందని, అందుకే లక్ష్మీనారాయణుల ఆరాధనకు ఈమాసం అన్ని విధాలా అనుకూలమని చెబుతారు. ఈ వేడుకని జరుపుకొనే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్యానికి హానికలిగించే, రసాయనాలు కలిసిన రంగులను వాడొద్దని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే రంగులు పూసుకొని మద్యం సేవించి వాహనాలతో రోడ్లపై విచ్చలవిడిగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు కూడా సిద్ధమయ్యారు.

- మహబూబాబాద్ ఎడ్యుకేషన్ / వరంగల్ కల్చరల్

7

'పన్ను'లపై చిన్నచూపు



- వసూళ్లలో బల్దియా సిబ్బంది ఉదాసీనత
- ఇప్పటివరకు 98 శాతానికి 60 శాతమే వసూలు
- లక్షల్లో పేరుకుపోయిన బడా వ్యాపారుల పన్నులు
- అధికారులపై కమిషనర్ సీరియస్
- వార్షిక సంవత్సరంలోపు లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశాలు

వరంగల్ కార్పొరేషన్, మార్చి 23: గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థలో పన్నుల వసూళ్లు నత్తనడకన సాగుతున్నాయి. మార్చి 31 వరకు వార్షిక సంవత్సరం ముగుస్తుందని తెలిసి కూడా పన్నుల వసూళ్లపై అధికారులు దృష్టిసారించడం లేదు. దీనిపై సంబంధిత అధికారులపై కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో చేయడంతో పన్నుల వసూళ్లకు పరుగులు తీస్తున్నారు.

వార్షిక సంవత్సరంలోపు..

కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఇళ్లు, షాపులు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్లు, వివిధ రకాల వ్యాపార, వాణిజ్య కేంద్రాల నుంచి వార్షిక పన్ను వసూలు చేయాల్సి ఉంది. ప్రధానంగా ఇంటి పన్ను, నల్లా పన్ను, గార్బేజ్ (చెత్త) పన్నులతోపాటు ట్రేడ్ లైసెన్స్, యూజర్ చార్జీలను క్రమం తప్పకుండా యేడాదికోసారి ఎప్పుడైనా వసూలు చేయాలి. కానీ కొందరు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బల్దియాకు వచ్చే ఆదాయానికి గండిపడుతోంది.

ఇప్పటి వరకు వసూలైందెంత?

2023-24 వార్షిక సంవత్సరానికి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం ప్రకారం 95 శాతం అన్నిరకాల పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేయాల్సి ఉంది. వార్షిక ఆదాయంలో రూ.97.66కోట్లు వసూలు చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రూ.63.96కోట్లు మాత్రమే వసూలు చేశారు. అంటే 60 శాతమే పన్నులు సేకరించారు. అయితే అధికారుల తీరుపై ఈనెల 20న బల్దియా కార్యాలయంలో కొత్త కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారుల తీరుపై మండిపడ్డారు. ఇంకా పది రోజుల సమయంలో పూర్తి టార్గెట్ సాధించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించడంతో అధికారులు, సిబ్బంది పరుగులు పెడుతున్నారు.

ఇక ఆర్‌ఐలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కింది స్థాయి సిబ్బంది జవాన్లు, బిల్ కలెక్టర్‌లపై వీరి ప్రతాపాన్ని చూపిస్తున్నారు.

బడా సంస్థలపై..

గ్రేటర్ వరంగల్ పరిధిలో కొన్ని కార్పొరేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్ అపార్ట్‌మెంట్స్, హోటళ్లు, మార్ట్‌ల పన్నులపై అధికారులు అంతగా దృష్టిసారించడం లేదు. యాజమాన్యాలు ఇచ్చే నెలవారి మామూళ్లు, గిఫ్ట్‌లకు ఆశపడి కొందరు బల్దియా సూపర్‌వైజర్లు, ఆర్‌ఐలు, జవాన్‌లు పన్ను వసూళ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు పేరుమోసిన వ్యక్తులు ఏళ్లతరబడి లక్షల్లో బకాయిలున్నా వారిని ముట్టుకోకుండా చిన్న వ్యాపారులపై ప్రతాపం చూపిస్తున్నారనే విమర్శలున్నాయి. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ నిర్వాహకులకు ఇప్పటివరకు పన్నులు చెల్లించాలని నోటీసులు జారీచేయకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అవగాహన కల్పించని సిబ్బంది

పన్నుల వసూళ్లపై బల్దియా సిబ్బంది వాల్‌పోస్టర్లు, కళాకారుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాల్సి ఉంది. కానీ అధికారులు అవేమీ పట్టించుకోవడం లేదు. ఈ యేడు ప్రజలు చెల్లించాల్సిన పన్ను వడ్డీ (ఫైన్)పై 90 శాతం రాయితీ ఉంది. అది కూడా ప్రజల్లోకి ప్రచారం చేయకపోవడం వల్లనే చెల్లింపులలో కోత పడ్డట్టు తెలుస్తోంది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయికి 25శాతం వడ్డీ జమ చేయనున్నట్టు రాష్ట్ర మున్సిపల్ కార్యాలయంలో నుంచి ఆదేశాలు అందాయి.

సీఐ సంపత్‌పై సస్పెన్షన్ వేటు



వరంగల్ క్రైం, మార్చి23: బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడి పోక్సో కేసులో అరెస్టయిన భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం సీఐ బండారి సంపత్‌కుమార్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు మల్టీ జోన్ -1 ఐజీ ఏవీ రంగనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, కేయూ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో పరిచయమైన మహిళతో సంపత్‌కుమార్ సహజీవనం చేస్తున్నాడు. ఆ మహిళకు మైనర్ కూతురు ఉంది. మహిళతో సహజీవనం చేస్తున్న సంపత్‌కుమార్ కన్ను బాలికపై పడింది. ఇటీవల సీఐ సంపత్‌కుమార్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని కూతురు ద్వారా తెలుసుకున్న మహిళ.. కేయూ పోలీస్‌స్టేషన్‌లో సంపత్‌కుమార్‌పై ఫిర్యాదు చేసింది. పోక్సో కేసు నమోదు చేసిన కేయూ పోలీసులు.. గురువారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. శాఖాపరమైన చర్యలో భాగంగా ఐజీ రంగనాథ్ సీఐ సంపత్‌ను సస్పెండ్ చేశారు.

గుట్టు రట్టు

- ఎంహెచ్ నగర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు
- దాడి చేసిన పోలీసులు.. డాక్టర్, నర్సుపై కేసు
- మొబైల్ స్కానింగ్ మిషన్ స్వాధీనం

7 లో..

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పొరేషన్, మార్చి 23: నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పోతననగర్‌లో నిర్మిస్తున్న ల్యాండ్ మార్ట్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. స్మార్ట్ సిటీ ప్రతినిధులు మార్ట్‌లో అమర్చిన మిషన్లు, వాటి పని విధానం గుర్తించి కమిషనర్‌కు విశ్లేషించారు. ఈ సందర్భంగా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ.. ల్యాండ్రో మార్ట్‌ను బీసీ వెల్ఫేర్ వారికి నిర్వహణ కోసం అప్పగిస్తామని వెల్లడించారు. అనంతరం భద్రకాళి బండ్‌ను సందర్శించారు. వరదలు వచ్చిన సమయంలో తెగిన కట్ట ప్రాంతాన్ని సందర్శించి అడిగి తెలుసుకున్నారు. కట్ట తెగిన ప్రాంతంలో వ్యాల్వులు నిర్మించాలని అధికారులకు సూచించారు. కట్ట ప్రాంతంలో సుందరీకరణ అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం ఆరెపల్లి సమీపంలోని గ్రాండ్ ఎంట్రన్స్ విస్తరణ పనులను పరిశీలించారు. స్ట్రామ్ వాటర్ పనుల గురించి పూర్తి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంజయ్‌కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఓలేటి ఆనంద్, డీఈలు రవికుమార్, రవికిరణ్, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.



భద్రకాళి బండ్‌పై అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

పోలీసుల్లో ట్యాపింగ్ టెన్షన్!

- వ్యవహారంలో వెలుగులోకి ఒక్కొక్కరి పేర్లు
- వరంగల్ ఖాకీలను వణికిస్తున్న లింకులు
- ప్రణీత్‌తో పాటు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పేరూ తెరపైకి
- భూపాలపల్లి ఏఎస్పీ భుజంగరావుకూ భాగస్వామ్యం
- అదుపులోకి తీసుకుని విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఇద్దరు సీఐల ప్రమేయం, పర్వతగిరి వార్ రూమ్‌పై ఆరా



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - వరంగల్)

సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసు వరంగల్ పోలీసులను ఓ కుదుపు కుదుపుతోంది. ఈ వ్యవహారంలో లింకులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండగా.. నాటి అధికారపక్షం అండతో.. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతల ఫోన్లను ట్యాప్ చేశారన్న ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌లో విచారిస్తోంది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్‌కు చెందిన పలువురు పోలీసుల అధికారుల పేర్లు తెరపైకి వస్తుండగా, పర్వతగిరి వార్‌రూమ్‌పై విచారణ చేస్తే మరికొందరు పోలీసుల ప్రమేయం కూడా బయటకు వస్తుందన్న అభిప్రాయాల మధ్య పోలీసుల్లో టెన్షన్ కనిపిస్తోంది.

కొందరు వరంగల్ పోలీసులే కీలకం

ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రణీత్‌రావుది వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి కాగా, ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న టి.ప్రభాకర్‌రావు కూడా కీలక పాత్రధారియేనని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో గుర్తించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో ఉన్న ప్రభాకర్‌రావు ఇంట్లో సోదాలు నిర్వహించారు. ప్రభాకర్‌రావుది హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామం కాగా 2020జూన్ 30న పదవీవిరమణ చేశారు. అయితే అప్పటి సీఎం కేసీఆర్‌తో ఉన్న సత్సంబంధాలతో ప్రభాకర్‌రావును ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. పై అధికారుల ఆదేశాల మేరకే ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్‌రావు పోలీసుల విచారణలో పేర్కొనటంతో ప్రభాకర్‌రావు ఇంట్లో తనిఖీలు చేపట్టడం వరంగల్ పోలీసుల్లో చర్చనీయాంశమైంది. ఇదే చర్చ జరుగుతున్న క్రమంలో భూపాలపల్లి ఏఎస్పీ భుజంగరావు సైతం ఫోన్ ట్యాపింగ్‌లో భాగస్వామ్యమయ్యారని దర్యాప్తు బృందం గుర్తించటంతో పాటు ఆయన అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. ఐదు నెలల క్రితమే భుజంగరావు భూపాలపల్లికి బదిలీపై రాగా.. వచ్చినప్పటి నుంచే ట్యాపింగ్ కేసు దర్యాప్తు ప్రారంభం కావటంతో భూపాలపల్లి కంటే ఎక్కువ సమయం హైదరాబాద్‌కే పరిమితమైనట్టు సమాచారం. అలాగే ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరిలో వార్‌రూమ్ ఏర్పాటు చేసినట్టు విచారణలో తేలింది. ప్రణీత్‌రావు తన బంధువుల ఇంట్లో ఈ వార్‌రూమ్ ఏర్పాటు చేసి కొందరి సహకారంతో ట్యాపింగ్‌కు పాల్పడ్డారని ప్రచారం జరుగుతోంది. ఇదే కోణంలో దర్యాప్తు బృందం విచారించి రికార్డు చేసినట్టు తెలుస్తోంది. వరంగల్ కమిషనరేట్‌లో పని చేస్తున్న ఇద్దరు సీఐలు ప్రమేయం ఉందని, వారిని అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ప్రణీత్‌రావును శనివారం వరకే పోలీసు కస్టడికి కోర్టు అనుమతిచ్చింది. ఈ తక్కువ సమయంలో ఎక్కువ సమాచారాన్ని సేకరించిన దర్యాప్తు బృందం మంగళవారం నుంచి రెండో విడత విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. ఈ విడతలో పర్వతగిరి వార్‌రూమ్‌కు సహకరించిన ఖాకీల వివరాలు బయటకొచ్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతుండగా.. ఫోన్‌ట్యాపింగ్ లింకులు ఎవరెవరికి ఉన్నాయోనన్న ఉత్కంఠ మరింత పెరుగుతోంది.

ఎన్నికల నియమావళి పాటించాలి

- అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ కలెక్టరేట్, మార్చి 23: రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి పాటించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార వ్యయానికి సంబంధించిన రేటు చార్ట్‌పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం అడిషనల్ కలెక్టర్ సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచారంలో నిర్వహించే సభలు, వేదిక, ప్రచారానికి వినియోగించే స్పీకర్లు, చైర్లు, టెంట్ సామగ్రి, బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్స్, కటౌట్స్, ఫ్లెక్సీలు, వీడియో కవరేజీ, వాహనాలు, తదితర ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సామగ్రి ధరల పట్టికను ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి అభిప్రాయాలు, అభ్యంతరాలు స్వీకరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వెల్లడించిన అంశాలను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యకు రిపోర్టును అందజేస్తామని వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.30,4.40,7.50,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,1.25,4.30,7.35,10.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,7.30,10.30
గలేరియా - పంజాగుట్ట 10.05,1.10,4.20,7.30,10.40	సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.00,4.00,7.00,10.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,1.30,4.40,7.50,11.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.55
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.35,1.30,4.30,7.30,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,4.00,10.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.10,4.20,7.30,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	టివోలి - సికింద్రాబాద్ 10.50,1.45,4.40,7.40,10.40
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.20,4.30,7.40,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.45,7.30,10.35
అట్రియమ్ - గచ్చిబౌలి 10.20,1.30,4.40,7.50,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30
ఎస్2 వోమ - మల్లాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,6.00,9.00	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తారక్నూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వర్షకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30,6.30,9.30	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	సాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య కమం. - మహబూబాబాద్

శ్రీనివాస 70 - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
సాయికృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ 70 - హుజురాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట

తిరుమల - సూర్యాపేట
శ్రీనివాస - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
మునోట్ 70 - దేవరకొండ
శ్రీనివాస 70 - చౌటుప్పల్
భద్రాద్రి 70 - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్

నిజామాబాద్ **ఖమ్మం** **కరీంనగర్** **నల్గొండ** **ఆదిలాబాద్** **మెదక్** **మహబూబ్‌నగర్** **రంగారెడ్డి** **రాయచూర్**

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 వోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తారక్నూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి కమం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,4.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 1.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,7.30,10.40
గలేరియా - పంజాగుట్ట 4.25,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm	సినిమాస్ - బాలానగర్ 10.50,5.00,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.15,7.40	సినిమాస్ - చందానగర్ 5.00,10.50
పివిఆర్ - ముసారాంబాగ్ 4.25,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.10pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.30,6.45,10.00
ఆట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00pm
ఎస్2 వోమ - మల్లాపూర్ 12.30,6.45,10.00	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm	టివోలి - సికింద్రాబాద్ 5.00,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 5.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15,10.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.15pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 9.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,7.10	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.45,6.15,9.45
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,7.30,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.30,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.15,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,4.30,10.40
మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,10.00	
సుధా - శాలిబండ 8.00,10.10	
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,10.50	
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.20,10.20	

వరంగల్ **నిజామాబాద్** **ఖమ్మం** **కరీంనగర్** **నల్గొండ** **మెదక్** **రంగారెడ్డి** **రాయచూర్**

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట
ప్రసాద్స్ నెక్లెస్ రోడ్ | AMB గచ్చిబౌలి రోడ్ | టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్

PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌల్లి, ఆట్రియమ్ - గచ్చిబౌల్లి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్

INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ

Miraj Cinemas: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్

Cinépolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ

ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కొంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి

ASIAN Shah Shahenshah హెచ్‌ఎంటి చింతల్ | BVK మల్టీప్లెక్స్ విజయలక్ష్మి | ప్లాటినమ్ మూవీ టైమ్ గచ్చిబౌలి

తారకరామ థియేటర్ | జిపిఆర్ కూకట్‌పల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - నర్సాపూర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీదేవి 70 - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	రినోచ 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా - నిజామాబాద్	రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్	హరిహర కమం - జమ్మికుంట
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - ఐజా	కృష్ణ టాకీస్ - నందిపేట
సినిమాస్ - ఆర్మూర్	రామకృష్ణ 70 - వనపర్తి	లక్ష్మి టాకీస్ - లింగలఘనపూర్
తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస టాకీస్ - అమంగల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659


విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45	సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
టివోలి 70 - సికింద్రాబాద్ 1.50,10.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 6.30,9.45	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 7.50,11.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
తార్క్నూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,5.15,7.45,11.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,2.40,8.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.05,10.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.45,1.20,7.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.05,7.35,10.45	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.25,4.35,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,1.30,7.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 6.45,10.00	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,7.40,10.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,7.05,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,10.40
గలేరియా - పంజాగుట్ట 10.00,2.50,7.05,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.05,1.20,7.25	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,4.30,7.40,10.45
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,7.35,10.55	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,7.50,11.00
పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,7.45,10.50	సినిమాస్ - బాలానగర్ 10.20,7.50,11.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	సినిమాస్ - చందానగర్ 10.30,7.50,11.00
అట్రియమ్ - గచ్చిబౌలి 10.45,7.35,10.45	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,7.45,10.45
ఎస్2 వోమ - మల్లాపూర్ 1.00,4.00,7.15	మూవీటైమ్ - అమీర్‌పేట 5.00,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,7.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 12.45,8.00
ఎం.పి మాల్ - కాచిగూడ 3.40,10.40	స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,7.15,10.30	

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
ఎస్2 వోమ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2వోమ - మల్లాపూర్ 1.15pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - ఐజా	నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	పద్మరాజ్ 70 - నిజామాబాద్	పిఎన్ఎస్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	మ్యాంకలోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవాని 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			సూర్య కమం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 6.05pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 7.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,7.15
గలేరియా - పంజాగుట్ట 1.50pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.10pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.45pm	సినిమాస్ - బాలానగర్ 8.10pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 7.40pm	సినిమాస్ - చందానగర్ 8.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.15
ఎస్2 వోమ - మల్లాపూర్ 7.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	స్కైమాల్ - సనత్‌నగర్ 5.00pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.15pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55pm	

ఎస్2 - వరంగల్	శ్రీనివాస 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	జె.ఆర్ మాల్ - ఆర్మూర్
శ్రీదేవి మాల్ - హన్మకొండ	తిరుమల - సూర్యాపేట	గీతా - నిజామాబాద్	పూరణ్ సినిమాస్ - రాయచూర్

DISTRIBUTION BY PVR INOX PICTURES

ఆనందాల కేళి.. హోలీ..

రంగుల పండుగకు సర్వం సిద్ధం ● నేడు కామదహనం, ఆలయాల్లో పూజలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్/వరంగల్ కల్చరల్, మార్చి 23: హోలీ పూర్ణిమ పండుగను జరుపుకొనేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు సిద్ధమయ్యారు. సోమవారం హోలీ పండుగ నేపథ్యంలో ఆదివారం కాముని పున్నం సందర్భంగా కామ దహనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పురాణాల కాలం నుంచి వర్గ బేధాలకు తావులేకుండా స్నేహభావాన్ని పెంపొందించే వేడుకగా పాల్గుణ మాసంలో జరుపుకొనే ఈ పండుగ. పాల్గుణ పౌర్ణమి అంటే ఒక విశిష్టతతో కూడిన పండుగ. పౌర్ణమి తోడు కావడంతో ఆ రోజున ఆలయాల్లో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, అర్చనలు, వ్రతాలను ఆచరిస్తారు. చారిత్రక శ్రీభద్రకాళి అమ్మవారికి వసంతోత్సవ వేడుకను నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఇతర దేవాలయాల్లో కూడా పౌర్ణమి పూజలు, ప్రసాద వితరణలు ఏర్పాటు చేశారు. అలాగే హోలీ పండుగ రోజున దేవుడి ఆశీర్వాదంగా మూడేళ్లలోపు చిన్నారులకు బిస్కెట్లతో తయారు చేసిన దండలను మెడలో వేస్తారు. తెలంగాణ ప్రాంతంలో హోలీ పండుగలో ఇది సంప్రదాయంగా వస్తోంది.

రెండు రోజులు వేడుకలు

హోలీ పండుగ ఏరోజు జరుపుకోవాలన్న విషయంలో ప్రతీ సారిలాగే ఈసారి కూడా కొంత అయోమయం నెలకొంది. ఈ ఏడాది పౌర్ణమి ఆదివారం, సోమవారం రెండు రోజులు ఉండగా కొందరు ఆదివారమే ఈ పండుగ జరుపుకోనుండగా మరికొన్ని చోట్ల సోమవారం హోలీ జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు.

కామదహనం ఎందుకంటే..

ఫాల్గుణ శుద్ధ చతుర్థశి రోజున 'కామదహనం', ఫాల్గుణ పౌర్ణమినాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుగుతాయి. లోకకల్యాణం కోసం పార్వతీపరమేశ్వరుల కల్యాణం జరిపించాలని దేవతలు నిర్ణయిస్తారు. పార్వతిదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుడిని కోరుతారు. అలవాటు ప్రకారం శివుడిపైకే మన్మథుడు బాణాన్ని ప్రయోగించి, ఆయనకు తపోభంగం చేస్తాడు. ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు 'కామదహనం' పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు

పురాణాల్లో ఇలా..

పురాణాల్లో హోలీ పండుగకు వెనుక ఓ కథ ప్రచారంలో ఉంది. రాక్షసులకు రాజైన హిరణ్యకశపుడు సుదీర్ఘ కాలం తపస్సు చేసి పగలు, రాత్రి, ఇంటా, బయట, భూవిపై, ఆకాశంలో, మనుషులు, జంతువులు, అస్త్రాలు, శస్త్రాలతో చావులేని వరాన్ని బ్రహ్మదేవుడిచే పొందుతాడు. ఆ అహంకారంతో స్వర్గం, భూమిపై దాడిచేసి ప్రజలంతా దేవుళ్లను ఆరాధించడం మానేసి తననే పూజించాలని ఆజ్ఞాపిస్తాడు. తన కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణుమూర్తి భక్తుడు కావడంతో అతన్ని కూడా చంపించేందుకు అనేక ప్రయత్నాలు చేసి విఫలమవుతాడు. ఆ క్రమంలో హిరణ్యకశపుడి సోదరి హోలీక ఒడిలో చితిలో కూర్చోవాలని ప్రహ్లాదున్ని ఆజ్ఞాపిస్తాడు. మంటల నుంచి రక్షించే శాలువా ఆమె ధరించి ఉండడం వల్ల ఎలాంటి హానీ ఆమెకు మాత్రం జరగదని హిరణ్యకశపుడి నమ్మకం. తండ్రిమాట ప్రకారం హోళిక ఒడిలో కూర్చుని చితిలోకి వెళ్లడానికి అంగీకరించిన ప్రహ్లాదుడు తనను రక్షించాలని విష్ణుమూర్తిని వేడుకుం టాడు. ఆమె చితిలో కూర్చోగానే హోళిక శాలువా ఎగిరిపోయి ప్రహ్లాదున్ని కప్పుతుంది. హోళిక అందరి ముందే మంటల్లో కాలిపోతుంది. రాక్షసి అయిన హోళిక దహనం సందర్భంగా ఈ 'హోళీ' పండుగ జరుపుకుంటున్నట్లు విశ్వసిస్తారు.

కృత్రిమ రంగులతో ప్రమాదం

హోలీకి వినియోగించే రంగుల్లో వివిధ రసాయనాలు ఉండి చర్మవ్యాధులు, రోగాలను కలిగిస్తాయి. సహజసిద్ధంగా లభించే వనరులతో హోలీ పండుగను జరుపుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రసాయనాలకు సంబంధించి పారిశ్రామికంగా తయారైన కృత్రిమ రంగులవల్ల కలిగే దుష్ప్రభావాలు తెలుసుకుని ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే పదార్థాల నుంచి సురక్షితమైన రంగులను ఏ విధంగా చేయవచ్చో తెలుసుకుని ఆ రంగులనే ఉపయోగించుకుంటే ఇటు ఆరోగ్యానికి, అటు పర్యావరణానికి మేలు జరుగుతుంది. రసాయన రంగుల్లో నలుపు లెడ్ ఆక్సైడ్ ద్వారా కిడ్నీ పాడైపోయే ప్రమాదముంది. ఆకుపచ్చ కాపర్ సల్ఫేట్ ద్వారా కళ్ల దురద రావచ్చు, తాత్కాలింగా చూపుపోవచ్చు. సిల్వర్ అల్యూమినియం బ్రోమైడ్‌తో క్యాన్సర్‌కు దారితీసే లక్షణం చోటు చేసుకుంటాయి. నీలం పర్షియన్ బ్లూతో చర్మసంబంధ వ్యాధి, ఎరుపు మెర్క్యురీ సల్ఫేట్‌తో చర్మక్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.



సహజ రంగుల తయారీకి ఉపయోగించే మోదుగు పూలు (ఫైల్)

సహజరంగు తయారీ

మోదుగుపువ్వు ప్రస్తుత వేసవి కాలంలో చాలా ప్రాంతాల్లో లభ్యమవుతుంది. దీనిని వేడినీళ్లలో ఉడికిస్తే ఎరుపురంగు వస్తుంది. దీనిని హోళీ రంగుగా ఉపయోగించవచ్చు. దీంతో ఏ విధమైన ఇబ్బందీ ఉండదు. వావిలాకు, జామాయిల్ ఆకులను ఉడికిస్తే ఎరుపు, పసుపు రంగులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యానికి కూడా మంచివి. బీట్‌రూట్‌ను ముక్కలుగా తరిగి నీళ్లలో వేస్తే ఎరుపు రంగు నీరు లభ్యమవుతుంది. గులాబీ రేకులు నానబెట్టి కూడా రంగులు పొందవచ్చు.





వరంగల్ నగరంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న రంగులు చల్లుకునే బొమ్మ పైపులు, రంగులు

ఓటింగ్ శాతం పెంపునకు కృషి

వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

(వరంగల్ - ఆంధ్రజ్యోతి ప్రతినిధి)



ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు ఏర్పాట్లు చేస్తున్నామని, ఫలితంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య స్పష్టంచేశారు. ఇక ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు చేసేందుకు, ఓటరుకు సహాయంగా ఉండేందుకు ప్రత్యేకంగా యాప్‌లను ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చిందని, అలాగే 24గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్‌రూమ్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు యంత్రాంగం అనుసరిస్తున్న ప్రణాళి గురించి ఆమె శనివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి: వరంగల్ లోక్‌సభ ఎన్నికల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

కలెక్టర్ : మే 13న జరిగే పోలింగ్ నిర్వహణతో పాటు ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాం. వరంగల్ లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి, పరకాల, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిసి మొత్తం 18,16,500మంది ఓటర్లు ఉండగా, 1,899 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాం. వీటిలో 419 సమస్యాత్మక కేంద్రాలున్నట్లు గుర్తించాం. ఎన్నికల నిర్వహణ కోసం 10వేల మంది సిబ్బందిని సిద్ధం చేస్తున్నాం. 130శాతం ఈవీఎంలు, వీవీప్యాట్లు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే అన్ని ఈవీఎంల పనితీరును పరిశీలించాం. ఎక్కడా ఈవీఎంలు మొరాయించకుండా చర్యలు చేపట్టాం. పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఓటింగ్ శాతం పెంపుదలకు తీసుకుంటున్న చర్యలు గురించి?

కలెక్టర్ : ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నాం. గత లోక్‌సభ ఎన్నికల్లో 63.7శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి ఆ పోలింగ్‌శాతాన్ని పెంచడంపైనే దృష్టి పెట్టాం. ఇప్పటికే పలు రూపాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు సంకల్ప్ పత్రాలు అందిస్తున్నాం. 340క్యాంపస్ అంబాసిడర్లు, ఓటర్ అవేర్నెస్ ఫోరంలను ఏర్పాటు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల కంటే వరంగల్ మహానగరంలో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. కానీ ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాం. మెప్మా సహకారంతో మహిళాసంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాం. ఓటర్లు పోలింగ్‌కు వచ్చేలా అవగాహణ కల్పిస్తున్నాం. అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలోనే 10 నక్సల్స్ సమస్యాత్మక కేంద్రాలు, నాలుగు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిపించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : ఎన్నికల ఫిర్యాదులు, సహాయానికి సంబంధించి..?

కలెక్టర్ : ఓటర్లకు 24గంటలపాటు అందుబాటులో ఉండేలా వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగామ జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశాం. టోల్ ఫ్రీ నెంబరు 1950కి కాల్‌చేసి కూడా ఫిర్యాదులు చేయవచ్చు, సహాయం కూడా పొందవచ్చు. అలాగే సి-విజిల్ యాప్ ద్వారా కూడా ఎన్నికల సంబంధించిన ఫిర్యాదులు చేయొచ్చు. ఈ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నాం. అలాగే రాజకీయ పార్టీల కోసం సువిధ యాప్ అందుబాటులో ఉంది. ఈ యాప్ ద్వారా ఎన్నికల ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధించి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అలాగే ఓటర్ల కోసం ఓటరు హెల్ప్ లైన్ యాప్ కూడా అందుబాటులో ఉంది.

ఆంధ్రజ్యోతి : ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీ అమలుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

కలెక్టర్ : వరంగల్ లోక్‌సభ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నాం. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలైన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీతోపాటు అకౌంట్స్ టీమ్స్, సెక్టార్ ఆఫీసర్ల నియామకం చేశాం. అలాగే పోలీసుశాఖతో కలిసి కీలకమైన ప్రాంతాల్లో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఎన్నికల నియమావళిపై ఇప్పటికే రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించాం. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్స్, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఫ్లాగ్స్ తొలిగిస్తున్నాం. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఎంసీసీ, సర్వేలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, ఎంసీఎంసీ కమిటీలను ఏర్పాటు చేశాం. ప్రతీ ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియామవళిని పాటించాలి.

ఆంధ్రజ్యోతి : ఓటరు నమోదుకు ఇంకా సమయం ఉందా..?

కలెక్టర్ : అవును ఇంకా సమయం ఉంది. ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదవ్వొచ్చు. గతంలో జనవరి 1వ తేదీ వరకు 18ఏళ్లు నిండిన వారికే అవకాశం ఉంది. కానీ ఈసారి ఏప్రిల్ 1వ తేదీ వరకు 18ఏళ్లు నిండిన వారు అర్హులవుతారని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏప్రిల్ 15 వరకు కొత్త ఓటరు నమోదుకు గడువున్న నేపథ్యంలో అవకాశాన్ని వినియోగించుకోవాలి. కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి కూడా ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నాం. అలాగే ఫాం- 18 ద్వారా చేర్పులు, మార్పులు చేసుకునే వారికి మార్చి 25వ తేదీ వరకు గడువుంది.

ఎంహెచ్ నగర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు

దాడి చేసిన పోలీసులు.. డాక్టర్, నర్సుపై కేసు

మొబైల్ స్కానింగ్ మిషన్ స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న స్కానింగ్ మిషన్

వరంగల్ మెడికల్, మార్చి 23: వరంగల్ దేశాయిపేట ఎంహెచ్ నగర్‌లో ఓ స్కానింగ్ సెంటర్‌పై పోలీసులు దాడి చేసినట్లు తెలిసింది. ఈ సెంటర్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు అందిన పక్కా సమాచారం అందింది. దీంతో శనివారం ఓ మహిళా కానిస్టేబుల్‌తో పాటు మరో కానిస్టేబుల్ మఫ్టీలో వెళ్లినట్లు సమాచారం. మొత్తం స్కానింగ్ సెంటర్‌లో ఆ సమయంలో ముగ్గురు గర్భిణులు ఉన్నట్లు తెలిసింది. అనంతరం అక్కడ గర్భ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు నిర్ధారణకు వచ్చాక మఫ్టీలో ఉన్న పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు రంగ ప్రవేశం చేసి మొబైల్ స్కానింగ్ మిషన్ స్వాధీనం చేసుకోవడంతోపాటు వైద్యురాలు, నర్సును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈలోగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి సమాచారం చేరవేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు ధ్రువీకరించేందుకు డిప్యూటీ డీఎంహెచ్ఓతో కూడిన ఒక బృందాన్ని అక్కడికి పంపారు. ఈ బృందం కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరిపినట్లు ధ్రువీకరించారని విశ్వసనీయ సమాచారం. కాగా, ఈ స్కానింగ్ సెంటర్‌పై డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాలరావు ఇంతేజార్ గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వైద్యురాలు డాక్టర్ సబిత, నర్సు మాధవిపై కేసు నమోదు చేసినట్లు ఇంతేజార్‌గంజ్ పోలీసులు తెలిపారు.

శ్యామలచంద్రకు డాక్టరేట్

కేయూ క్యాంపస్, మార్చి 23: ఉస్మానియా యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం పరిశోధకురాలు రొక్కల శ్యామలచంద్రకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు శ్యామల చంద్రకు డాక్టరేట్‌ను ప్రకటించినట్లు శనివారం ఓయూ పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. 'ఆ కంప్రెహిన్సివ్ స్టడీ ఆన్‌ద సింథసిస్ ఆఫ్ గమ్ కారయ బయో కంపోసిట్ సిల్వర్ నానోపార్టీకలస్ అండ్ ఇట్స్ బయోలాజికల్ అపికేషన్స్' అనే అంశంపై ఓయూ బయో కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ కరుణ. రూపుల పర్యవేక్షణలో శ్యామల చంద్ర డాక్టరేట్ పూర్తిచేశారు. డాక్టరేట్ పొందిన శ్యామల చంద్రను పలువురు అభినందించారు.

శ్యామలచంద్రకు డాక్టరేట్

కేయూ క్యాంపస్, మార్చి 23: ఉస్మానియా యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం పరిశోధకురాలు రొక్కల శ్యామలచంద్రకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు శ్యామల చంద్రకు డాక్టరేట్‌ను ప్రకటించినట్లు శనివారం ఓయూ పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. 'ఆ కంప్రెహిన్సివ్ స్టడీ ఆన్‌ద సింథసిస్ ఆఫ్ గమ్ కారయ బయో కంపోసిట్ సిల్వర్ నానోపార్టీకలస్ అండ్ ఇట్స్ బయోలాజికల్ అపికేషన్స్' అనే అంశంపై ఓయూ బయో కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ కరుణ. రూపుల పర్యవేక్షణలో

ఐనవోలులో పోలీస్ బలగాల కవాతు

ఐనవోలు, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఐనవోలులో శనివారం పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఐనవోలు ఎస్సై అనిల్‌కుమార్‌ల నేతృత్వంలో సీఆర్పీఎఫ్ బలగాలు అంబేడ్కర్ సెంటర్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ చేశాయి. ప్రజలు ప్రశాంత వాతవరణంలో తమకు నచ్చిన వారికి తమ ఓటు హక్కును వినియోగించుకోవడంమే లక్ష్యంగా పోలీస్ బలగాలు శాంతిభద్రతల పర్యవేక్షణ చేపడుతాయని సీఐ,ఎస్సైలు పెర్కోన్నారు. ఓటర్లు ప్రలోబాలకు గురికాకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.



ఐనవోలులో కవాతు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ బలగాలు

శ్వేతార్కలో శనిత్రయోదశి పూజలు

కాజీపేట, మార్చి 23 : కాజీపేట విష్ణుపురి శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు నిర్వహించారు. దేవాలయంలో కొలువై ఉన్న కాకి వాహన జేష్ట సమేత శనీశ్వరస్వామి మూలమూర్తికి పంచామృతాలు, విశేష తైలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేవాలయం దైవిక నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, అయినవోలు సాయిక్రిష్ణ శర్మలు భక్తులచే యంత్ర ప్రతిమలు తయారు చేయించి దానిపై తైలాభిషేకం, విశేష అర్చనలు అష్టోత్తర శతనామార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్ ఐనవోలు వేంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ఆలయంలో స్వామికిప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

లోక్‌సభ టికెట్ మాదిగలకు ఇవ్వాలి

ధర్మసాగర్, మార్చి 23: వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ టికెట్ మాదిగలకు ఇవ్వాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉపేందర్ మాదిగ ప్రకటనలో శనివారం తెలిపారు. తెలంగాణ సాధన బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన పిడమర్తి రవికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు మాదిగలకు అండగా ఉంటామని చెప్పి మోసం చేశారని ఆయన విమర్శించారు. నాగర్ కర్నూల్, పెద్దపల్లి లోక్‌సభ టికెట్లు మాలలకు కేటాయించినందున వరంగల్ టికెట్ మాదిగ అభ్యర్థికి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే టికెట్ పిడమర్తి రవికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

గోవిందా.. గోవిందా..

రేపటి నుంచి ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి జాతర

ఐదురోజుల పాటు జరగనున్న బ్రహ్మోత్సవాలు

హసన్‌పర్తి, మార్చి 23: ఎర్రగట్టు శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. హనుమకొండ - కరీంనగర్ జాతీయ రహదారి పక్కన గల ఎర్రగట్టు జాతర ఐదు రోజుల పాటు కన్నుల పండువగా జరుగనుంది. ఈ బ్రహ్మోత్సవాలకు హసన్‌పర్తి మండలం చుట్టు పక్కల గ్రామాల నుంచేగాక హైదరాబాద్, కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి భక్తులు తండోపతండాలు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఈ ఉత్సవాలు ప్రతీ సంవత్సరం పాల్గుణ మాసంలో హోలీ రోజున ప్రారంభమవుతాయి. ఐదురోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. మూడు వేల ఏళ్ల నుంచి ప్రతీ ఏటా ఈ జాతర వైభవంగా జరుగుతూ వస్తున్నట్లు చరిత్ర చెబుతోంది. జాతర ప్రాంతంలో జంబాల గుడి, శివాలయం, హనుమాన్ దేవాలయాలు ఉన్నాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ జాతర కమిటీ భారీ ఏర్పాట్లను చేసింది.

ఉమ్మడి జాతర

ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి వెలసిన గుడి హసన్‌పర్తి పరిధిలో ఉంది. జాతర జరుగు ప్రాంతం భీమారం పరిధిలో ఉంది. కనుక ఇరుగ్రామాల ప్రజలు కలిసి ఉమ్మడి జాతరగా నిర్వహిస్తారు. హసన్‌పర్తి వేంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి వేంకటేశ్వరస్వామిని, భీమారం నుంచి అలివేలు మంగమ్మను రథాలపై ఊరేగింపుతో, మేళతాళాలు, బాజా భజంత్రీలతో తీసుకవస్తారు. ఇరు గ్రామాల నుంచి వచ్చిన దేవతలను ఎర్రగట్టుగుట్ట దేవాలయంలో ప్రతిష్ఠించడంతో జాతర ప్రారంభమవుతుంది.

జాతర కమిటీ లేనట్టేనా..?

ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (ఎర్రగట్టు జాతర)కు ఇప్పటివరకు పూర్తిస్థాయి కమిటీ నియామకం జరుగలేదు. గతంలో భీమారానికి చెందిన వారు ఒకరు చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ సారి హసన్‌పర్తికి చెందిన వారు చైర్మన్‌గా నియామకం జరగాలి. అయితే చైర్మన్, ధర్మకర్తల కోసం ఏ ఒక్కరూ కూడా దేవాదాయ శాఖకు దరఖాస్తు చేసుకోలేదు. హసన్‌పర్తిలోని కాంగ్రెస్ నేతల మధ్య ఆధిపత్య పోరుతో సమయం కాస్త దాటిపోయింది. దేవాదాయ శాఖ నోటిఫికేషన్ ఇచ్చిన 15 రోజుల లోపే కమిటీ కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఇచ్చిన గడువు కాస్త పూర్తయింది. తీరా కమిటీ నియామకం కోసం ఎమ్మెల్యే పంపిన ఫైల్ తిరస్కరణకు గురైంది. రెండేళ్ల పదవీకాలంతో నియమించే కమిటీకి సమయం లేకపోవడంతో దేవాదాయ శాఖ ఉత్సవ కమిటీని నియమించే అవకాశం ఉంది.



వేంకటేశ్వరస్వామి మూల విరాట్

కార్యక్రమాల వివరాలు..

25-03-2024 (సోమవారం) సాయంత్రం 5 గంటలకు హసన్‌పర్తి-భీమారం నుంచి స్వామివార్లను గుట్ట మీదికి తీసుకవస్తారు. రాత్రి 11.48 గంటలకు స్వామి వారి కల్యాణం జరుగును. పెద్ద చక్రముల బండ్లు తిరుగును.

26-03-2024 (మంగళవారం) సాయంత్రం 4.30 గంటలకు చిన్న చక్రముల బండ్లు తిరుగును.

27-03-2024 (బుధవారం) విశేషపూజ, కుంకుమార్చనలు, హారతి, ప్రసాద వినియోగములు జరుగును.

28-03-2024 (గురువారం) క్షీరాభిషేకం, అర్చనలు నిర్వహించబడును.

29-03-2024 (శుక్రవారం) సాయంత్రం 6 గంటలకు స్వామి వార్లు భీమారం- హసన్‌పర్తి ఆలయాలకు రానున్నారు.

జాతరకు అన్ని ఏర్పాట్లు..

ఐదు రోజుల పాటు జరిగే ఎర్రగట్టు శ్రీవేంకటేశ్వరస్వామి జాతరకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కిషన్‌రావు తెలిపారు. గుట్టపైకి ఎక్కే భక్తుల కోసం మెట్ల వెంబడి ఎండ నుంచి తట్టుకోవడానికి రేకులను, దారిపొడవునా లైట్లను ఏర్పాటు చేశాం. ఆరోగ్య పరిరక్షణ కోసం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈసారి ఐదు లక్షల వరకు భక్తులు దర్శించుకుంటారని అంచనా. భక్తుల సౌకర్యార్థం సాధారణ దర్శనంతోపాటు ప్రత్యేక దర్శనం కోసం రూ.50, రూ.100ల కౌంటర్లను ఏర్పాటు చేశాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కేయూసీ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.

-పి.కిషన్‌రావు, దేవస్థానం ఈవో

స్వాతంత్ర్య విప్లవవీరులకు ఘననివాళులు

కేయూ క్యాంపస్, మార్చి 23: కేయూ ప్రధాన గ్రంథాలయం ఎదుట భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహరావు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తున్న ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాలను యువత, విద్యార్థిలోకం ఏకతాటిపైకి వచ్చి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత స్వేచ్ఛ, సమానత్వ సమాజ స్థాపన కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ అధ్యక్షుడు అశోక్‌కుమార్, రమేశ్‌కుమార్ రాథోడ్, ప్రశాంత్, కల్యాణ్, మంగీలాల్, మౌనిక, శిరీష, సురేశ్‌రాథోడ్, కల్యాణి, సంగీత, అనూష, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

● వరంగల్ కార్పొరేషన్: హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో భగత్‌సింగ్ రాజ్ గురూ, సుఖదేవ్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా నాయకులు హాజరై భగత్‌సింగ్, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు దొగ్గెల తిరుపతి, నోముల కిశోర్, మంద సుచందర్, కరుణాకర్, అనీల్, రాజేశ్, కుమార్, మహేశ్‌లు పాల్గొన్నారు.

● వరంగల్ ఎడ్యుకేషన్: దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుర్గం సారయ్య అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బాషబోయిన వేణురాజ్, నాయకులు విష్ణువర్ధన్, నాగచైతన్య, బన్నీ, చందు, సిద్ధార్థ, హర్షవర్ధన్, రాజ్‌కుమార్, బంటి, జశ్వంత్‌రెడ్డి, స్వస్థిక్, మహేష్, మణితేజ తదితరులు పాల్గొన్నారు.

● న్యూశాయంపేట: భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత రాజకీయాల్లోకి రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాలసముద్రంలోని ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు, ఆశ్రమ పాఠశాలలోని బాలికలు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

● జూలైవాడ: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం 49వ డివిజన్‌లోని ప్రగతి నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్, శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, రచపుడి యువన్, పల్లపు చామంతి, పండగ శివణి, పాశం శ్రావణి, అల్లం శివ, అనూష తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండలో రక్తదానం చేస్తున్న యువకులు

● కాళోజీ జంక్షన్ : షాహిద్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా యువనేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీలో తలసేమియా రోగులను కాపడడం కోసం రక్తదాన శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహానాయకుల దేశ భక్తిని, సామాజిక స్పృహను నేటి యువతలో నింపడానికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంపై నేతాజీ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, పోలీసు కానిస్టేబుల్ కన్నె రాజును ఆర్గనైజర్ శివకుమార్‌ను శాలువా, మెమొంటోలతో పాలకవర్గ సభ్యులు సన్మానించారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. తలసేమియా రోగులకు నిల్వ ఉంచిన రక్తం పనిచేయదని తాజాగా సేకరించిన రక్తాన్ని ఎక్కించవలసి ఉంటుందని, రోగులను రక్షించడానికి రక్తదానం చేయడానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, కమలాకర్, సుమన్, డాక్టర్ మహ్మద్ మసూద్ పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

హక్కుల కోసం మాదిగ సమాజం ఉద్యమించాలి

వడ్డెపల్లి, మార్చి 23: హక్కుల కోసం మాదిగ సమాజం ఉద్యమించాలని మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ వడ్డెపల్లిలోని మాదిగ హక్కుల దండోరా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను పేద దళితులకు పంపిణీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గత ప్రభుత్వం స్వాధీన పర్చుకున్న దళితుల అసైన్డ్ భూములను తిరిగి వారికే అప్పగించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మాదిగ హక్కుల దండోరా హనుమకొండ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన బొచ్చు రాజ్‌కుమార్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఎంహెచ్‌డీ 58వ డివిజన్ అధ్యక్షుడిగా ఒస్కుల అనిల్, హనుమకొండ మండల అధ్యక్షుడిగా నల్ల విజయ్‌పాల్, మండల ప్రధాన కార్యదర్శిగా బొచ్చు హరీష్‌లను నియమించారు.ఈ సమావేశంలో బి.రాము, ఇల్లందుల నరేష్, పసునూరి నవీన్, బి. సరోజన, నల్ల సర్వరాజ్, పసునూరి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ష్.. గప్ చుప్..

నిశబ్దంగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయం

రిజిస్ట్రార్ తస్లీమా అరెస్టుతో శాఖలో ప్రకంపనలు

రాంనగర్, మార్చి 23: మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతో శాఖలో ప్రకంపనలు రేగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఓ సబ్ రిజిస్ట్రార్ స్థాయి అధికారి ఏసీబీకి పట్టుబడిన దాఖలాలు లేవు. తస్లీమా పట్టుబడటం శాఖ అధికారుల్లో అలజడి మొదలైంది. గత నెలాఖరున హనుమకొండలోని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయ ఉద్యోగిపై ఏసీబీ స్కెచ్ వేసినప్పటికీ తప్పించుకున్న విషయం తెలిసిందే. ఆ ఉద్యోగి శాఖాపరంగా చేసిన విచారణలో సస్పెండ్ అయ్యాడు.

గప్ చుప్‌గా రిజిస్ట్రేషన్ కార్యాలయం

తస్లీమా అరెస్టుతో శనివారం హనుమకొండ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం గప్ చుప్‌గా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. భయం భయంగా విధులు నిర్వహించినట్లు కనిపించింది. తలుపులు మూసేసి క్రయవిక్రయదారులను మాత్రమే లోనికి అనుమతించారు. గందరగోళంగా ఉండే కార్యాలయం క్రమపద్ధతిలో కనిపించింది. మధ్యవర్తుల జాడే కనిపించలేదు. ఇతరత్రా లావాదేవీలను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్లు కనిపించింది. ఇదిలా వుండగా, డీఐజీ సుభాషిణిని జిల్లా రిజిస్ట్రార్ రవి కలిసి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఘటనపై చర్చించినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు తస్లీమా రిమాండ్ రిపోర్టును జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులకు అందించారు. రిమాండ్ రిపోర్టు ఆధారంగా తస్లీమాను సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారిక సమాచారం. ఈ ఉత్తర్వులు ఆదివారం వెలువడే అవకాశం ఉంది.



హనుమకొండ కార్యాలయంలో క్రయవిక్రయదారులు

'స్వచ్ఛ' ఆటోలకు ఇంధనం కరువు

తక్కువ నింపుతున్నారని డ్రైవర్ల ఆందోళన

వరంగల్ కార్పొరేషన్, మార్చి 23: స్వచ్ఛ (చెత్త) ఆటోలకు సరిగా డీజిల్ పోయడం లేదు. దీంతో డ్రైవర్లు సొంత డబ్బులు చెల్లించి చెత్తను తరలిస్తున్నారు. ఈ మేరకు శనివారం వారి వాహనాలకు డీజిల్ నింపే సిబ్బంది నిరాకరించడంతో ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రేటర్ వరంగల్ పరిధిలో 66 డివిజన్‌లలో ఇంటింటి చెత్తను సేకరించేందుకు 165 ప్రైవేటు స్వచ్ఛ ఆటోలు ఉండగా, 206 ప్రభుత్వ స్వచ్ఛ ఆటోలు ఉన్నాయి. వీటికి ట్రిప్పుల ఆధారంగా డీజిల్ అందిస్తారు. ఉదయం 4 గంటలకు వరంగల్ సెంట్రల్ జైలు పెట్రోల్‌బంకు వద్దకు చేరుకుని వరుస క్రమంలో 3గంటల పాటు నిలబడి డీజిల్ నింపుకుని కాలనీలలో పర్యటిస్తూ చెత్తను సేకరిస్తారు. అయితే వీరికి వారానికి 20 లీటర్ల డీజిల్ అందించాలి. కానీ బల్దియా సిబ్బంది తక్కువ డీజిల్ పోయడంతో సరిపోవడం లేదు. దీంతో వారే అదనపు ఇంధనం పోసుకోవాల్సిన పరిస్థితి ఉందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా డీజిల్ నింపే ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తక్కువ పోయించి ఎక్కువ లెక్కలు చూపిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.

వారానికి 20లీటర్ల డీజిల్ నింపాల్సి ఉండగా, కోటా ముగిసిందని 3 లీటర్ల కంటే ఎక్కువ పోసేది లేదని శనివారం సిబ్బంది మొండికేశారు. ఇదేమిటని ప్రశ్నించడంతో ఉన్నతాధికారుల ఆదేశాలలో ఇలా చేస్తున్నామని బదులిచ్చారు. ఇరువర్గాల మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. దీంతో చేసేదేమీ లేక డ్రైవర్లు వారి డబ్బులతో డీజిల్ నింపుకుని మరో 3లీటర్లు పోసుకుని కాలనీలకు చేరుకుని చెత్త సేకరించారు. డీజిల్ సమస్యపై అధికారులు స్పందించాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు.

సీపీఐ నాయకులపై ఫిర్యాదు

హనుమకొండ టౌన్, మార్చి 23: తమ స్థలంలో గుడిసెలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించినందుకు సీపీఐ పార్టీ ప్రతినిధులైన కంద నర్సయ్య, బూస రవీందర్‌లు తమపై దాడి చేయించారని మండిబజార్‌కు చెందిన దళిత కుటుంబాలు ఆవేదనం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సీపీఐ నాయకులపై హనుమకొండ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి కథనం ప్రకారం..

వరంగల్ మట్టెవాడ శివారైన నిమ్మాయి చెరువు వద్ద 40 ఏళ్ల కిందట మండిబజార్‌కు చెందిన దళిత కుటుంబాలకు ప్రభుత్వం సర్వే నెంబర్ 120, 121లో 2ఎకరాల భూమిని కేటాయించారు. దానిలో వారు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆ స్థలంలో సీపీఐ నాయకులు గుడిసెలు వేసుకుంటూ వస్తున్నారని, అడిగితే దళిత కుటుంబాలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో ఈనెల 19న 'ఈ స్థలంలోకి ఎవరూ రావొద్దు..' అని బోర్డు ఏర్పాటు చేయగా తొలగించారన్నారు. ఈ విషయంపై పార్టీ నేతలు నర్సయ్య, రవీందర్‌ను ప్రశ్నించగా గుడిసెవాసులతో దాడిచేయించారన్నారు. ఈ ఘటనలో జన్ను దివ్యలక్ష్మికి చేయి విరిగిందన్నారు. కాగా, తమపై దాడికి ప్రేరేపించిన రవీందర్, నర్సయ్యపై హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు జన్ను మహేందర్, అనిల్‌కుమార్, స్కైలాబ్, కిషోర్, యశ్వంత్, శోభ, సదానందం తెలిపారు.

చెక్ పోస్టును తనిఖీ చేసిన సీపీ



చెక్ పోస్టు వద్ద అధికారులతో మాట్లాడుతున్న సీపీ

వరంగల్ క్రైం, మార్చి 23: రాయపర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిష్టాపురం చెక్‌పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసిన కమిషనర్ పోలీసుల తనిఖీ తీరును పరిశీలించారు. చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బాడ్మింటన్‌లో పథకం సాధించిన ఏసీపీ

16వ ఆలిండియా పోలీస్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్‌రెడ్డి కాంస్య పథకాన్ని సాధించారు. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసీపీని అభినందించారు. ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో ఆలిండియా పోలీస్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ జాతీయస్థాయి పోటీల్లో 55 యేళ్ల విభాగంలో బాడ్మింటన్ డబుల్స్‌లో అదనపు ఎస్పీ వెంకట్రావ్‌తో కలిసి పాల్గొన్న జితేందర్‌రెడ్డి కాంస్య పథకాన్ని సాధించారు. గతంలో పలు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న జితేందర్‌రెడ్డి పథకాలు సాధించారు. కాగా, ఏసీపీ జితేందర్‌రెడ్డి శనివారం సీపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డిని సీపీ అభినందించారు.

ఘనంగా ఆద్య స్కూల్ డే వేడుకలు

న్యూశాయంపేట, మార్చి 23: హనుమకొండ హంటర్ రోడ్ విష్ణుప్రియ కాలనీలోని ఆద్య స్కూల్ డే వేడుకలు శనివారం రాత్రి దీపాభవన్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా సీతక్క ఫౌండేషన్ ఎం.డీ., యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ధనసరి సూర్య కుసుమాంజలి హాజరై స్కూల్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆద్య స్కూల్ చైర్మన్ బొంపెల్లి దేవేందర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు అందిస్తూ విద్యాబోధన చేస్తున్నామన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ బొంపెల్లి సుజాతరావు మాట్లాడుతూ.. మా స్కూల్‌లో నాణ్యమైన అధ్యాపకులతో విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు చేసిన నృత్యాలు ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న చిన్నారి విద్యార్థులు

'పది' గణితం ప్రశాంతం

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 23: పదో తరగతి గణితం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. శనివారం జరిగిన పరీక్షలో వరంగల్ జిల్లాలో 99.86శాతం మంది విద్యార్థులు హాజరు కాగా, హనుమకొండ జిల్లాలో 99.88 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. వరంగల్ జిల్లాలో 9,455 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 9,442 మంది హాజరుకాగా 13 మంది గైర్హాజరయ్యారు. ఇక హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 12,032 మంది హాజరు కావాల్సి ఉండగా, 12,018 మంది హాజరుకాగా 14 మంది గైర్హాజరయ్యారు. వరంగల్ జిల్లాలోని వరంగల్ పట్టణంలోని కాశీబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల, ఎల్బీనగర్‌లోని లెర్నర్స్‌ల్యాండ్ స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును ఆమె పరిశీలించారు. కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన వసతులను ఆమె నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా పరిధిలోని రెండు పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించగా, అదనపు కలెక్టర్ రెండు కేంద్రాన్ని సందర్శించగా, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై 11 కేంద్రాలను సందర్శించారు. ఇక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 24 పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు.

ఘనంగా ప్రపంచ ఎర్త్ ఆవర్ కార్యక్రమం

హనుమకొండ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో శనివారం రాత్రి ప్రపంచ ఎర్త్ అవర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రపంచ ఎర్త్ అవర్ సందర్భంగా వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్, ఓరుగల్లు వైల్డ్ సొసైటీ, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక, ప్రజ్వల్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకున్నది. ఉపన్యాస పోటీలు కూడా నిర్వహించారు. రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు ఒక గంట పాటు పబ్లిక్ గార్డెన్‌లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పర్యా వరణ ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుడబ్ల్యుఎఫ్ సంస్థ ప్రతినిధులు, వరంగల్ వైల్డ్ లైఫ్ సొసైటీ బాధ్యులు నాగే శ్వర్‌రావు, శ్యాంసుందర్, ఉపెఫ్ బాధ్యులు పురుషోత్తం, శ్రవణ్ కుమార్, రాజ్ కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల వెలుగుల్లో నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం

కారు ఢీకొని యువకుడికి గాయాలు

హనుమకొండ టౌన్, మార్చి 23: ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న యువకుడిని గుర్తు తెలియని కారు ఢీకొట్టిన సంఘటన శుక్రవారం సాయంత్రం కేయూ రోడ్డులోని రేడియా స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. కమలాపూర్ మండలం వంగపల్లికి చెందిన సూర్యప్రకాశ్ పెగడపల్లి డబ్బాల నుంచి కేయూ క్రాస్‌కు వస్తుండగా గుర్తుతెలియని కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో తలకు, చేతికి బలమైన గాయాలయ్యాయి. దీంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ గాయపడ్డ వ్యక్తి మృతి

హసన్‌పర్తి, మార్చి 23: బావుపేట క్రాస్ రోడ్డు వద్ద శక్రవారం సాయంత్రం బైక్‌ను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పత్తిపాక శ్రీధర్ (40)కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 ద్వారా చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ అదేరోజు రాత్రి 10.30 గంటలకు మృతి చెందాడు.

మృతుడికి భార్య, ఒక కూతురు, కొడుకు ఉన్నారు. మృతుడి తమ్ముడు పత్తిపాక శ్రీనాథ్ శనివారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారకుడైన హనుమకొండ కేఎల్ఎన్.రెడ్డి కాలనీకి చెందిన ఇషాంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్ తెలిపారు.

కేంద్రంలో బీజేపీ నిరంకుశ పాలన

వడ్డెపల్లి, మార్చి 23: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిరంకుశ పాలన చేస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. రాజ్యాంగబద్ధంగా స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈడీ, ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థలుగా బీజేపీ ప్రభుత్వం వాడుకుంటోందని విమర్శించారు. లిక్కర్ స్కామ్‌తో సంబంధం ఉందని ఢిల్లీ సీఎం క్రేజీవాల్‌ను, తెలంగాణ ఎమ్మెల్సీ కవితలను లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నేతలు ఎం. చుక్కయ్య, వాంకుడోత్ వీరన్న, రాగుల రమేష్, గొడుగు వెంకట్, దొగ్గెల తిరుపతి, కాడబోయిన లింగయ్య యాదవ్, ధరావత్ భానునాయక్, రాజు, జయశ్రీ, ఉమ, రమ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఔషధాలపై నిర్లక్ష్యం

వరంగల్ మెడికల్, మార్చి 23: తెలంగాణ రాష్ట్ర వైద్య సేవల మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (టీఎస్ఎంఎస్ఐడీసీ) కేంద్ర ఔషధ గిడ్డంగి వరంగల్ (సెంట్రల్ మెడికల్ స్టోర్ వరంగల్) నుంచి ఉత్తర తెలంగాణ ప్రభుత్వ ఆస్పత్రులకు మెడిసిన్ సంస్థలో కీలకపాత్ర వహిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎంజీఎం ఆస్పత్రి నుంచి ఏరియా ఆస్పత్రులకు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల వరకు ఇక్కడి నుంచే మందులు సరఫరా అవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నాణ్యమైన ఔషధాలు అందించడమే లక్ష్యంగా కోట్ల రూపాయల నిధులు కేటాయించి సరఫరా చేస్తే (టీఎస్ఎంఎస్ఐడీసీ) వరంగల్ కార్యాలయంలో వారం రోజుల నుంచి ఎలాంటి భద్రతా లేకుండా ఇలా దర్శనమిచ్చాయి. కోట్ల రూపాయల విలువజేసే ఔషధాలను దుర్వినియోగం అయ్యేలా నిర్లక్ష్యం వహించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



భద్రతా లేకుండా బయట ఉన్న మందులు

సహారా బాధితులకు న్యాయం చేయాలి..

వడ్డెపల్లి, మార్చి 23: సహారా బాధితులకు న్యాయం చేయాలని సహారా బాధితుల జేఏసీ కన్వీనర్ మార్త పూజిత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 2 లక్షలకు పైగా సహారా బాధితులు ఉన్నారని అన్నారు. వీరందరికి రావల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళాయాదవ్ మాట్లాడుతూ సహారా బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. సమావేశంలో డాక్టర్ పద్మజా రాణి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సండే సెలబ్రిటీ



ఖమ్మం నుంచి ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా 'మల్లేశం' ద్వారా టాలీవుడ్‌లో ప్రవేశించిన నటి **అనన్య నాగేళ్ల.** నాలుగేళ్లలో ఆమె చేసినవి కొన్ని సినిమాలే అయినా ప్రేక్షకులు తనను గుర్తించేలా చేసుకుంది. తాజాగా ఆమె నటించిన 'తంత్ర' విడుదలయింది. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో గత నాలుగేళ్లలో తాను నేర్చుకున్న పాఠాలను 'నవ్య'కు వివరించింది.

నేనే పెద్ద షోకిల్లా అనుకొనేదాన్ని..

మాది ఖమ్మం. మధ్యతరగతి కుటుంబం. బీటెక్ అయిన తర్వాత ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేసేదాన్ని. షార్ట్‌ఫిల్మ్‌లో యాక్ట్ చేసేదాన్ని. వాటిని చూసుకున్నప్పుడు- 'నేను కూడా నటించగలను' అనే ధైర్యం కలిగింది. దాంతో సినిమాల్లోకి వచ్చేశాను.. నాకు టాలీవుడ్ గురించి ఏమి తెలియదు. కేవలం సినిమాలను నమ్ముకొని వచ్చాను... అంతే!

● మధ్యతరగతి కుటుంబం కదా... ఇంట్లో వాళ్లు ఏమీ అనలేదా?

నేను వాళ్లకు చెబితే కదా! 'మల్లేశం' సమయంలో నాకు వేరే చోట పని ఉందని చెప్పి వెళ్లేదాన్ని. కంపెనీకి సెలవు పెట్టేదాన్ని. ఇలా కొద్దికాలం గడిచింది. సినిమా వచ్చిన తర్వాత తర్వాత అమ్మానాన్నలకు తెలిసింది. వాళ్లు విపరీతంగా కోప్పడ్డారు. ఆ సినిమా ఆడటంతో వాళ్లకు కూడా కొంత నమ్మకం కలిగింది.

● సినిమా ప్రపంచంలో స్థిరత్వం ఉండదు. దీన్ని ఎలా తట్టుకుంటారు?

కుదరదు. కొన్నిసార్లు చాలా ఉత్సాహంగా ఉంటుంది. కొన్నిసార్లు అస్సలు పనిలేకుండా నిరాశగా ఉంటుంది. ఈ సమయంలో అనేక అనుమానాలు వెంటాడుతూ ఉంటాయి. ఉదాహరణకు 'వకీల్‌సాబ్' తర్వాత కొంత గ్యాప్ వచ్చింది. 'నేను ఉద్యోగం మానేసి రావటం సరైన పనేనా' అనే అనుమానం కలిగింది.

● వీటి నుంచి ఎలా బయటపడ్డారు?

సినిమా తీసే ప్రక్రియ అర్థమయితే ఈ అనుమానాలన్నీ తీరిపోతాయి. ఇదంతా ఒక జర్నీలో భాగమని అర్థమవుతుంది. నేను ఇలాంటి పరిస్థితుల నుంచి బయటపడటానికి నాతో నేను మాట్లాడుకుంటూ ఉంటా. నా ఉద్దేశంలో- మనకు శక్తిని ఇచ్చేవి ఆలోచనలే! ఎంత బలహీనంగా ఉన్నా- ఒక పాజిటివ్ ఆలోచన వస్తే చాలు- బలం దానంతట అదే వస్తుంది. ఇది అంత సులభం కాదు. కానీ ఎప్పుడూ పాజిటివ్‌గా ఉండటానికి ప్రయత్నిస్తా! ఏడుపు మరో స్ట్రెస్ బస్టర్. ఒక్కసారి ఏడిస్తే- మనసు తేలికపడుతుంది. పాజిటివిటీ వచ్చేస్తుంది.

● ఈ జర్నీ ఎలా ఉంది?

చాలా బావుంది.ఉత్సాహంగా, ఉత్సుకతతో ముందుకు వెళ్తున్నా. అదే సమయంలో భయంగా కూడా అనిపిస్తూ ఉంటుంది. ఈ నాలుగేళ్లలో జయపజయాల కన్నా నా జర్నీ ముఖ్యమని తెలుసుకున్నా. సినిమాలు ఎలా తీస్తారో తెలిసింది. ఈ క్రాఫ్ట్ వెనుక ఉన్న విషయాలు తెలుస్తున్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా నన్ను నేను ఎలా ప్రజెంట్ చేసుకోవాలో కూడా తెలిసింది.

● ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి వచ్చే నటీనటులకు ఎదురయ్యే ప్రధాన సమస్య ఏమిటి?

సరైన రోల్‌ను పట్టుకోవటం చాలా ముఖ్యం. చాలా చోట్ల అవకాశాలు కనిపిస్తూ ఉంటాయి. కానీ 'మనం ఎంచుకొనేది సరైనదా? కాదా?' అనే విషయాన్ని తెలుసుకోవటంలోనే సగం జీవితం అయిపోతుంది. అంతేకాదు, పెద్ద పెద్ద అవకాశాలు వస్తాయని ఎదురుచూస్తూ కూర్చోకూడదు. మనకు దొరికిన పని చేయాలి. ఇండస్ట్రీలో 'వర్క్ ఎట్రాక్ట్స్ వర్క్' అనే సూత్రం పనిచేస్తూ ఉంటుంది. ఇలా పనిచేస్తూ పోతే ఎక్కడో ఒక చోట సక్సెస్ లభిస్తుంది. ఈ విషయంలో ఎవరికైనా ఎటువంటి షార్ట్‌కట్స్ ఉండవు. ఈ జర్నీలో సంతోషాలు, దుఃఖాలు... ఇలా రకరకాల భావోద్వేగాలుంటాయి. వీటన్నింటినీ దాటుకొనే వెళ్లాలి. అయితే ఈ జర్నీ అందరికీ ఒకే విధంగా ఉండదు. ఒక్కొక్కళ్లకు ఒకో విధంగా ఉంటుంది.

● మీ బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి?

అవును. చదువు, స్థిరమైన ఉద్యోగం గురించి ఆలోచించే ప్రపంచం నుంచి వచ్చినదాన్ని నేను. చదువుకొనేదాన్ని. ఉద్యోగం చేసేదాన్ని. ఇంట్లో పని... ఇలా ఒక్క నిమిషం కూడా ఖాళీ ఉండేది కాదు. కానీ సినిమాల్లో అలా

> ● ఒక అమ్మాయిగా చెబుతున్నా! అమ్మాయిల జీవితాలను ప్రతిబింబించే సినిమాలు వస్తే బావుంటుంది. చాలా సినిమాల్లో అమ్మాయిలు వస్తారు. హీరోలను ప్రేమిస్తారు. వారి జీవితంలో ఒక భాగమయిపోతారు. అంతకన్నా వారికి పెద్ద అస్థిత్వం ఉండదు. అమ్మాయిలకు కూడా ఒక జీవితం... వారికి కూడా భావోద్వేగాలు ఉంటాయనే విషయం చెప్పే కథలు బావుంటాయి"
>
> ● నా ఉద్దేశంలో నటన అందరికీ వస్తుంది. కానీ నటించటానికి కొంత తర్ఫీదు అవసరం. సమయం కూడా వెచ్చించాలి. ఆసక్తి కూడా ఉండాలి. ఇవి రెండు ఉంటే ఎవరైనా నటించవచ్చు.
>
> ● నా ఫేవరెట్ హీరోయిన్ ఆలియా భట్. సమంతా. వీరిద్దరి జర్నీ నాకు నచ్చుతుంది. ఇద్దరు కష్టపడి పైకి వచ్చినవాళ్లే!



● మీకు ఇప్పటి దాకా వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్?

'మల్లేశం' ప్రీమియర్ తర్వాత ఒకాయన వచ్చి "నువ్వు ఇంట్లో అమ్మాయిలా ఉన్నావు. సాఫ్ట్‌వేర్ నుంచి వచ్చావనుకోలేదు" అన్నారు. అది నాకు పెద్ద కాంప్లిమెంట్!

● మీరు పల్లెటూరి నేపథ్యం నుంచి వచ్చారు. ముంబయి హీరోయిన్లు, కాన్వెంట్లలో చదువుకొని వచ్చిన వారిని చూస్తే మొదట్లో ఎలా అనిపించేది?

మొదట్లో కొంత అభద్రతా భావం ఉండేది. 'నేను అందంగా లేనా? ఈ ఇండస్ట్రీకి సరిపోనా?' అనిపించేది. కానీ తర్వాత ఆ ఆలోచనలు తగ్గిపోయాయి. దానికి కారణం నేను చేసిన పాత్రలు కావచ్చు. కాలేజీలో ఉన్నప్పుడు- నేనే పెద్ద షోకిల్లానని అనుకొనేదాన్ని. ఇక్కడకు వచ్చిన తర్వాత అందంగా లేనా? అనే ఫీలింగ్ ఉండేది. కానీ దక్షిణాది పాత్రలకు- ఇక్కడ అమ్మాయిలే బావుంటారని, వారినే ప్రేక్షకులు ఆదరిస్తారని అర్థమయింది. దాంతో ఇప్పుడు నాకు ఎలాంటి అభద్రతా భావం లేదు.

● సీవీఎల్ఎన్ ప్రసాద్

మెయిన్‌స్ట్రీమ్ నటి కాదన్నా... పట్టించుకోను

ఆమె బాలీవుడ్‌లో చెలరేగుతున్న బెంగాల్ తుఫాన్. నటి, దర్శకురాలిగా ఆమె ఎప్పటికప్పుడు తన ప్రతిభ నిరూపించుకుంటూనే ఉంటుంది. ఆమె పేరు కొంకణా సేన్. ఇటీవలే 'కిల్లర్ సూప్' వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకులముందుకు వచ్చింది. కొంకణా సేన్ గురించి కొన్ని విశేషాలు.

ఇటీవల వచ్చిన 'కిల్లర్ సూప్' వెబ్‌సిరీస్‌లో కొంకణా సేన్ నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. కొంకణ పెద్దగా కలర్ ఉండదు. ఆమె ఇన్‌స్టాలాంటి వేదికలమీద పోజులేమీ కనిపించవు. చూడటానికి సాధారణంగా ఉంటుంది. అయితే ఆమెకు వచ్చిన పాత్రల్లో మాత్రం అసాధారణమైన నటన కనబరుస్తుంది. అందుకే ఆమె నటనకు ఫిదా అవ్వని ప్రేక్షకులుండరు.

అలా సినిమా ఇండస్ట్రీలోకి...

కొంకణా సేన్ బెంగాల్‌లో పుట్టి పెరిగింది. ఆమె తండ్రి ముకుల్ శర్మ రైటర్, జర్నలిస్ట్. తల్లి నటి, దర్శకురాలు... అపర్ణా సేన్. తాతయ్య చిదానంద రచయిత, ఫిల్మ్ క్రిటిక్. అలా క్రియేటివిటీ కుటుంబంలోంచి వచ్చిన కొంకణ.. నాలుగో తరగతి చదువుతున్నప్పుడే 'ఇందిర' అనే బెంగాలీ చిత్రంలో నటించింది. మ్యూజిక్ వినటం, పుస్తకాలు చదవటం, వరల్డ్ మూవీస్ చూడటం చిన్నప్పటి నుంచే ఆ నేచర్ అబ్బింది. పదిహేనేళ్ల వయసులో 'ఆమోదిని' అనే చిత్రంలో నటించింది. నటిగా తొలి చిత్రంలో నెగటివ్ షేడ్‌లో నటించింది. ఆమె నటిగా అందరికీ పరిచయమైంది మాత్రం 'మిస్టర్ అండ్ మిసెస్ అయ్యర్'తో. తన తల్లి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో తమిళ గృహిణిగా కొంకణా నటించింది. తొలి చిత్రానికే ఉత్తమ నటిగా జాతీయ అవార్డు దక్కించుంది. ఇప్పటి వరకూ ఫిల్మ్‌ఫేర్ ప్రచురించిన '80 ఐకానిక్ పర్ఫార్మెన్స్'లో ఈ సినిమాలో నటించిన పాత్ర ఒకటి.

బాలీవుడ్‌లో క్రేజ్...

జాతీయ అవార్డ్ వచ్చినా ఆమెను బాలీవుడ్‌లో ఎవరూ పట్టించుకోలేదు. 'పేజ్ 3', 'ఓంకార', 'లైఫ్ ఇన్ మెట్రో', 'ఫ్యాషన్'.. లాంటి చిత్రాల్లో నటనకు స్కోప్ ఉండే చిన్న పాత్రల్లో నటించింది. రణబీర్ కపూర్‌తో నటించిన 'వేకప్ సిద్'తో కమర్షియల్ హిట్ అందుకుంది. అయినా ఆమెకు సోలో హీరోయిన్ పాత్రలు రాలేదు. అందుకు బాధపడలేదు. తన ట్రాక్ ఏంటో ఆమెకు తెలుసు. అందుకే చాలా సందర్భాల్లో 'నటిగా నా స్థానం ఏంటో తెలుసు. నేనెప్పుడూ మెయిన్‌స్ట్రీమ్ హీరోయిన్ కాదు. ఎవరైనా కాదన్నా.. పెద్దగా పట్టించుకోను. ఇచ్చిన పాత్రకు న్యాయం చేయటమే నాకు ముఖ్యం' అన్నది.

> మా అమ్మ నాకు మంచి స్నేహితురాలు. తను కూడా చిన్న వయసులో కెరీర్‌లోకి వచ్చింది. ఇద్దరం కథల గురించి మాట్లాడతాం. జనరేషన్ గ్యాప్ ఎక్కువ ఉన్నా.. మా అమ్మ ఆలోచనాతీరు అద్భుతం.

దర్శకురాలిగా సక్సెస్...

తన తండ్రి ముకుల్ శర్మ రాసిన కథతో 'ఎ డెత్ ఇన్ ద గంజ్' చిత్రాన్ని తెరకెక్కించింది కొంకణ. ఈ చిత్రానికి 'బెస్ట్ డెబ్యూ డైరక్టర్' అవార్డు దక్కించుకుంది. 2000 నుంచి 2003 మధ్యలో వచ్చిన ముంబై డైరీస్' టెలివిజన్ సిరీస్‌లో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. గతేడాది 'లస్ట్ స్టోరీస్ 2' చిత్రాన్ని తెరకెక్కించింది. 'మా అమ్మ నాకు మంచి స్నేహితురాలు. తను కూడా చిన్న వయసులో కెరీర్‌లోకి వచ్చింది. ఇద్దరం కథల గురించి మాట్లాడతాం. జెనరేషన్ గ్యాప్ ఎక్కువ ఉన్నా.. మా అమ్మ ఆలోచనాతీరు అద్భుతం. మా నాన్న ఫెమినిస్ట్. ఆయనో థింకర్. క్రియేటివిటీ పేరెంట్స్ మధ్యన నేను ఇలా దర్శకురాలిని కావటం పెద్ద గొప్పేమీ కాదు' అంటుంది కొంకణ.

అదే నాకు సంతోషం...

కొంకణా తన భర్త నుంచి నాలుగేళ్ల క్రితం విడిపోయింది. తనకో కొడుకు ఉన్నాడు. 'సినిమాలపైనే ఆలోచన. నాకు ఉండే స్పేస్‌లో ఫిట్ అవ్వాలనుకుంటా. అంతేకానీ స్టార్స్‌తో నటించాలనుకోను' అంటుంది. ముందు నుంచి స్టయిల్‌గా కెమెరా ముందు ఫోజులు ఇవ్వటం ఆమెకు నచ్చని వ్యవహారం. 'మా అమ్మనే నా వ్యక్తిత్వాన్ని మార్చింది. నటిగా రాణిస్తున్నానంటే ఆ ఘనత అమ్మదే' అంటుంది కొంకణా.



నవ్య 'దృశ్యం పేజీ' లో ఆసక్తికర కథనాల కోసం... ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/5okMpcN లో చదవండి.

న్యూస్‌మేకర్

'కంటెంట్ ఉన్నోడికి కటౌట్ చాలు'...
పవన్‌కల్యాణ్ 'గబ్బర్‌సింగ్'లో బ్రహ్మానందం డైలాగ్. పక్కనున్న కటౌట్ అలాంటిదే.
ఫుడ్, ట్రావెల్ కంటెంట్‌లో ఈమెను కొట్టినవారు దేశంలోనే లేరు.
అందుకే ప్రధాని మోదీ నుంచి ఇటీవల 'బెస్ట్ ట్రావెల్ క్రియేటర్' అవార్డు అందుకుంది.
ఒక రిక్షా కార్మికుడి కూతురు... ఉన్నత చదువులు చదివి... దేశదేశాలు తిరుగుతూ...
భారతీయ సంస్కృతిని, వారసత్వాన్ని ఘనంగా ప్రపంచానికి పరిచయం చేస్తోంది.
'కర్లీ టేల్స్' యూట్యూబ్ చానల్ **కామియా జాని** కథ ఇది...

కంటెంట్‌తో ఫిదా చేస్తోంది

ఎన్నో ప్రత్యేకతలు...

చదువుతూనే ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా 2006లో కెరీర్ ప్రారంభించిన కామియా... ఆ తరువాత పలు ప్రముఖ టీవీ చానళ్లలో రిపోర్టర్‌గా, యాంకర్‌గా పని చేసింది. ఉద్యోగంలో భాగంగా విభిన్న రంగాలు, వ్యక్తులు, ప్రాంతాలకు సంబంధించి ఎన్నో పరిశోధనాత్మక కథనాలు రాసింది. కార్పొరేట్ లైఫ్‌స్టయిల్, ట్రావెలింగ్, పర్సనల్ ఫైనాన్స్, ఆరోగ్యం, ఫిట్‌నెస్... ఒకటని లేదు... ఏ విషయం అయినా అద్భుతమైన కంటెంట్ ఇవ్వడం ఆమె ప్రత్యేకత. ఈ అనుభవమే కామియాకు ఎన్నో అంశాలపై పట్టు రావడానికి కారణమైంది. సంకోచం లేకుండా ఎక్కడికైనా వెళ్లగలగడం, అనర్గళంగా, సూటిగా మాట్లాడగలగడం... ఇలా ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకుంది.



ఢిల్లీలోని భారత మండపం. సృజనకు రెక్కలు తొడిగినవారు... వినోదంతో విజ్ఞానాన్ని పంచేవారు... పర్యావరణ, సమాజ హితం కోసం తమ వంతు పాత్ర పోషిస్తున్నవారు... వివిధ రంగాల్లో రాణిస్తూ... సానుకూల మార్పు దిశగా చైతన్యం రగిలిస్తున్న ఇరవై మూడు మంది అక్కడ ఆశీనులయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ పేరు పేరునా వారిని పలుకరిస్తూ... భుజం తట్టారు. వారందరికీ 'నేషనల్ క్రియేటర్స్ అవార్డు'లు అందించి, అభినందించారు. ఆ ఇరవై మూడు మందిలో ఒకరే 32 ఏళ్ల కామియా జాని. 'బెస్ట్ ట్రావెల్ క్రియేటర్'గా అవార్డు అందుకున్న ఆమె... ఆ క్షణం ఎంతో భావోద్వేగానికి లోనైంది. తను ఎక్కడ మొదలైంది? ఎక్కడికి వచ్చి నిలబడింది! ఒక్కసారిగా తన గతం కళ్లముందు తిరిగింది ఆమెకు.

పేద కుటుంబం నుంచి..: ముంబయికి చెందిన కామియాకు మొదటి నుంచీ కొత్త ప్రదేశాల గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి. ఆమె తండ్రి మోహన్ రిక్షా కార్మికుడు. తల్లి పూనమ్ గృహిణి. కూతురు ఉత్సాహాన్ని గ్రహించిన ఆమె... ఉన్నంతలో ప్రోత్సహిస్తూ వచ్చారు. తల్లి ప్రోద్బలం, అండతోనే కామియా చదువుపై శ్రద్ధ పెట్టింది. పాఠశాల విద్యాభ్యాసం పూర్తయ్యాక 'ఆర్‌డీ నేషనల్ కాలేజీ'లో మాస్ మీడియా చదివింది. తరువాత 'జీజే అద్వానీ కాలేజీ'లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసింది. చదువుకొనే రోజుల్లో అవకాశం దొరికినప్పుడల్లా కొత్త ప్రాంతాలు చుట్టివచ్చేది. ఏదైనా ఊరుకు వెళితే అక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్ల గురించి తెలుసుకోవడం అలవాటుగా మారింది. రొటీన్‌కు భిన్నమైన జీవితాన్ని గడపాలనేది కామియా ఆకాంక్ష.

యూట్యూబ్ చానల్‌తో..: 2016లో కామియా జీవితం ఊహించని మలుపు తిరిగింది. ట్రావెలింగ్‌పై ఉన్న మక్కువతో 'కర్లీ టేల్స్' పేరిట యూట్యూబ్ చానల్ ప్రారంభించింది. ఫుడ్, ట్రావెలింగ్‌కు సంబంధించి వీడియోలు పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. అలా నెలలు తిరక్కుండా దానే చానల్ పాపులర్ అయిపోయింది. 30 లక్షల మంది ఈ చానల్‌ను సబ్‌స్క్రైబ్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 15 లక్షలమంది, ఫేస్‌బుక్‌లో 36 లక్షలమంది ఫాలో అవుతున్నారు. 2019లో 'ది మోస్ట్ ఇన్‌ఫ్లుయన్షియల్ కంటెంట్ మార్కెటింగ్ ప్రొఫెషనల్' అవార్డు గెలుచుకున్న కామియా... తన చానల్‌ను ఒక కంపెనీగా మార్చేసింది.

దానికి తనే చీఫ్ ఎడిటర్. సినీ, రాజకీయ, క్రీడారంగ ప్రముఖులు ఎందరితోనో కలిసి భోజనం చేసి, వారికి ఇష్టమైన రుచులను నెటిజనులకు పరిచయం చేసింది. అలాగే దేశంలోని ప్రముఖ దేవాలయాలను, అక్కడి ఆచారాలను చూపించింది. ఇప్పటికి 40 దేశాల్లో 123 నగరాలు చుట్టివచ్చిన ఆమె... 'మిగిలిన ప్రపంచాన్ని కూడా త్వరలోనే చూపిస్తా' అని తన అభిమానులకు చెబుతోంది.



అలనాటి కథ

గాంధీజీకి బట్టలు ఇద్దామా?

పూణే ఒకప్పుడు దేశంలోనే అందమైన నగరం. అందుకే అనేక రాజ కుటుంబాలు పూణేలోని కోరేగాం పార్క్ పక్కన నివాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. నా చిన్నతనంలో కొంతకాలం అక్కడే గడిచింది. ఆ సమయంలో గాంధీజీ పూణేకు వచ్చారు. ఆయనను కలవటం ఒక అద్భుత అనుభవం. నాటి సంఘటనలు ఇప్పటికీ నా కళ్ల



ముందు కదులుతున్నాయి.

పూణేలో కోరేగాంబన్ రోడ్డులో మా ప్యాలెస్ ఉండేది. పాలరాతి విగ్రహాలు.. ఫౌంటెన్స్.. ఏడు రోల్స్ రాయిస్ కార్లు.. వెండి, బంగారు పాత్రలు.. చుట్టూ అందమైన ఉద్యానవనాలతో చాలా ఆహ్లాదంగా ఉండేది. బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం జరుగుతున్న సమయంలో దేశవ్యాప్త పర్యటనలో భాగంగా గాంధీజీ పూణేకు వచ్చారు. అప్పటికి నేను చాలా చిన్న పిల్లని. నాన్న రాజా ధన్‌రాజ్‌గిర్ అప్పుడప్పుడు నన్ను కూడా తనతో తీసుకువెళ్తూ ఉండేవారు. అలా ఒక రోజు నేను, నాన్న గాంధీజీకి, ఆయన భార్య కస్తూరీబాకు స్వాగతం చెప్పటానికి పూణే రైల్వే స్టేషన్‌కు వెళ్లాం. స్టేషన్‌కు వేల మంది వచ్చారు. గాంధీజీని చూడటం నాకు అదే తొలి సారి. మూడో తరగతి కంపార్ట్‌మెంట్ నుంచి దిగి ఆయన బయటకు వస్తుంటే- ప్రజలను నియంత్రించటం కష్టమయిపోయింది. మమ్మల్ని కలిసిన తర్వాత గాంధీజీ ఊరేగింపుగా ఎరవాడ వైపు వెళ్లి, అక్కడ నిరాహారదీక్ష చేయటం మొదలుపెట్టారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి ఆఘాఖాన్ ప్యాలెస్‌లో నిర్బంధించారు. అక్కడ కూడా గాంధీజీ తన దీక్ష మానలేదు. దీనితో ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఈ వార్త తెలుసుకొని బి.సి.రాయ్, సరోజినీనాయుడు పూణేకు వచ్చారు. నాన్న వారికి మా ఇంట్లోనే వసతి ఏర్పాటు చేశారు. వారు ప్రతి రోజూ సాయంత్రం గాంధీజీని కలవటానికి ఆగాఖాన్ ప్యాలెస్‌కు వెళ్తూ ఉండేవారు. ఒక రోజు నేను, నాన్న కూడా వారితో వెళ్లాం. గాంధీజీని కలిశాం. చిన్న పిల్లను కావటంవల్ల నాకు గాంధీజీ పూర్తిగా బట్టలు ఎందుకు ధరించటం లేదో అర్థం కాలేదు. ప్యాలెస్‌కు తిరిగి వస్తున్న సమయంలో నాన్నతో "గాంధీజీకి బట్టలు ఇద్దమా? మనం బట్టలు ఇస్తే బావుంటుంది" అన్నా. నాన్నకు విపరీతమైన కోపం వచ్చింది. కారులో ఉన్న తన సెక్రటరీ వైపు తిరిగి... "ఇందిరకు మీరు మేనర్స్ నేర్పించాలి" అని తీవ్ర స్వరంతో అన్నారు. ఇంటికి వెళ్లిన తర్వాత- నాన్న సెక్రటరీ గాంధీజీ గురించి చెప్పారు. పోరుబందర్ దివాన్‌గా పనిచేశారని.. ఇంగ్లాండ్‌లో చదువుకున్నారని.. గొప్ప విద్యావేత్త అని తెలుసుకొని చాలా ఆశ్చర్యపోయా! ఆ తర్వాత గాంధీజీ గురించి మరిన్ని పుస్తకాలు చదివా! నాకు కూడా ఖద్దరు ధరించాలనిపించింది. చాలా కాలం ఖద్దరు ధరించేదాన్ని. ఆ సమయంలో నాన్న- ఆల్ ఇండియా కాంగ్రెస్‌లో చాలా చురుకుగా పాల్గొనేవారు. నేను కూడా ఆయనతో సమావేశాలకు వెళ్లేదాన్ని!



గాంధీజీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సమయంలో గాంధీజీకి నాన్న తోడుగా ఉండేవారు. 1929లో గాంధీజీ తొలిసారి హైదరాబాద్‌కు వచ్చినప్పుడు నాన్న రెండు వేల రూపాయలు విరాళం ఇచ్చారు. ఆయన పర్యటనకు తన రోల్స్ రాయిస్ వాహనం కూడా ఇచ్చారు. ఆ పర్యటనలో గాంధీజీ 12 వేల రూపాయల విరాళాలు సేకరించగలిగారు. రెండో సారి 1934లో గాంధీజీ హైదరాబాద్‌లో పర్యటించారు. నాన్న ఆయన పర్యటనకు కావాల్సిన కొన్ని ఏర్పాట్లను చేశారు. నాన్న రోల్స్ రాయిస్ కారును గాంధీజీ తన హైదరాబాద్ పర్యటనలో ఉపయోగించుకున్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌ను నిజాం పాలిస్తూ ఉండేవారు. ఆయనకు బ్రిటిష్‌వారికి మంచి స్నేహ సంబంధాలు ఉండేవి. దాంతో బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీ పర్యటనపై అనేక ఆంక్షలు విధించింది. నాన్న ఆ ఆంక్షలను పట్టించుకోకుండా గాంధీజీని తీసుకురావటానికి సరోజనినాయుడు, వామనరావుగార్లతో కలిపి నాంపల్లి రైల్వేస్టేషన్‌కు వెళ్లి స్వాగతం చెప్పారు. గాంధీజీ బస చేసిన ప్రాంతానికి వెళ్లి- నవాబ్ సాలార్‌జంగ్, మహరాజా కిషన్ ప్రసాద్‌లు వెళ్లి కలిసారు. ఆ రోజుల్లో అదొక సంచలనం. ఆ మర్నాడు వివేకవర్ధని మైదానంలో గాంధీజీ ప్రసంగం. ఆ సభకు కావాల్సిన ఏర్పాట్లన్నీ నాన్నే చేశారు. ఆ సభలో గాంధీజీ అంటరానితనం సమాజానికి ఎలాంటి హాని చేస్తుందో వివరించారు. హైదరాబాద్ ఈ విషయంలో ప్రగతి సాధించిందని.. ఇతర ప్రాంతాల్లో ఉన్న అంటరానితనం ఇక్కడ కనబడదని పేర్కొంటూ- నిజాంను మెచ్చుకున్నారు. ఈ వివరాలను అప్పటి పత్రికలన్నీ ప్రముఖంగా ప్రచురించాయి! ఇక్కడ చెప్పాల్సిన ఇంకో విషయం కూడా ఉంది. అది గోల్డెన్ త్రెష్‌హోల్డ్. దానిని నిర్మించింది మా పూర్వీకులే! సరోజిని దేవి దానిలో నివాసం ఉండేవారు. సరోజినీ నాయుడు కుమారుడు జయసూర్యను మా అమ్మ సోదరుడిగా భావించేది. ప్రతి ఏడాది రాఖీ కట్టేది. గాంధీజీకి హైదరాబాద్‌లో ఇష్టమైన ప్రదేశాల్లో గోల్డెన్ త్రెష్‌హోల్డ్ ఒకటి. అది ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండాలనేది నా ఉద్దేశం. అందుకే దానిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు విరాళంగా ఇచ్చా! ఒక సారి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్- ఒక నాటక ప్రదర్శనకు పిలిచారు. విరామంలో వీసీ నన్ను- గోల్డెన్ త్రెష్‌హోల్డ్ పునఃనిర్మాణం చేయాలి.. రెండు కోట్ల రూపాయల సాయం చేయగలరా? అని అడిగారు. నా దగ్గర అంత సొమ్ము లేదని చెప్పా. "ఇక్కడ ఒక హాల్ ఉంది. మీరు సాయం చేస్తే- దానిపైన మీ భర్త శేషేంద్రగారి పేరు మీద ఇంకో హాల్ నిర్మిస్తాం" అన్నారు. వెంటనే రెండు లక్షల రూపాయల విరాళం ఇచ్చా! హాలు పూర్తయిన తర్వాత శేషేంద్ర సన్మాన పత్రాలు, చిత్రాలు అక్కడ పెడతాం అని చెప్పారు. కానీ ఇప్పటికీ ఆ హామీ నెరవేరలేనేలేదు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని నేను ఇచ్చిన విరాళం- ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో లేదు!

● రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్

దిక్సూచి
DIKSUCHI

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపీఎస్‌సీహెచ్‌ఈ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీ పీజీ ఈసెట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనిని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ (ఎస్వీయూ) నిర్వహిస్తోంది. ఈ టెస్ట్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంటెక్/ఎంఫార్మసీ/ఫార్మాడీ (పీబీ)ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఏఐసీటీఈ గుర్తింపు పొందిన ఇంజనీరింగ్/ఫార్మసీ కాలేజీల్లో అడ్మిషన్స్ ఇస్తారు. సీట్ల భర్తీలో గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్న అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. తరవాతనే ఏపీపీజీఈసెట్ 2024 స్కోర్ సాధించిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏపీ పీజీ ఈసెట్

విభాగాలు: కెమికల్, అగ్రికల్చరల్, ఏరోనాటికల్, అప్లయిడ్ పెట్రోలియం, ఆర్కిటెక్చరల్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, బయో కెమికల్, బయోఇన్ఫర్మాటిక్స్, బయోటెక్నాలజీ, బయోమెడికల్, సివిల్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, సివిల్ ఎన్విరాన్‌మెంటల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్, డెయిరీ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీమాటిక్స్, ఫుడ్ సైన్స్/ఇంజనీరింగ్/టెక్నాలజీ, జియో ఇన్ఫర్మాటిక్స్, జియోసైన్స్, ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ప్రొడక్షన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ఇంజనీరింగ్, మెకట్రానిక్స్, మెకానికల్, మెటలర్జీ, మైనింగ్, మెకానికల్ మెరైన్, నేవల్ ఆర్కిటెక్చర్, పెట్రోలియం ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, ఫార్మసీ, వెటర్నరి సైన్స్, డెంటల్, అప్లయిడ్ కెమిస్ట్రీ, అప్లయిడ్ ఫిజిక్స్, అప్లయిడ్ మేథమెటిక్స్, టెలి కమ్యూనికేషన్, అప్లయిడ్ స్టాటిస్టిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పవర్ ఇంజనీరింగ్, మైక్రోబయాలజీ, లైఫ్ సైన్సెస్ తదితరాలు.

ఏపీ పీజీ ఈసెట్ వివరాలు: ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. ఇందులో 120 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. విభాగానికి నిర్దేశించిన ప్రకారం సంబంధిత స్పెషలైజేషన్ నుంచి ప్రశ్నలు అడుగుతారు.



ప్రశ్నకు ఒక మార్కు. చొప్పున మొత్తం మార్కులు 120. పరీక్ష సమయం రెండు గంటలు.

అర్హతలు: ఏఐసీటీఈ/యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఇంజనీరింగ్/ఫార్మసీ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.

- ఎంటెక్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ/బీటెక్/బీఆర్క్/ఏఎంఐఈ+డిప్లొమా/ఎమ్మెస్సీ/ఎంసీఏ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు.
- ఎంఫార్మసీ/ఫార్మాడీ(పీబీ) ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి బీఫార్మసీ/బీడీఎస్/ఎమ్మెస్సీ/ఎంబీబీఎస్ పూర్తిచేసినవారు అప్లయ్ చేసుకోవచ్చు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 20
- **ఏపీ పీజీ ఈసెట్ తేదీలు:** మే 29 నుంచి 31
- **వెబ్‌సైట్:** cets.apsche.ap.gov.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/9vljOdPలో చదవండి.

కాకినాడ ఐఐఎఫ్‌టీలో బీబీఏ-ఎంబీఏ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ) - కాకినాడ క్యాంపస్‌లో ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్(ఐపీఎం)ను అందిస్తోంది. ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. ఇందులో బీబీఏ(బిజినెస్ అనలిటిక్స్), ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) కోర్సులు ఉంటాయి. ఇండోర్ ఐఐఎం నిర్వహించే ఐపీమ్యాట్ 2024 స్కోర్, అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మొత్తం 60 సీట్లు ఉన్నాయి.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఆర్ట్స్/కామర్స్/సైన్స్ గ్రూప్‌లతో ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. మేథమెటిక్స్/ బిజినెస్ మేథమెటిక్స్/అప్లయిడ్ మేథమెటిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. పదోతరగతి, ఇంటర్ స్థాయిల్లో ప్రథమశ్రేణి మార్కులు తప్పనిసరి. 2022, 2023 సంవత్సరాల్లో ఇంటర్/తత్సమాన కోర్సు పూర్తిచేసినవారు, 2024లో చివరి సంవత్సర పరీక్షలు రాసినవారు అప్లయ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు 2004 ఆగస్టు 1న/ఆ తరవాత జన్మించి ఉండాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్ల మినహాయింపు వర్తిస్తుంది.

ముఖ్య సమాచారం

ఐఐఎం ఇండోర్-ఐపీమ్యాట్ 2024

- **ఐపీమ్యాట్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 26
- **ఐపీమ్యాట్ 2024 తేదీ:** మే 23
- **వెబ్‌సైట్:** www.iimidr.ac.in

ఐఐఎఫ్‌టీ-ఐపీఎం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 23
- **వెబ్‌సైట్:** www.iift.ac.in



మహిళలకు 'జనరేషన్ గూగుల్ స్కాలర్‌షిప్'

ప్రముఖ ఎంఎన్‌సీ 'గూగుల్- మహిళలకు 'జనరేషన్ గూగుల్ స్కాలర్‌షిప్' పేరిట ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే మహిళలు అర్హులు. భారత విద్యార్థినులు 'ఆసియా పసిఫిక్' కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 1250 దరఖాస్తులను అనుమతిస్తారు. ఎంపికైనవారికి 2500 యూఎస్ డాలర్ల స్కాలర్‌షిప్ లభిస్తుంది.

అర్హత: ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఏదేని ఆసియా పసిఫిక్ దేశంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీలో బ్యాచిలర్స్ డిగ్రీ ప్రవేశం పొందాలనుకునేవారు అప్లయ్ చేసుకోవచ్చు. కంప్యూటర్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్/తత్సమాన సాంకేతిక విభాగాలకు సంబంధించిన డిగ్రీ కోర్సులు ఎంచుకోవాలి. స్కూల్ స్థాయి నుంచి మంచి అకడమిక్ రికార్డ్ తప్పనిసరి. నాయకత్వ లక్షణాలు ఉండాలి. కంప్యూటర్లపై ప్రాథమిక అవగాహన కూడా లేని వారికి అవసరమైన పరిజ్ఞానాన్ని అందించడంలో ఆసక్తి ఉండాలి. టెక్నికల్ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన నైపుణ్యాలు ఉండాలి. దరఖాస్తుతోపాటు ఇచ్చిన రెండు షార్ట్ ఆన్సర్ ఎస్సే క్వశ్చన్స్‌కు కనీసం 500 పదాలకు తగ్గకుండా సమాధానాలు రాసి అప్‌లోడ్ చేయాలి. 2023-2024 విద్యా సంవత్సరంలో డిగ్రీ రెండో ఏడాది/మూడో ఏడాది కోర్సు రిజిస్టర్ చేసుకున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక: వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అకడమిక్ ప్రతిభ, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 23
- **వెబ్‌సైట్:** https://buildyourfuture.withgoogle.com/





మలేషియాలో నవతిహి ఉత్సవం

తెలుగు చిత్ర పరిశ్రమ 90 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మలేషియాలో 'నవతిహి ఉత్సవం' నిర్వహించనున్నారు. దీని వివరాలు వెల్లడించడం కోసం శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో 'మా' అధ్యక్షుడు విష్ణు మంచు మాట్లాడుతూ 'తెలుగు సినిమా 90 ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని రెండేళ్ల క్రితమే నిర్ణయించుకున్నాం. తెలుగు సినిమా ప్రారంభమైన రోజుల నుంచి ఎంతోమంది నటీనటులను గుర్తు చేసుకుంటూ ఈ వేడుకని చాలా గ్రాండ్‌గా నిర్వహించాలని అనుకున్నాం. అనివార్య కారణాల వల్ల అది వాయిదా పడుతూ వస్తోంది. ఈ ప్రోగ్రామ్ నుంచి 'మా' కోసం ఫండ్ రైజింగ్ కూడా చేయాలనుకున్నాం. తాజాగా మలేషియా ప్రభుత్వం సహకారంతో ఈ వేడుక నిర్వహించాలని నిర్ణయించుకున్నాం. జులైలో మలేషియాలో భారీగా జరుపుతాం. పరిశ్రమ పెద్దలతో నిర్ణయించి తేదీని ఖరారు చేస్తాం. మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించే ఈ వేడుకల కోసం సినిమా ఇండస్ట్రీకి సెలవు ఇవ్వాలని ఫిల్మ్ ఛాంబర్ పెద్దలను అడిగాం. ఇతర రాష్ట్రాల సినీ ప్రముఖులను కూడా ఇందులో భాగం చేయాలననుకుంటున్నాం' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మలేషియా ప్రభుత్వం నుంచి వచ్చిన కమలనాథన్, మలేషియా టూరిజం డైరెక్టర్ రాజౌది అబ్దుల్ రాహిమ్, రాహుల్ రెడ్డి, ఎడ్విన్ ఆనందరాజ్, 'మా' ఉపాధ్యక్షుడు మాదాల రవి, శివబాలాజీ, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్తు కోసం...

- నిర్మాత గూడూరు నారాయణరెడ్డి



నేషనల్ అవార్డ్ విన్నర్ బాబీ సింహా ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'రజాకార్'. రాజ్ అర్జున్, మకరంద్ దేశ్ పాండే, ప్రేమ, ఇంద్రజ, అనసూయ భరద్వాజ్, వేదిక కీలక పాత్రల్లో నటించారు. యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న విడుదలైంది. శనివారం చిత్ర యూనిట్ 'హిస్టారికల్ హిట్' పేరిట సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టార్ రైటర్ విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ " నేను తీసిన 'రాజన్న' సినిమాలో రజాకార్ల తాలూకు విషయాన్ని టచ్ చేశాను. ఈ సబ్జెక్ట్‌పై ఎవరైనా పూర్తి స్థాయి సినిమా చేస్తే బావుంటుందని అనుకున్నాను. గూడూరు నారాయణరెడ్డి నా ఆలోచనను నిజం చేశారు. ఈ సినిమాకు పాజిటివ్ టాక్ రావడం ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు. నిర్మాత గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ "భావితరాల భవిష్యత్తు కోసం తీసిన సినిమా ఇది. డబ్బు కోసం, గ్లామర్ కోసం తీయలేదు" అని చెప్పారు. దర్శకుడు యాటా సత్యనారాయణ మాట్లాడుతూ "ఈ సినిమాకు సంబంధించిన వారందరూ ప్రాణం పెట్టి పని చేశారు. ఈ సినిమాకు నేను పడిన కష్టం కంటే వారు పడిన కష్టమే ఎక్కువ" అని అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ "చాకలి ఐలమ్మగా నా కెరీర్‌లోనే ఉత్తమ పాత్ర పోషించాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొంది.

25 ఏళ్ల తర్వాత మళ్లీ...



సూపర్ హిట్ కాంబినేషన్లు ఎప్పుడెప్పుడు రిపీట్ అవుతుంటాయా అని ప్రేక్షకులు ఎదురుచూస్తుంటారు. అలాంటి వాటిలో ప్రభుదేవా, ఏ. ఆర్. రెహమాన్ కలయిక ఒకటి. దాదాపు 25 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ హిట్ కాంబో ప్రేక్షకులను పలకరించనుంది. ఇది వీరిద్దరి కలయికలో వస్తున్న ఆరో చిత్రం కావడం విశేషం. ఈ చిత్రానికి వర్కింగ్ టైటిల్ 'ఏఆర్ఆర్‌పీడీ6'. ఎన్. ఎస్. మనోజ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. యోగిబాబు, అజు వర్గీస్, అర్జున్ అశోకన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైవిధ్యమైన కథాంశంతో, పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మే నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

నాన్‌స్టాప్ ఎంటర్టైనర్



శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ నటించిన చిత్రం 'ఓం భీం బుష్'. శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించారు. సునీల్ బలుసు నిర్మించారు. ఈ శుక్రవారం విడుదలైన 'ఓం భీం బుష్' హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ మాట్లాడుతూ "దర్శకుడు నాన్‌స్టాప్ ఎంటర్టైన్‌మెంట్‌ను అందివ్వాలని చేసిన ప్రయత్నానికి సక్సెస్ లభించడం ఆనందంగా ఉంది" అని అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ "సమ్మర్‌లో మంచి ఎంటర్టైన్‌మెంట్ కావాలంటే ఈ చిత్రాన్ని చూడండి" అని అన్నారు. శ్రీవిష్ణు మాట్లాడుతూ "ఈ సినిమాకు యూత్‌తో పాటు ఫ్యామిలీస్ నుంచి కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది" అన్నారు. రాహుల్ రామకృష్ణ మాట్లాడుతూ "కష్టే ఫలి అంటారు. మేము పడిన కష్టానికి తగ్గ హిట్ ప్రేక్షకులు ఇచ్చారు" అని చెప్పారు. దర్శకుడు హర్ష కొనుగంటి మాట్లాడుతూ "థియేటర్స్‌లో సినిమా చూసిన వారు ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొంది.

కొత్త ఎక్స్‌పీరియెన్స్

రామ్ మిర్యాల.. ఆయన పాట వింటుంటే మన స్నేహితుడే పాడుతున్నట్లుంటుంది. మన మట్టి వాసనను గుర్తుకు తెచ్చేలా, మన భావోద్వేగాలను స్పృశించేలా పాట పాడటం రామ్ మిర్యాల ప్రత్యేకత. ఓ వైపు సింగర్‌గా, మరో వైపు మ్యూజిక్ డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం 'ఆయ్' చిత్రానికి సంగీతం అందిస్తున్న రామ్ మిర్యాల మీడియాతో ముచ్చటించారు.



"ఆయ్' సినిమా కోసం నన్ను బన్నీవాస్ పిలిచారు. నా స్టైల్ ఆఫ్ మ్యూజిక్ ఒకలా ఉంటుంది. ఆయనేమో నెటివిటీ బేస్డ్ ఫన్ ఎంటర్టైనర్ మూవీ చేస్తామని అన్నారుగా.. నాకేం సెట్ అవుతుందిలే నో చెప్పేద్దామని అనుకున్నాను. కానీ అక్కడకు వెళ్లి కథ విన్నాక.. చాలా బాగా నచ్చేసింది. గోదావరి బ్యాక్ డ్రాప్‌లో సాగే సినిమా ఇది. ఇప్పటి వరకు ఇలాంటి జోనర్‌లో నేను సినిమా చేయలేదు, అందుకే ఒప్పేసుకున్నా. ఈ చిత్రం నాకు సరికొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది. ఈ సినిమాలో చక్కటి కామెడీతో పాటు ఎంతో మంచి లవ్ స్టోరీ కూడా ఉంటుంది. ఈ సినిమాలో రెండు పాటలు చేశాను. రీసెంట్‌గా 'సూఫియానా' అనే మెలోడి సాంగ్ రిలీజైంది. ఈ పాటకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రంలో చేసిన మరో పాట పెళ్లి నేపథ్యంలో ఉంటుంది. అది కూడా త్వరలోనే రిలీజ్ అవుతుంది. సాధారణంగా మ్యూజిక్ డైరెక్టర్‌కి, చిత్ర దర్శకుడితో మంచి బంధం ఉండాలి. అప్పుడే మంచి సంగీతం కుదురుతుంది. ఓ సింగర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా అన్ని రకాల పాటలను చేయాలనేది నా కోరిక. నేను రీసెంట్‌గా వర్క్ చేసిన 'టిల్లు స్క్వేర్' మూవీ ఈ నెల 29న రిలీజ్ అవుతోంది.



భరతనాట్యంతో బాగా నవ్విస్తాం

సూర్యతేజ ఏలేను హీరోగా పరిచయం చేస్తూ రూపొందుతున్న 'భరతనాట్యం' చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు. 'దొరసాని' చిత్ర దర్శకుడు కేవీఆర్ మహేంద్ర రూపొందించిన ఈ చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది. పాయల్ సరాఫ్ నిర్మాత. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కోన వెంకట్ మాట్లాడుతూ 'క్రైమ్ కామెడీ ఇతివృత్తంతో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఇంతమంచి ఎంటర్‌టైనర్ ద్వారా ధని ఏలే కుమారుడు సూర్యతేజ పరిచయం కావడం ఆనందంగా ఉంది. సినిమా తప్పకుండా విజయం సాధించాలి' అని కోరారు. కంటెంట్ నమ్మి ఈ సినిమా తీయడానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు హీరో సూర్యతేజ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన వారందరికీ ఆయన ధన్యవాదాలు చెప్పారు. దర్శకుడు మహేంద్ర మాట్లాడుతూ 'దొరసానికి భిన్నమైన కథ ఇది. అందుకే సవాల్‌గా తీసుకుని మంచి చిత్రం అందించడానికి ప్రయత్నించా. ఇందులో మంచి డ్రామా ఉంది. పాత్రలన్నీ కొత్తగా ఉంటాయి. ప్రేక్షకులు కోరుకొనే అన్నీ అంశాలు ఉన్నాయి. నలభై నిమిషాల పాటు కడుపుబ్బ నవ్వించే సీన్లు ఉన్నాయి' అని తెలిపారు. కామెడీ, థ్రిల్, డాన్స్, ఫ్యామిలీ, లవ్, డ్రామా.. ఇలా అన్ని అంశాలు చిత్రంలో ఉన్నాయని హీరోయిన్ మీనాక్షి గోస్వామి తెలిపారు





హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ గిరాకీ రెండింతలు

ఆరు ప్రధాన నగరాల్లో 35 శాతం వృద్ధి

ఈ త్రైమాసికానికి కొలియర్స్ అంచనా



న్యూఢిల్లీ: దేశంలో కార్యాలయ స్థలాల (ఆఫీస్ స్పేస్)కు గిరాకీ బలంగా కొనసాగుతున్నదని రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ కంపెనీ కొలియర్స్ ఇండియా పేర్కొంది. ఈ ఏడాది తొలి త్రైమాసికాని (జనవరి-మార్చి)కి హైదరాబాద్ సహా దేశంలోని 6 ప్రధాన నగరాల్లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ వార్షిక ప్రాతిపదికన 35 శాతం వృద్ధి చెందవచ్చని తాజా నివేదికలో అంచనా వేసింది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, పుణె నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ మూడు నెలల్లో ఆరు నగరాల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 1.36 కోట్ల చదరపు అడుగుల స్థాయిలో ఉండవచ్చని అంటోంది. గత ఏడాదిలో ఇదే కాలానికి ఈ నగరాల్లో మొత్తం 1.01 కోట్ల చదరపు అడుగుల కార్యాలయ స్థలాల లీజు ఒప్పందాలు కుదిరాయని కొలియర్స్ ఇండియా వెల్లడించింది. మిగతా నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ చాలా అధికంగా ఉందని, ఈ మూడు నెలలకు గాను 29 చదరపు అడుగులకు పెరగవచ్చని రిపోర్టు అంచనా వేసింది. గత ఏడాదిలో ఇదే కాలానికి నమోదైన 13 లక్షల చదరపు అడుగుల లీజింగ్‌తో పోలిస్తే రెట్టింపు కన్నా అధికమిది.

ఈ త్రైమాసికానికి హైదరాబాద్‌తో పాటు ముంబై, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో గిరాకీ పెరగగా.. చెన్నైలో తగ్గనుందని, పుణెలో దాదాపుగా గత ఏడాది స్థాయిలోనే (8 లక్షల చదరపు అడుగులు) నమోదు కానుందని రిపోర్టు పేర్కొంది. ముంబైలో డిమాండ్ 90 శాతం వృద్ధితో 19 లక్షల చదరపు అడుగులకు, బెంగళూరులో 25 శాతం పెరుగుదలతో 40 లక్షల చదరపు అడుగులకు, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 14 శాతం వృద్ధితో 25 లక్షల చదరపు అడుగులకు చేరుకోనుందని అంచనా. చెన్నైలో మాత్రం 6 శాతం తగ్గి 15 లక్షల చదరపు అడుగులకు పరిమితం కావచ్చని కొలియర్స్ ఇండియా పేర్కొంది. కాగా, ఈ త్రైమాసికంలో ఆరు నగరాల్లో కార్యాలయ స్థలం అద్దెకు తీసుకున్న కంపెనీల్లో టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్, బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బీఎఫ్‌ఎస్‌ఐ) రంగాల వాటా 58 శాతంగా ఉందని కొలియర్స్ ఇండియా సీనియర్ డైరెక్టర్ అండ్ రీసెర్చ్ హెడ్ విమల్ నాడార్ తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ కంపెనీల నుంచి కొత్త కార్యాలయ స్థలాలకు గిరాకీ బలంగా ఉందని ఫ్లెక్సీ ఆఫీస్ స్పేస్ ఆపరేటర్ అర్బన్ వాల్ట్ సహ వ్యవస్థాపకులు, సీఈఓ అమల్ మిశ్రా అన్నారు. ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, అందుబాటు ధరల్లో స్థలాలు అద్దెకు లభిస్తుండటం, నిపుణుల లభ్యత పెరగడం వంటి అంశాలు ఇందుకు దోహదపడుతున్నాయని అన్నారు.

బీమా.. ఇక ఈజీగా!



మరింత అందుబాటు ధరల్లో పాలసీలు

- కొనుగోలు, క్లెయిమ్ కూడా సులువు
- బీమా సుగమ్‌కు ఐఆర్‌డీఏఐ ఆమోదం

న్యూఢిల్లీ: ఆన్‌లైన్‌లో బీమా పథకాల కొనుగోళ్లు, విక్రయాలతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ల కోసం ప్రతిపాదించిన డిజిటల్ మౌలిక వసతి 'బీమా సుగమ్' ఏర్పాటుకు భారత బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) ఆమోదం తెలిపింది. బీమా పాలసీల సార్వత్రీకరణ, ప్రజాస్వామ్యీకరణతో పాటు పాలసీదారుల సాధికారత, వారి ప్రయోజనాల పరిరక్షణ, అలాగే 2047 నాటికి అందరికీ బీమా కవరేజీ కల్పించేందుకు బీమా సుగమ్ దోహదపడనుందని ఐఆర్‌డీఏఐ తన ప్రకటనలో పేర్కొంది.

బీమా సుగమ్ అంటే..?

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ లాంటిదే బీమా సుగమ్ కూడా. ఈ వేదిక ద్వారా జీవిత, సాధారణ, ఆరోగ్య, వాహన బీమా కంపెనీలు తమ పాలసీలను విక్రయిస్తాయి. కొనుగోలుదారులు తమ అవసరాలకు తగిన, నచ్చిన, అందుబాటు ధరలో ఉండే పాలసీని ఈ వేదిక ద్వారా కొనుగోలు చేసే వీలుంటుంది. ఒకే తరహా పాలసీకి సంబంధించి ఆయా కంపెనీలందిస్తున్న కవరేజీ, అదనపు రైడర్లు, వసూలు చేస్తున్న ప్రీమియం వంటి అంశాలను పోల్చి చూసుకుని కస్టమర్ తనకు నచ్చిన పాలసీని ఎంచుకునే వీలుంటుంది. బీమా పాలసీ కొనుగోలుతో పాటు రెన్యువల్, క్లెయిమ్ సెటిల్‌మెంట్, బీమా పోర్టబిలిటీ, ఇబ్బందుల పరిష్కారం వంటి అన్నీ సేవలనూ ఈ పోర్టల్ ద్వారా పొందవచ్చు. బీమా రంగ సంబంధిత వర్గాలందరినీ అనుసంధానించే ఈ ఉమ్మడి వేదిక ద్వారా పాలసీల విక్రయంలో పారదర్శకత, దక్షత పెరగనుందని విశ్లేషకులు పేర్కొన్నారు.

ప్రస్తుతం ఏజెంట్లు, బ్రోకర్ల ద్వారా బీమా పాలసీ కొనుగోలు చేసే సమయంలో ధరఖాస్తు నింపడంతోపాటు పలు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. క్లెయిమ్, రెన్యువల్ సమయాల్లోనూ ఇదే భౌతిక ప్రక్రియ కొనసాగుతుంది. బీమా సుగమ్ అందుబాటులోకి వచ్చాక అంతా ఆన్‌లైన్‌లోనే పూర్తి చేయవచ్చు. పేపర్ వర్క్ బెడద తప్పుతుంది. పాలసీని కూడా ఎలక్ట్రానిక్ రూపంలోనే జారీ చేస్తారు.

కస్టమర్లకు ప్రయోజనాలు

- బీమా పథకాల కొనుగోలు, క్లెయిమ్ సులభతరం కానుంది. అంతేకాదు, పలు పథకాలు కొనుగోలు చేసిన కస్టమరు ఒక్కో పాలసీకి విడిగా విండో ట్యాబ్ ఓపెన్ చేయడానికి బదులుగా.. ఒకే విండోలో అన్ని రకాల (లైఫ్, హెల్త్, నాన్-లైఫ్) పాలసీలను, వాటి వివరాలను వీక్షించవచ్చు.
- ఇన్సూరెన్స్ పాలసీలు మరింత అందుబాటు ధరల్లో లభించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో పాలసీల విక్రయం జరుగుతున్నప్పటికీ, వెబ్ అగ్రిగేటర్లు పాలసీల విక్రయంపై కొంత కమీషన్ వసూలు చేస్తున్నారు. బీమా సుగమ్ ద్వారా నేరుగా కస్టమర్లకు పాలసీలు విక్రయించే కంపెనీలు బ్రోకర్లు, ఏజెంట్లకు కమీషన్ చెల్లించాల్సిన అవసరం తప్పుతుంది. కాబట్టి, మరింత చౌకగా పాలసీలను ఆఫర్ చేసే వెసులుబాటు ఉంటుంది. అంతేకాదు, కస్టమర్లు ఈ పోర్టల్ సేవలను వినియోగించుకునేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

అపెరల్ వ్యాపారానికి పోకర్ణ గుడ్‌బై

హైదరాబాద్: పోకర్ణ లిమిటెడ్.. అపెరల్ వ్యాపారానికి గుడ్‌బై చెప్పింది. కంపెనీ అపెరల్ డివిజన్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నెల 31 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వెల్లడించింది. శనివారం నాడు సమావేశమైన కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని తెలిపింది. కంపెనీకి చెందిన అపెరల్ డివిజన్ చాలా కాలంగా నిర్వహణాపరమైన సవాళ్లు ఎదుర్కొంటూ వస్తోందని, అంతేకాకుండా నష్టాలను మూటగట్టుకుంటూ వస్తోందని పోకర్ణ తెలిపింది. రానున్న రోజుల్లో ఈ డివిజన్‌ను నిర్వహించటం సాధ్యం కాదని భావించటంతో మూసివేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. కాగా అడిషనల్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా ప్రశాంత్ నందిగాల, అగ్నిహోత్ర దక్షిణ మూర్తి చావలి, పౌలోమీ ధావన్‌లను నియమించినట్లు వెల్లడించింది. మూడేళ్ల పాటు వీరు ఈ పదవిలో ఉంటారని పేర్కొంది.

భారత్‌లోని చమురు నిల్వల ఎగుమతికి

అడ్నోక్‌కు ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ: భారత్‌లో కంపెనీ నిల్వ చేసుకున్న చమురును ఎగుమతి చేసుకునేందుకు అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీ (అడ్నోక్)కి కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. మంగళూరులోని భూగర్భ వ్యూహాత్మక నిల్వల క్షేత్రంలో అడ్నోక్ తన ముడిచమురును నిల్వ చేసింది. కంపెనీకి కార్యకలాపాల నిర్వహణలో వెసులుబాటు కల్పించేందుకు మన దేశంలో దాచుకున్న ముడి చమురును ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు అనుమతిని ఇచ్చినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ శనివారం వెల్లడించింది. ప్రస్తుతం క్రూడాయిల్‌ను ప్రభుత్వ రంగానికి చెందిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) తప్ప మరే సంస్థ ఎగుమతి చేసేందుకు అనుమతి లేదు. ఈ నిబంధన అలాగే కొనసాగుతుందని, అడ్నోక్‌కు మాత్రం ఇందుకు మినహాయింపు కల్పించినట్లు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

ఈ నెల 31 లోపు చేయాల్సిన పనులేమిటంటే?

ఇదీ GST


రాంబాబు గొండాల

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) కొద్ది రోజుల్లో ముగియనుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని పన్ను చెల్లింపుదారులు ఈ లోపు చేయాల్సిన పనులు ఏమిటి? కొత్త ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇవ్వాల్సిన అప్లికేషన్లు లేదా డిక్లరేషన్స్ ఏమిటి? మొదలైన విషయాలు మీకోసం.

ముందుగా జీఎస్‌టీలో రిజిస్టర్ అయిన ప్రతి ఒక్కరూ తమ టర్నోవర్‌ను సరిచూసుకోవాలి. ఒక ఆర్థిక సంవత్సరపు టర్నోవర్ జీఎస్‌టీలోని రిటర్నులకు, ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులకు సరిపోవాలి. వారి పద్దు పుస్తకాలతో పోలిస్తే ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదు. అలాగే జీఎస్‌టీలో చిన్న, మధ్య తరగతి వ్యాపారులను దృష్టిలో ఉంచుకుని ప్రకటించిన అనేక ప్రయోజనాలకు గడిచిన ఆర్థిక సంవత్సరంలోని టర్నోవర్ ఆధారంగా అర్హత ఉంటుంది. అంటే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి ప్రయోజనం ఏదైనా పొందాలంటే, ఈ ఆర్థిక సంవత్సరపు టర్నోవర్ ఆధారమవుతుంది. ఉదాహరణకు కాంపోజిషన్ స్కీమ్‌కు అర్హత పొందాలంటే టర్నోవర్ రూ.కోటి యాభై లక్షలు దాటకూడదనే నిబంధన ఉంది.

ముఖ్యంగా ఎంతో ప్రాచుర్యం పొందిన క్యూఆర్ఎంపీ స్కీమ్‌కు అర్హత పొందాలంటే టర్నోవర్ రూ.5 కోట్లు దాటకూడదు. అలాగే, సవరించిన నిబంధనల ప్రకారం రూ.5 కోట్ల టర్నోవర్ దాటితే ఈ-ఇన్వాయిస్ తప్పనిసరి. కాబట్టి టర్నోవర్ సరిగ్గా చూసుకోవటం తప్పనిసరి.

ఇంకా సెజ్‌లకు జరిపే సరఫరాలకు లేదా విదేశాలకు చేసే ఎగుమతులకు పన్ను వర్తించకూడదంటే లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ అవసరం. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ సదుపాయం ఉపయోగించుకోవాలంటే మార్చి 31లోపు ఈ లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ దాఖలు చేయాలి. ఇంకా చెప్పాలంటే, ఎవరైనా వ్యాపారస్తుడు పన్ను వర్తించే, పన్ను మినహాయింపు పొందే సరఫరాలు చేస్తూ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) తీసుకునేటట్లయితే నిబంధనల ప్రకారం ప్రతి నెలా తీసుకున్న క్రెడిట్ నుంచి అర్హత లేని మేరకు క్రెడిట్ రివర్స్ చేయాలన్న విషయం తెలిసిందే. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ప్రతి నెలా క్రెడిట్ రివర్స్ చేసినప్పటికీ, సంవత్సరంలో తీసుకున్న మొత్తం క్రెడిట్‌ను పరిగణనలోకి తీసుకుని ఆ సంవత్సరానికి రివర్స్ చేయాల్సిన మొత్తాన్ని లెక్కించాలి. నెలవారీ రివర్స్ చేసిన మొత్తాల కంటే ఈ మొత్తం ఎక్కువ ఉంటే.. ఆ మేరకు ప్రభుత్వానికి చెల్లించాలి. ఈ మొత్తం చెల్లించటానికి అక్టోబరు 20 వరకు సమయం ఉన్నప్పటికీ ఈ నెల (మార్చి) 31 లోపు చెల్లిస్తే ఎలాంటి వడ్డీ చెల్లించనవసరం లేదు. అలాగే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకునే బిల్డర్లు అంటే వాణిజ్య నిర్మాణాలు చేసే వారు కావచ్చు లేదా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వర్తించే పాత స్కీమ్‌లో ఉన్న వారు కావచ్చు. వీరు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చే నాటికి అమ్ముడుపోకుండా మిగిలిపోయిన ఫ్లాట్స్‌కు సంబంధించి క్రెడిట్ రివర్స్ చేయాలి. దీనికి కూడా పైన చెప్పిన గడువు వర్తిస్తుంది.

అంతేకాకుండా క్రెడిట్ నోట్స్, డెబిట్ నోట్స్ జారీ చేయాల్సి ఉన్నా.. అర్హత ఉండి కూడా తీసుకోకుండా మిగిలిపోయిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఏమైనా ఉన్నా, పొరపాటున ఎక్కువ క్రెడిట్ తీసుకున్నా గడువు తేదీ వరకు వేచి ఉండకుండా ఈ నెల 31 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయటం మంచిది.

గమనిక: కేవలం అవగాహన కల్పించటం కోసం మాత్రమే ఇందులో కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించటం జరిగింది. పూర్తి వివరాలకు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

టాటా ఏఐఏ రైజింగ్ ఇండియా ఫండ్

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్.. రైజింగ్ ఇండియా ఫండ్‌ను విడుదల చేసింది. భారత వృద్ధి జోరులో పాలుపంచుకోవటంతో పాటు లాభాలు పొందాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా ఈ కొత్త ఫండ్‌ను రూపొందించినట్లు తెలిపింది. ఈ నెల 31న ముగియనున్న ఈ ఫండ్ లో ఒక్కో యూనిట్ రూ.10తో అందుబాటులో ఉండనుంది. ఈ ఫండ్.. ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత విభాగాల్లో 70-100% వరకు పెట్టుబడులు పెట్టనుంది. మిగిలిన 0-30% డెట్, మనీ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయనుంది.

- మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ తాజాగా టెక్నాలజీ స్టార్టప్ అమాల్గో ల్యాబ్స్‌లో 6.5 శాతం వాటాను దాదాపు రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. మారుతి సుజుకీ ఇన్నోవేషన్ ఫండ్ ద్వారా ఈ పెట్టుబడి పెట్టింది.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	66,820 ▼	61,250 ▼	80,500 ▲
ముంబై	66,268 ▼	60,702 ▼	74,052 ▼

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



23వ తేదీ		విజయవాడ	425
హైదరాబాద్	395	విశాఖపట్నం	415
24వ తేదీ		వరంగల్	397
చిత్తూరు	458		
గోదావరి	425	డజను గుడ్లు రూ.72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్




హైదరాబాద్	118	గోదావరి	116
వరంగల్	118	విజయవాడ	116
కరీంనగర్	118	గుంటూరు	117
మహబూబ్‌నగర్	118	ఒంగోలు	117
కర్నూలు	118	చిత్తూరు	115
విశాఖపట్నం	110		

క్లాసెన్ పోరాడినా..

రస్సెల్ ఆల్‌రౌండ్‌షో

సన్‌రైజర్స్‌కు తప్పని ఓటమి

ఆఖరి బంతికి కోల్‌కతా విజయం


ఆండ్రీ రస్సెల్ (25 బంతుల్లో 64 నాటౌట్)

200 ఐపీఎల్‌లో ఆండ్రీ రస్సెల్ సిక్సర్ల సంఖ్య. ఓవరాల్‌గా ఈ టోర్నీలో ఎక్కువ సిక్సర్లు బాదిన తొమ్మిదో బ్యాటర్.

పరుగుల వరద పారిన ఈడెన్‌లో అదిరిపోయే మ్యాచ్.. 4 ఓవర్లలో 76 పరుగులు కావాల్సి వేళ హెన్రిచ్ క్లాసెన్ అసమాన ఆటతీరును ప్రదర్శించాడు. బంతి పడితే సిక్సర్ అనే రీతిలో విధ్వంసం సాగించాడు. ఇక సన్‌రైజర్స్ గెలుపు ఖాయమే అనుకున్న వేళ ఆఖరి ఓవర్‌లో పేసర్ హర్షిత్ మాయ చేశాడు. దీంతో చివరి బంతికి గెలిచిన కేకేఆర్ ఊపిరిపీల్చుకుంది. అయితే లీగ్‌లో అత్యంత విలువైన ఆటగాడు స్టార్క్ అసలే మాత్రం ప్రభావం చూపలేదు..

కోల్‌కతా: కొత్త జెర్సీ. కొత్త కెప్టెన్‌తో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. భారీ లక్ష్య ఛేదనలో హెన్రిచ్ క్లాసెన్ (29 బంతుల్లో 8 సిక్సర్లతో 63) ప్రత్యర్థికి ముచ్చెమటలు పట్టించినా ఫలితం లేకపోయింది. దీంతో శనివారం జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 4 పరుగుల తేడాతో నెగ్గింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్లకు 208 రన్స్ చేసింది. ఆండ్రీ రస్సెల్ (25 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 64 నాటౌట్), సాల్ట్ (54) మెరుపు ఆటను ప్రదర్శించారు. నటరాజన్‌కు మూడు, మార్కండేకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 204 పరుగులు చేసి ఓడింది. మయాంక్ (32), అభిషేక్ (32) రాణించారు. హర్షిత్‌కు మూడు, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ రస్సెల్‌కు రెండు వికెట్లు దక్కాయి.

ఛేదన బాగానే ఉన్నా..: భారీ ఛేదనను సన్‌రైజర్స్ ఆత్మవిశ్వాసంతో ఆరంభించింది. ఓపెనర్లు మయాంక్, అభిషేక్ పోటాపోటీ చెలరేగారు. నాలుగో ఓవర్‌లో మయాంక్ 6,4 బాదగా ఐదో ఓవర్‌లో అభిషేక్ 4,6,6తో మరింత జోరు చూపాడు. ఆరో ఓవర్‌లో మయాంక్ వెనుదిరిగినా పవర్‌ప్లేలో జట్టు 65 పరుగులతో నిలిచింది. అటు అభిషేక్‌ను రస్సెల్ అవుట్ చేసినా త్రిపాఠి (20), మార్క్రమ్ (18) ఓవర్‌కు పది రన్‌రేట్ తగ్గకుండా చూడగా పది ఓవర్లలో జట్టు 99రన్స్ సాధించింది. కానీ ఇద్దరూ వరుస ఓవర్లలో వెనుదిరగడం దెబ్బతీసింది. సమద్ (15) దూకుడు కాసేపే అయింది.


క్లాసెన్ (29 బంతుల్లో 63)

వామ్మో.. క్లాసెన్: చివరి నాలుగు ఓవర్లలో క్లాసెన్ అంచనాలకు మించి ఆడాడు. సిక్సర్లు బాదడమే లక్ష్యంగా ఆడేస్తూ కేకేఆర్‌కు వణుకు పుట్టించాడు. 18వ ఓవర్‌లో తను రెండు సిక్సర్లు, షాబాజ్ ఓ సిక్సర్‌తో 21 రన్స్ సమకూరాయి. దీంతో సమీకరణం 12 బంతులు 39 రన్స్‌కు చేరింది. అయితే స్టార్క్ వేసిన 19వ ఓవర్‌లో క్లాసెన్ మూడు సిక్సర్లు, షాబాజ్ సిక్సర్ బాదడంతో 26 పరుగులు వచ్చాయి. ఆఖరి ఓవర్‌లో 13 పరుగులే కావాల్సి ఉండడంతో కేకేఆర్‌కు ఓటమి తప్పదనిపించింది. తొలి బంతినే క్లాసెన్ సిక్సర్‌గా మలిచినా పేసర్ హర్షిత్ ఒత్తిడికి లోను కాలేదు. ముందు షాబాజ్, ఆ తర్వాత క్లాసెన్ వికెట్లు తీయడంతో కేకేఆర్ ఆశలు పెరిగాయి. ఆఖరి బంతికి ఐదు రన్స్ అవసరమైనా కమిన్స్ (0 నాటౌట్) కనీసం టచ్ కూడా చేయలేకపోయాడు.

సాల్ట్ మెరుపు ఆరంభం: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా ఇన్నింగ్స్‌లో ఓవైపు ఓపెనర్ ఫిల్ సాల్ట్ బాదుడు సాగుతుంటే.. మరోవైపు టపటపా వికెట్లు కోల్పోయింది. 51/4 స్కోరుతో కష్టాల్లో పడినా, జట్టు 200 దాటిందంటే రస్సెల్ విజృంభణే కారణం. ఇక నాలుగో ఓవర్‌లో వెంకటేశ్ అయ్యర్ (7), కెప్టెన్ శ్రేయాస్ (0)ల వికెట్లు తీసి పేసర్ నటరాజన్ షాక్ ఇచ్చాడు. రాణా (9)రివర్స్ హిట్‌కు వెళ్లి మార్కండే గూగ్లీకి బలయ్యాడు.

ఏమా బాదుడు..: గత సీజన్‌లో దారుణంగా విఫలమైన రస్సెల్ ఈసారి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 16వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, 17వ ఓవర్‌లో 6,4 బాదడంతో స్కోరు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. భువీ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో రస్సెల్ 6,6,4తో 26 రన్స్ రాబట్టడంతో స్కోరు 200కి చేరింది. 20 బంతుల్లోనే రస్సెల్ ఫిఫ్టీ కూడా పూర్తయ్యింది. మరోవైపు చివరి 30 బంతుల్లో కేకేఆర్ 85 పరుగులు సాధించడం విశేషం.

స్కోరుబోర్డు

కోల్‌కతా: సాల్ట్ (సి) యాన్సెన్ (బి) మార్కండే 54, నరైన్ (రనౌట్/షాబాజ్) 2, వెంకటేశ్ (సి) యాన్సెన్ (బి) నటరాజన్ 7, శ్రేయాస్ (సి) కమిన్స్ (బి) నటరాజన్ 0, నితీశ్ (సి) త్రిపాఠి (బి) మార్కండే 9, రమణ్‌దీప్ (సి) మార్కండే (బి) కమిన్స్ 35, రింకూ (బి) మార్క్రమ్ (బి) నటరాజన్ 23, రస్సెల్ (నాటౌట్) 64, స్టార్క్ (నాటౌట్) 6, **ఎక్స్‌ట్రాలు 8, (మొత్తం 20 ఓవర్లలో) 208/7 : వికెట్లపతనం:** 1-23, 2-32, 3-32, 4-51, 5-105, 6-119, 7-200 **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-51-0, యాన్సెన్ 3-0-40-0, నటరాజన్ 4-0-32-3, కమిన్స్ 4-0- 32-1, మార్కండే 4-0-39-2, షాబాజ్ 1-0-14-0

హైదరాబాద్: మయాంక్ (సి) రింకూ (బి) హర్షిత్ 32, అభిషేక్ (సి) వరుణ్ (బి) రస్సెల్ 32, త్రిపాఠి (సి) హర్షిత్ (బి) సునీల్ 20, మార్క్రమ్ (సి) రింకూ (బి) వరుణ్ 18, క్లాసెన్ (సి) సుయాష్ (బి) హర్షిత్ 63, సమద్ (సి) వెంకటేశ్ (బి) రస్సెల్ 15, షాబాజ్ (సి) శ్రేయాస్ (బి) హర్షిత్ 16, యాన్సెన్ (నాటౌట్) 1, కమిన్స్ (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు 7, (మొత్తం 20 ఓవర్లలో) 204/7 : వికెట్లపతనం :** 1-60, 2-71, 3-107, 4-111, 5-145, 6-203, 7-204 : **బౌలింగ్:** స్టార్క్ 4-0-53-0, హర్షిత్ రాణా 4-0-33-3,వరుణ్ 4-0-55-1, సునీల్ 4-0-19-1, రస్సెల్ 2-0-25-2, సుయాష్ 2-0-18-0.

స్పోర్ట్స

డబ్ల్యూటీటీ ఫైనల్స్‌లో శ్రీజ

బీరుట్ (లెబనాన్): డబ్ల్యూటీటీ ఫీడర్ బీరుట్-2 టోర్నమెంట్ డబుల్స్‌లో తెలుగమ్మాయి ఆకుల శ్రీజ జోడీ ఫైనల్స్‌కు చేరింది. సింగిల్స్‌లో శ్రీజ, సాథియన్ క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించారు. శనివారం ముగిసిన డబుల్స్ సెమీస్ పోరులో శ్రీజ-దియ జోడీ జొరేష్-సర్వినోజ్(కజకిస్థాన్) ద్వయంపై నెగ్గింది. సింగిల్స్ ప్రీక్వార్టర్స్ పోరులో శ్రీజ 3-1తో సహచర ప్యాడ్లర్ అర్చన కామత్‌పై నెగ్గింది. తొలి గేమ్‌లో 11-4తో సునాయాసంగా నెగ్గిన అర్చన, రెండోగేమ్‌లో 8-11తో ఓటమి పాలైంది. ఆతర్వాత 11-4, 11-8 స్కోరుతో వరుస గేములు నెగ్గి విజేతగా నిలిచింది. పురుషుల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో సాథియన్ 3-1తో నికోలస్ (చిలీ)పై నెగ్గగా, మిక్స్‌డ్‌లో మనవ్-అర్చన జోడీ ఓటమి పాలైంది.

భారీ ఆధిక్యం దిశగా శ్రీలంక

బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు

సిల్హెట్: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో శ్రీలంక 211 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాచ్‌కు రెండో రోజైన శనివారం ఆట ముగిసే సమయానికి శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 119 పరుగులు సాధించింది. కరుణరత్నె (52) రాణించాడు. అంతకుముందు 32/3తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్ 188 పరుగులకు కుప్పకూలడంతో లంకకు 92 పరుగుల ఆధిక్యం లభించింది. లంక తొలి ఇన్నింగ్స్‌లో 280 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

పీసీబీ మాజీ చైర్మన్ షహర్యార్ మృతి



లాహోర్: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాజీ చైర్మన్ షహర్యార్ ఖాన్ (89) దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో శనివారం తుదిశ్వాస విడిచారు. భోపాల్ రాజ కుటుంబంలో జన్మించిన షహర్యార్ భారత జట్టు మాజీ కెప్టెన్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడికి సమీప బంధువు.. షహర్యార్ 2003-2006, తర్వాత 2014-2017 మధ్య కాలంలో పీసీబీ చైర్మన్‌గా పని చేశారు. 1999, 2003 వరల్డ్‌కప్‌లకు పాక్ జట్టు మేనేజర్‌గా కూడా విధులు నిర్వహించారు.

రిటైర్మెంట్‌పై ఇమాద్ యూ-టర్న్



లాహోర్: టీ20 వరల్డ్‌కప్‌నకు అందుబాటులో ఉండేందుకుగాను పాకిస్థాన్ స్పిన్ ఆల్‌రౌండర్ ఇమాద్ వసీం (35) తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకొన్నాడు. గత నవంబరులో వసీం అంతర్జాతీయ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం విదితమే.

కిరణ్, రజావత్ పరాజయం

బాసెల్ (స్విట్జర్లాండ్): స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో యువ ఆటగాళ్ల కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ పోరు క్వార్టర్‌ఫైనల్లో ముగిసింది. రాస్మస్ జెమ్కే (డెన్మార్క్)తో జరిగిన రౌండ్-8 మ్యాచ్‌లో కిరణ్ 23-21, 17-21, 15-21తో పోరాడి ఓడాడు. మరో క్వార్టర్స్‌లో తైపీకి చెందిన చౌ టీన్ చెన్ 21-5, 21-19తో ప్రియాన్షు రజావత్‌పై గెలుపొందాడు.


కర్రాన్ (63)

అదరగొట్టిన కర్రాన్

● పంజాబ్ బోణీ ● 4 వికెట్లతో ఓడిన ఢిల్లీ

చండీగఢ్: రీఎంట్రీని ఘనంగా చాటాలనుకొన్న రిషభ్ పంత్ ఆశలపై సామ్ కర్రాన్ (47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 63) నీళ్ల కుమ్మరించాడు. లివింగ్‌స్టోన్ (21 బంతుల్లో 38 నాటౌట్) కూడా రాణించడంతో.. కొత్త హోంగ్రౌండ్‌లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. ఐపీఎల్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 4 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి.. 453 రోజుల తర్వాత మళ్లీ మైదానంలోకి పునరాగమనం చేసిన ఢిల్లీ కెప్టెన్ పంత్ (13 బంతుల్లో 2 ఫోర్లతో 18) ఈ మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. బ్యాట్‌తో అతడు పెద్దగా మెరవకపోయినా.. ఉత్సాహంగా కీపింగ్ చేస్తూ ఒక స్టంపింగ్‌తోపాటు క్యాచ్‌ను తీసుకున్నాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 20 ఓవర్లలో 174/9 స్కోరు చేసింది. మార్ష్ (20)తో కలసి తొలి వికెట్‌కు 39 పరుగులు జోడించిన వార్నర్ (29).. షాయ్ హోప్ (33)తో రెండో వికెట్‌కు 35 రన్స్ భాగస్వామ్యం నెలకొల్పాడు. హోప్, పంత్, రికీ భుయ్ (3) వెంటవెంటనే అవుటయ్యారు. చివర్లో అభిషేక్ పోరెల్ (10 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్) వేగంగా ఆడడంతో క్యాపిటల్స్ స్కోరు 170 దాటింది.

అలవోకగా..: ఛేదనలో పంజాబ్ 19.2 ఓవర్లలో 6 వికెట్లకు 177 పరుగులు చేసి గెలిచింది. బెయిర్‌స్టో (9), ధవన్ (22) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. అయితే, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26)తో కలసి మూడో వికెట్‌కు 42 పరుగులు జోడించిన కర్రాన్ జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. సింగ్‌ను కుల్దీప్ అవుట్ చేసినా.. లివింగ్‌స్టోన్‌తో కలసి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' కర్రాన్ 5వ వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో పంజాబ్ సునాయాసంగా నెగ్గింది. గాయపడిన ఇషాంత్ శర్మ (1/16) మళ్లీ బౌలింగ్‌కు రాకపోవడం డెత్ ఓవర్లలో ప్రభావం చూపింది. ఖలీల్, కుల్దీప్ చెరో 2 వికెట్లు కూల్చారు.

నేటి మ్యాచ్‌లు

రాజస్థాన్ x లఖ్‌నవూ	మ.3.30 గం. నుంచి
గుజరాత్ x ముంబై	రాత్రి 7.30 గం. నుంచి

స్కోరుబోర్డు

ఢిల్లీ: వార్నర్ (సి) జితేష్ (బి) హర్షల్ 29, మార్ష్ (సి) చాహర్ (బి) అర్ష్‌దీప్ 20, హోప్ (సి) హర్‌ప్రీత్ (బి) రబాడ 33, పంత్ (సి) బెయిర్‌స్టో (బి) హర్షల్ 18, రికీ భుయ్ (సి) జితేష్ (బి) హర్‌ప్రీత్ 3, స్టబ్స్ (సి) శశాంక్ (బి) చాహర్ 5, అక్షర్ (రనౌట్) 21, సుమీత్ (సి) జితేష్ (బి) అర్ష్‌దీప్ 2, పోరెల్ (నాటౌట్) 32, కుల్దీప్ (రనౌట్) 1; **ఎక్స్‌ట్రాలు: 10; మొత్తం 20 ఓవర్లలో 174/9; వికెట్ల పతనం:** 1-39, 2-74, 3-94, 4-111, 5-111, 6-128, 7-138, 8-147, 9-174; **బౌలింగ్:** కర్రాన్ 1-0-10-0, అర్ష్‌దీప్ 4-0-28-2, రబాడ 4-0-36-1, హర్‌ప్రీత్ 3-0-14-1, రాహుల్ చాహర్ 4-0-33-1, హర్షల్ 4-0-47-2.

పంజాబ్: ధవన్ (బి) ఇషాంత్ 22, బెయిర్‌స్టో (రనౌట్) 9, ప్రభ్‌సిమ్రన్ (సి) వార్నర్ (బి) కుల్దీప్ 26, కర్రాన్ (బి) ఖలీల్ 63, జితేష్ (స్టంప్డ్) పంత్ (బి) కుల్దీప్ 9, లివింగ్‌స్టోన్ (నాటౌట్) 38, శశాంక్ (సి) పంత్ (బి) ఖలీల్ 0, హర్‌ప్రీత్(నాటౌట్)2,**ఎక్స్‌ట్రాలు:8;మొత్తం: 19.2 ఓవర్లలో 177/6; వికెట్ల పతనం:** 1-34,2-42, 3-84, 4-100, 5-167, 6-167; **బౌలింగ్:**ఖలీల్ 4-0-43-2,ఇషాంత్ 2-0-16-1,మార్ష్ 4-0-52-0,అక్షర్ 4-0-25-0,కుల్దీప్ 4-0-20-2, సుమీత్ 1.2-0-19-0.



ధోనీ అన్ని మ్యాచ్‌లూ ఆడకపోవచ్చు..

చెన్నై: కెప్టెన్సీని వదిలేసుకున్న చెన్నై స్టార్ మహేంద్ర సింగ్ ధోనీ ఈ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లూ ఆడకపోవచ్చునని వెస్టిండీస్ లెజెండరీ ఆటగాడు క్రిస్ గేల్ అంటున్నాడు. 'ధోనీ అన్ని పోటీల బరిలో దిగే అవకాశాల్లేవు. మ్యాచ్‌ల మధ్య కొంత విరామం తీసుకొనే చాన్సుంది. అసలందుకే సారథ్య బాధ్యతలనుంచి వైదొలిగాడు. ఏదేమైనా ఈసారి ధోనీ బ్యాటింగ్ మెరుపులు మాత్రం ఖాయం' అని అన్నాడు.

బీఆర్‌ఎస్‌కు తేరా చిన్నపరెడ్డి గుడ్‌బై

నల్లగొండ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి.. కారు దిగేశారు. బీఆర్‌ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ నెల 18వ తేదీనే రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపిన చిన్నపరెడ్డి.. శనివారం సాయంత్రం దానిని మీడియాకు విడుదల చేశారు. నల్లగొండ లోక్‌సభ స్థానానికి బీఆర్‌ఎస్ అభ్యర్థిని ప్రకటించిన తర్వాతే చిన్నపరెడ్డి రాజీనామా విషయం బయటకు రావడం గమనార్హం. కాగా, చిన్నపరెడ్డిని బీజేపీలోకి రావాలని ఆ పార్టీ ముఖ్యనేతలు ఇటీవల సంప్రదించగా.. ఇన్నాళ్లుగా ఆయన ఎటూ తేల్చకుండా తాజాగా బీఆర్‌ఎస్‌ను వీడటం చర్చనీయాంశమైంది. ఇప్పటికే హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీలో చేరగా.. ఆయనను కమలం పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే సైదిరెడ్డి అభ్యర్థిత్వంపై బీజేపీ పాత నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చిన్నపరెడ్డి బీజేపీలో చేరితే.. సైదిరెడ్డిని మార్చి ఆయనకు టికెట్ ఇస్తారని, ఆ హామీతోనే పార్టీలో చేరుతున్నారని రాజకీయవర్గాల్లో చర్చ సాగుతోంది. కాగా, ఒకటి రెండు రోజుల్లో తన భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని చిన్నపరెడ్డి తెలిపారు.

బీఆర్‌ఎస్ నేతలకు టికెట్లు ఎలా ఇస్తారు?: వీహెచ్

హైదరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలు బీఆర్‌ఎస్ వాళ్ల వద్దనుకునే కాంగ్రెస్‌ను గెలిపించారని, మళ్లీ ఆ పార్టీ వాళ్లను చేర్చుకుని టిక్కెట్లు ఇవ్వడం ఏంటని పార్టీ సీనియర్ నేత వి.హన్మంతరావు ప్రశ్నించారు. వాళ్లు పార్టీలో చేరుతుంటే.. కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. పార్టీ కోసం ఇన్నేళ్లుగా కష్టపడుతున్న వారికి న్యాయం చేయకుండా, కొత్తగా వచ్చిన బీఆర్‌ఎస్ నేతలకు టికెట్లు ఇవ్వడం సరికాదన్నారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సీఎం రేవంత్‌ను కలిసి వివరించాలని అనుకున్నానని, కానీ తనకు ఆయన్ను కలిసే అవకాశం రావట్లేదన్నారు. సీఎం స్థానంలో ఉన్న రేవంత్‌రెడ్డి దగ్గరకే ఎవరైనా రావాలి కానీ.. ఆయన బీఆర్‌ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి పార్టీలోకి ఆహ్వానించడం సరైంది కాదన్నారు. తాను ఎవరికీ వ్యతిరేకం కాదని, ఎవ్వరికీ అన్యాయం జరగొద్దన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీఎంను కోరారు. కాగా, దేశంలో ఎన్నికలు ఏకపక్షంగా జరిగేలా బీజేపీ కుట్ర పన్నుతోందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఆరోపించారు. ప్రతిపక్షాలు ఎన్నికలపై దృష్టి సారించకుండా.. ఆయా పార్టీలు, పార్టీ నేతలపైన సీబీఐ, ఈడీ, ఐటీలను ప్రయోగిస్తోందని ఆరోపించారు.

స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో క్విడ్ ప్రో కో!

» విచారణ జరిపించాలని సీఎంకు సీపీఎం లేఖ

హైదరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ మెయిన్ రోడ్డు మీదుగా నిర్మించిన నాయిని నర్సింహారెడ్డి స్టీల్ బ్రిడ్జి అంచనా వ్యయం రూ.426కోట్ల నుంచి రూ.565కోట్లకు పెరగడంపై సీపీఎం అనుమానం వ్యక్తం చేసింది. వ్యయం రూ.139కోట్లు పెరగడంపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌ను కోరింది. ఈ మేరకు ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ శనివారం రేవంత్‌కు లేఖ రాశారు. ఏడాదిలోనే అంచనా వ్యయాన్ని భారీగా పెంచిన నేపథ్యంలో 'క్విడ్ ప్రో కో' జరిగిందని అనుమానం ఉందన్నారు. ఒప్పందం ప్రకారం బ్రిడ్జి నిర్మాణ పనులు 2020 అక్టోబరులో ప్రారంభమై 2022 అక్టోబరుకల్లా పూర్తి కావల్సి ఉండగా, 10 నెలలు ఆలస్యంగా పనులు పూర్తి చేశారని లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రామ్‌నగర్ నుంచి బాగ్‌లింగంపల్లి వరకు నిర్మించతలపెట్టిన ఫ్లైఓవర్ వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకపోగా రూ.100కోట్ల ప్రజాధనం వృథా అవుతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆ ఫ్లైఓవర్ నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలన్నారు.

ఆర్టీసీ కార్మికుల బకాయిలపై పునరాలోచించాలి

» ఆర్టీసీ బోర్డు మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్ రావు

హైదరాబాద్, మార్చి23 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికులకు 2017 ఏప్రిల్ నుంచి 2024 ఏప్రిల్ నాటి ఏడేళ్ల బకాయిలను పదవీ విరమణ సందర్భంలో చెల్లించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని ఆర్టీసీ బోర్డు మాజీ డైరెక్టర్ ఎం. నాగేశ్వర్‌రావు శనివారం కోరారు. ఉద్యోగుల విషయంలో సమన్యాయం పాటించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన ఆర్టీసీ కార్మికులకు కేవలం 21 శాతం మాత్రమే ఫిట్‌మెంట్ ప్రకటించడం అన్యాయమన్నారు. 2020 ఏప్రిల్ నుంచి హెచ్‌ఆర్‌ఏ 30 నుంచి 24 శాతానికి తగ్గించడం దారుణమని పేర్కొన్నారు. 2017 ఏప్రిల్ నుంచి పెరగవలసిన అలవెన్స్‌లను విస్మరించడం కార్మికుల పట్ల వివక్షకు నిదర్శనమని నాగేశ్వర్‌రావు వ్యాఖ్యానించారు.

పోలీసుల వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

పరిగి/ అనంతగిరి/ పెన్‌పహాడ్, మార్చి 23: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో శనివారం పెద్ద మొత్తంలో నగదు దొరికింది. వికారాబాద్ జిల్లా పరిగిలోని కోర్టు చౌరస్తాలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. పరిగిలోని సయ్యద్‌వాడకు చెందిన ఎండీ హనీఫ్, ఇస్మాయిల్ సరైన పత్రాలు లేకుండా తమ వాహనంలో రూ.6.54లక్షలను తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే సూర్యాపేట జిల్లాలో శనివారం రూ.20లక్షల విలువైన దుస్తులు, రూ.57,600నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ చెక్‌పోస్టు వద్ద ఖమ్మం నుంచి కోదాడకు అక్రమంగా రెండు డీసీఎంలలో తరలిస్తున్న సుమారు రూ.20లక్షల విలువైన దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.అదేవిధంగా పెన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో చేపట్టిన వాహన తనిఖీల్లో ఓ వాహనం నుంచి ఎటువంటి ఆధారాలు లేని రూ.57,600 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మంత్రి పొన్నంను బర్తరఫ్ చేయాలి

» ఆర్డీవో, తహసీల్దార్‌ను బలి చేస్తున్నారు: కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, మార్చి 23: "హుజూరాబాద్ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టే చర్యలు ప్రజా తీర్పునకు వ్యతిరేకంగా ఉంటున్నాయి. స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయవద్దంటూ ఆర్డీవో, తహసీల్దార్లతో మంత్రి మాట్లాడటం సిగ్గుచేటు. పొన్నంను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి" అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్‌లోని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో మీడియాతో కౌశిక్‌రెడ్డి మాట్లాడారు. ఆర్డీవో, తహసీల్దార్‌ను ఎందుకు బలిచేద్దామనుకుంటున్నారో చెప్పాలన్నారు. ఆర్డీవో తనకు ఫోన్ కాల్ చేసినట్లు చేసినట్లు రుజువు చేస్తే తాను దేనికైనా సిద్ధమే అంటూ మంత్రి పొన్నంకు సవాల్ చేశారు. మంత్రి కార్యాలయం నుంచే ఆడియో లీక్ అయిందని, ఆ విషయం మంత్రికి తెలియకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.



ఆర్ట్ గ్యాలరీలో 'ఆంధ్రజ్యోతి' మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ చిత్రాన్ని తిలకిస్తున్న సందర్శకులు

మీడియా రంగ దిగ్గజాల చిత్ర ప్రదర్శన

హైదరాబాద్ సిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రోజువారీ జీవితాలపై మీడియా చూపుతున్న ప్రభావం అందరికీ తెలిసిందే. ఆ మీడియా రంగ దిగ్గజాలను భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలపాలనే ప్రయత్నంలో వారి లైఫ్‌సైజ్ ఆయిల్ పోట్రెయిట్‌లతో చిత్రకారుడు విక్రమ్ రాజ్ రూపొందించిన చిత్రాలతో ఐకానో ఫ్రేమ్-2024 పేరిట మాదాపూర్‌లోని 'స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్'లో ఓ ప్రదర్శన ఏర్పాటు చేశారు. 'ఆంధ్రజ్యోతి' మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ సహా పలు మీడియా సంస్థల అధినేతల 15పోట్రెయిట్‌లను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. నాలుగు రోజులపాటు ఈ ప్రదర్శన జరుగుతుందని, ఆరు నెలలు కష్టపడి వీటిని తీర్చిదిద్దామని విక్రమ్ తెలిపారు.

ఉచిత ఇసుకకు అడ్డంకులొద్దు!

» సొంత ఇళ్లు, నిర్మాణాలు చేపట్టే ప్రజలు ఫ్రీగా ఇసుక తీసుకెళ్లొచ్చు
» అధికారులు అడ్డుకోవద్దు
» గ్రామాలు, మండలకేంద్రాల్లోని వారికి చాన్స్
» ఇందిరమ్మ ఇళ్లకూ ఫ్రీ
» రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు
» 1, 2, 3 క్యాటగిరీ ఇసుక రీచ్‌లకు వర్తింపు

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో స్థానికులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఉచితంగా అందించాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్‌దత్ ఎక్కా శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానికంగా నిర్మాణాలు చేపడుతున్న వారికి ఇసుకను ఉచితంగా అందించాలని నిబంధనలు (2015 నాటి ఇసుక రవాణా మార్గదర్శకాలు) ఉన్నప్పటికీ.. పోలీసు, రెవెన్యూ సిబ్బంది తమను అడ్డుకుంటున్నారంటూ పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారుల చర్యలతో ఇసుక దొరక్క ఇళ్ల నిర్మాణాలకు ఆటంకం ఏర్పడుతుందని ప్రజలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్వస్థలాల్లో సొంత ఇంటి నిర్మాణం కోసం, సొంత అవసరాల కోసం స్థానిక ప్రజలు, మండల కేంద్రాల్లోని ప్రజలు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చని పేర్కొంది. 1, 2, 3 క్యాటగిరీల్లో ఉన్న ఇసుక రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుకను తీసుకెళ్లేందుకు అనుమతిస్తున్నామని తెలిపింది. స్థానికంగా ఉన్న వాగులు, వంకల్లోని రీచ్‌లన్నీ 1, 2, 3 క్యాటగిరీ కిందికే వస్తాయి. గోదావరి, కృష్ణా నదుల ఇసుక రీచ్‌లు, మున్నేరు లాంటి పెద్ద ఉపనదుల్లోని రీచ్‌లు తప్ప ఇతర స్థానిక వాగులు, చిన్న ఉపనదుల రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుకను తీసుకెళ్లే వెసులుబాటు ఈ ఉత్తర్వులతో ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక కొరత లేకుండా, నిర్మాణాలు ఆగకుండా చూడాలని ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది. రహదారుల నిర్మాణం, పేదల కోసం ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు, ఇతర ప్రభుత్వ పథకాలకూ ఇసుకను ఉచితంగా అందించాలని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించింది.



100 రోజుల పాలనకు 'ఓటు'

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనుంది. గత పదేళ్ల కాలంలో సాధారణ ప్రజలకు దరిదాపుల్లోనూ లేని ప్రగతిభవన్‌ను 'మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్'గా మార్చి.. ప్రజల సమస్యలను నేరుగా వినడంతో పాటు ప్రజాపాలనను పునరుద్ధరించామని ప్రజలకు వివరించనుంది. హామీలను అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించడానికి వీలుగా కమిటీలు కూడా వేయనుంది. లోక్‌సభ, అసెంబ్లీ, బూత్‌స్థాయిల్లో కమిటీలు వేసి.. ప్రతీ ఇంటికీ, ప్రతీ ఓటరుకు వంద రోజుల పాలనను వివరించి, ఓటు అడగాలని నిర్ణయించింది. ఇక బూత్‌స్థాయిలో ప్రభావవంతంగా పనిచేసి, కాంగ్రెస్‌కు అత్యధికంగా ఓట్లు రాబట్టినవారికి 'ఇందిరమ్మ' కమిటీల్లో చోటు కల్పించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రకటించారు. అంతేకాకుండా నామినేటెడ్ పదవుల్లో వారికి అవకాశం ఇస్తామని సంకేతాలిచ్చారు. ఇక పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన పలు సర్వేల ఫలితాలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలతలు ఉన్నట్లు స్పష్టం చేశాయి. ఏ సర్వేలు చూసినా.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 10-14 ఎంపీ స్థానాలు వస్తాయని చెబుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కూడా 14 స్థానాలకు తగ్గకుండా దక్కించుకుంటామని ధీమాతో ఉన్నారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ కూడా బలహీనపడటంతో ఆశించిన స్థాయిలోనే పార్లమెంట్ స్థానాలపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది. ఇక ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేసుకునే పరిమితి పెంచడం, 200 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు త్వరలోనే ప్రతీ నియోజకవర్గానికి 3,500 దాకా ఇళ్లను పేద వర్గాలకు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని నిర్ణయించడం, ధరణి కారణంగా ఉత్పన్నమైన భూ సమస్యలను క్రమంగా పరిష్కరించడం, గ్రూప్-1 పోస్టులను పెంచడం, మెగా డీఎస్సీని ప్రకటించడం, 30 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన వంటి అంశాలు తమకు అనుకూలతను పెంచుతాయని కాంగ్రెస్ నమ్మకంతో ఉంది.

కాంగ్రెస్ సెంటిమెంట్‌గా 'తుక్కుగూడ'

తెలంగాణ కాంగ్రెస్‌కు తుక్కుగూడ ఎన్నికల సెంటిమెంట్‌గా మారిపోయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్నీ ఇక్కడి నుంచే ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహణకు ప్లాన్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. దానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీలను ఆహ్వానించింది. పాంచ్ న్యాయ్ (ఐదు గ్యారెంటీలు) పేరిట పార్టీ మేనిఫెస్టోను తెలుగులో ఈ సభలో విడుదల చేయనున్నారు. తుక్కుగూడ సభకు హాజరయ్యేందుకు రాహుల్‌గాంధీ, ఖర్గేలు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారని, వారు ఇచ్చే తేదీలను బట్టి సభకు ఏర్పాట్లు జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉన్న నేపథ్యంలో ఆయన సమయాన్ని బట్టి ఏప్రిల్ రెండో వారంలో సభ నిర్వహించే అవకాశమూ ఉందని వెల్లడించాయి. కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. తుక్కుగూడ సభ నుంచే ఉధృతం చేసిన సంగతి తెలిసిందే. సీడబ్ల్యూసీ సమావేశాల ముగింపుగా సెప్టెంబరు 17ను సందర్భంగా చేసుకుని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ఖర్గే తదితరులు అసెంబ్లీ ఎన్నికల శంఖారవాన్ని మోగించిన సంగతి తెలిసిందే. ఆ సభలో అగ్రనేతలు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, సభ విజయవంతం తదితర అంశాలు.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడానికి బాట వేశాయి. దీన్ని సెంటిమెంటుగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల శంఖారవాన్నీ తుక్కుగూడ సభ వేదికగానే మోగించాలని ప్లాన్ చేశారు.


మంచిరోజుల్లేవు!

» హోలీ తర్వాతే మేయర్ చేరిక

బంజారాహిల్స్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఆమె తండ్రి రాజ్యసభ సభ్యుడు కె కేశవరావు కాంగ్రెస్‌లో చేరిక వాయిదా పడింది. ప్రస్తుతం మంచి రోజులు లేకపోవడంతో హోలీ తర్వాత చేరిక ఉంటుందని మేయర్ సన్నిహితులు చెబుతున్నారు. ఈ నెల 22న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి స్వయంగా బంజారాహిల్స్‌లోని మేయర్ నివాసానికి వెళ్లి మంతనాలు జరిపి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ఇంకా రెండేళ్ల పదవీ కాలం ఉన్న నేపథ్యంలో ఆమె పదవికి ఢోకా ఉండదని కాంగ్రెస్ అధిష్ఠానం హామీ ఇచ్చింది. ఫలితంగా పార్టీలో చేరేందుకు మేయర్ సుముఖత చూపారు. శనివారమే మేయర్ కాంగ్రెస్‌లో చేరనున్నారని ప్రచారం జరిగినా మంచి రోజులు లేకపోవడంతో హోలీ తరువాత చేరితేనే మేలు జరుగుతుందని ఆమె కుటుంబసభ్యులు భావిస్తున్నారు. ఈ మేరకు 27న ఆమె పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లూ ఆమెతోపాటు కాంగ్రెస్‌లో చేరుతారని సమాచారం. అయితే ఆమె డివిజన్ ఉన్న ఖైరతాబాద్ నియోజకవర్గంతో పాటు పక్కనే ఉన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి కార్పొరేటర్లను పార్టీలో చేర్పాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఖైరతాబాద్‌కు చెందిన కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా లేరని తెలిసింది.

200, 500 నోట్లు రద్దు చేస్తే జగన్ కథ సమాప్తం

» టీడీపీ వర్క్‌షాప్‌లో చంద్రబాబునాయుడు
» ఏపీలో 160 సీట్లు కూటమివేనని వెల్లడి



అమరావతి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రూ.200, రూ.500 కరెన్సీ నోట్లను రద్దు చేస్తే వైఎస్ జగన్ కథ ముగిసిపోతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇసుక, మద్యం, గనుల నుంచి దోపిడీ చేసిన రూ.లక్షల కోట్ల డబ్బు జగన్ దగ్గర గుట్టలుగా పోగైందని ఆరోపించారు. ఆ డబ్బుతో ఏమైనా చెయ్యగలనని జగన్ విర్రవీగుతున్నాడని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు పొందిన అభ్యర్థులకు శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్యనేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా వస్తాడని తాను ఏనాడూ ఊహించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 160 సీట్లు గెలవడం ఖాయమన్నారు. కడప సహా 24 లోక్‌సభ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రం, ప్రజల భవిష్యతు కోసమే బీజేపీ, జనసేనతో పొత్తు పెట్టుకున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ వైసీపీ బతుకుతోందని ఎద్దేవా చేశారు. విశాఖ డ్రగ్స్ కేసును టీడీపీకి అంటగట్టేందుకు వైసీపీ విశ్వప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. బ్రెజిల్ అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తికి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏదో ప్రధాన మంత్రిలా శుభాకాంక్షలు చెప్పారని, ఇప్పుడు అదే బ్రెజిల్ నుంచి డ్రగ్స్ వచ్చాయన్నారు. వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, కానీ వలంటీర్లు వైసీపీకి కొమ్ముకాస్తే ఊరుకోమని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఉగాది తర్వాత కేసీఆర్ రోడ్‌షో

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. నల్లగొండ నుంచి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డిని, భువనగిరి నుంచి క్యామ మల్లేశ్‌ను అభ్యర్థులుగా ఖరారు చేశారు. తాజాగా ప్రకటించిన 3 స్థానాలు కలిపి మొత్తం 16 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది. దీంతో హైదరాబాద్ స్థానానికి మాత్రమే అభ్యర్థి ఎంపిక మిగిలి ఉంది. బీసీ సామాజికవర్గానికి చెందిన శ్రీకాంత్‌ను హైదరాబాద్ అభ్యర్థిగా పార్టీ పెద్దలు దాదాపుగా ఖరారు చేసినప్పటికీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. సికింద్రాబాద్ నుంచి ఎవరిని బరిలో నిలపాలనే దానిపై బీఆర్‌ఎస్ అధిష్ఠానం తీవ్రస్థాయిలో చర్చలు జరిపింది. రెండు మూడు పేర్లు పరిశీలించినప్పటికీ చివరికి పద్మారావు గౌడ్ పేరును ఖరారు చేసింది. ఆ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ కార్యకర్తలతో పూర్తిస్థాయిలో చర్చించిన అనంతరం పద్మారావును ఖరారు చేశారు. ఉద్యమకాలం నుంచి ఇప్పటివరకు పార్టీకి విధేయుడిగా ఉన్న పద్మారావుగౌడ్.. అందరివాడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. సికింద్రాబాద్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన, నిబద్ధత కలిగిన నేతగా ఆ ప్రాంత ప్రజలు, బస్తీ వాసులందరికీ 'పజ్జన్న'గా సుపరిచితుడైన పద్మారావుగౌడ్‌ను సరైన అభ్యర్థిగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కాగా, తనను లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించిన అధినేత కేసీఆర్‌కు పద్మారావు కృతజ్ఞతలు తెలిపారు.

16 స్థానాలకు అభ్యర్థులు వీరే..

ఖమ్మం	నామా నాగేశ్వర్‌రావు
మహబూబాబాద్	మాలోత్ కవిత
కరీంనగర్	బోయినపల్లి వినోద్‌కుమార్
పెద్దపల్లి	కొప్పుల ఈశ్వర్
మహబూబ్‌నగర్	మన్నె శ్రీనివాస్‌రెడ్డి
చేవెళ్ల	కాసాని జ్ఞానేశ్వర్
వరంగల్	కడియం కావ్య
నిజామాబాద్	బాజిరెడ్డి గోవర్ధన్
జహీరాబాద్	గాలి అనిల్‌కుమార్
ఆదిలాబాద్	ఆత్రం సక్కు
మల్కాజిగిరి	రాగిడి లక్ష్మారెడ్డి
నాగర్‌కర్నూల్	ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్
సికింద్రాబాద్	పద్మారావుగౌడ్
భువనగిరి	క్యామ మల్లేశ్
నల్లగొండ	కంచర్ల కృష్ణారెడ్డి
మెదక్	వెంకట్రామిరెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సభలు

» ఆదివాసీ కాంగ్రెస్ సమావేశంలో నిర్ణయం

లోక్‌సభ నియోజకవర్గాల వారీగా గిరిజన సభలను ఏర్పాటు చేయాలని ఆదివాసీ కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయ కర్తల సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గం వారీగా సమావేశాలు నిర్వహించాలని, లోక్‌సభ నియోజకవర్గం స్థాయిలో బహిరంగ సభలు నిర్వహించాలని సూచించారు.

ఖమ్మం, వరంగల్ స్థానాలపై స్పష్టత!

» జలగం, ఆరూరికి బీజేపీ ఎంపీ టికెట్లు!
» ఒకవేళ కమ్మ వర్గం నేత చేరితే.. ఆయనకే ఖమ్మం టికెట్
» నేడు ఐదో జాబితా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మిగిలిన రెండు సీట్లతో పాటు ఏపీలో పోటీ చేసే లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై బీజేపీ అధిష్ఠానం స్పష్టతకు వచ్చినట్లు తెలిసింది. శనివారం ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ అధ్యక్షతన పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం జరిగింది. అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, గడ్కరీతో పాటు ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఏపీతో పాటు తెలంగాణ, యూపీ, బిహార్, ఒడిశా, రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర, బెంగాల్, కేరళ, కర్ణాటక అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిసింది. బీజేపీ ఇప్పటికే నాలుగు జాబితాలు ఇవ్వగా, ఐదో జాబితాను ఆదివారమే వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ఇందులో ఏపీలో పోటీ చేయబోయే 6 ఎంపీ స్థానాలూ ఉన్నాయి. హోలీ ముందు ఎందుకని భావిస్తే మాత్రం బుధ లేదా గురువారాల్లో విడుదల చేస్తారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు 291 మంది అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. తెలంగాణలో 17 స్థానాలకు గాను 15 సీట్లకు అభ్యర్థులను వెల్లడించింది. మిగిలింది ఖమ్మం, వరంగల్ మాత్రమే. వీటికి వచ్చే జాబితాలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇటీవల బీఆర్‌ఎస్ నుంచి చేరిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు వరంగల్ టికెట్ దక్కినట్లే. ఖమ్మం నుంచి మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ బరిలో దిగుతారని తెలిసింది. అయితే, అక్కడ బీఆర్‌ఎస్‌కు చెందిన బలమైన కమ్మ సామాజికవర్గ నాయకుడి కోసం కాషాయ పార్టీ ప్రయత్నం చేస్తోంది. ఆయననైతే గెలిచే అవకాశం ఉండడంతో గట్టిగా దృష్టిసారించినట్లు సమాచారం. ఇప్పటికే చర్చలు కూడా జరిపినట్లు తెలిసింది. ఒకవేళ ఆ నాయకుడు సుముఖత వ్యక్తం చేస్తే ఖమ్మం అభ్యర్థి ప్రకటనను వాయిదా వేసే అవకాశం ఉంది. నిరాకరిస్తే మాత్రం ఐదో జాబితాలోనే జలగం వెంకట్రావ్‌ను ఖాయం చేస్తారని పార్టీ వర్గాలు పేర్కొన్నారు. ఇక సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరించాలని, గెలిచే అవకాశం ఉన్నవారికే ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. అసమ్మతికి తావివ్వొద్దని, అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని పేర్కొన్నారు.

ఏపీలో ఆరు లోక్‌సభ స్థానాలకు..

టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా ఏపీలో పోటీ చేయనున్న 10 అసెంబ్లీ, 6 లోక్‌సభ స్థానాల అభ్యర్థులపై బీజేపీ స్పష్టతకు వచ్చినట్లు తెలిసింది. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, సీనియర్ నేత సోము వీర్రాజుతో ఆ పార్టీ ఎన్నికల ఇంచార్జులు అరుణ్‌సింగ్, సిద్ధార్థనాథ్ శనివారం భేటీ అయ్యారు. అభ్యర్థుల జాబితాను హైకమాండ్‌కు అందించినట్లు తెలిసింది. ఏపీలో తిరుపతి, అనకాపల్లి, అరకు, రాజమహేంద్రవరం, నరసాపురం, విజయనగరంలో పోటీ చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు సమాచారం. విజయనగరంను టీడీపీకి కేటాయిస్తే మాత్రం రాజంపేట బరిలో నిలవాలని చూస్తోంది.

వేసవి భత్యానికి మంగళం?

మూడేళ్లుగా ఉపాధి కూలీలకు అందని అదనపు వేతనం

» వేసవి భత్యంపై ఈఏడాది ఇంకా రాని ఉత్తర్వులు
» సాఫ్ట్‌వేర్‌లోనూ లేని వేసవి భత్యం చెల్లింపు సమాచారం
» ఆర్థికంగా నష్టపోతున్న కూలీలు
» ప్రభుత్వం పట్టించుకోవాలని వినతి



వికారాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉపాధి హామీ కూలీలకు వేసవిలో చెల్లించే అదనపు భత్యంను పూర్తిగా నిలిపివేశారా ? వేసవిలో కూలీలను ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన ఈ విధానానికి మంగళం పాడారా ? అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఈ అదనపు భత్యం చెల్లింపులు రాష్ట్రంలో మూడేళ్లుగా నిలిచిపోయాయి. ఈ ఏడాది అయినా అమలు చేస్తారనుకుంటే అదనపు భత్యానికి సంబంధించి ఇప్పటిదాకా ఎలాంటి మార్గదర్శకాలు జారీ కాలేదు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్న ఉపాధి కూలీలు అదనపు భత్యాన్ని చెల్లించి తమకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత ఫిబ్రవరి నుంచి మే నెల వరకు రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతుంటాయి. అయితే, ఈ సమయంలో ఎండల తీవ్రత అధికం ఉంటుంది. దీంతో ఉపాధి పనులకు వచ్చే కూలీలకు సాధారణంగా చెల్లించే వేతనానికి మరికొంత మొత్తాన్ని అదనంగా చేర్చి చెల్లింపులు చేసేవారు. ఫిబ్రవరి నెలలో 20 శాతం, మార్చిలో 25 శాతం, ఏప్రిల్, మే నెలల్లో 30 శాతం, జూన్ నెలలో 25 శాతం అదనంగా భత్యంగా చెల్లించేవారు. దీంతో ఫిబ్రవరి నుంచి జూన్ నెల వరకు పని చేసే కూలీలు అదనపు ఆదాయం పొందేవారు. అదనంగా భత్యం వస్తుండడంతో ఈ సీజన్‌లో పనికి వచ్చే కూలీల సంఖ్య కూడా అధికంగా ఉండేది. పనులు వేగంగా జరిగేవి. కానీ, కూలీలకు వేసవిలో చెల్లించే అదనపు భత్యం మూడేళ్లుగా అమలు కావడం లేదు. ఈ ఏడాది ఇప్పటిదాకా ఎలాంటి మార్గదర్శకాలు లేవు. పైగా, ఉపాధి హామీ పథకం ప్రారంభించినప్పటి నుంచి కార్యకలాపాలు కొనసాగించిన సాఫ్ట్‌వేర్‌కు బదులుగా కొత్తగా ఎన్‌ఐసీ సాఫ్ట్‌వేర్‌కు మార్చారు. వేసవి భత్యం చెల్లింపునకు సంబంధించిన ఆప్షన్ ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌లో లేదు. దీంతో ఈసారి కూడా ఉపాధి కూలీలకు వేసవి భత్యం చెల్లింపు లేనట్టేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రూ.65 కోట్ల దాకా నష్టపోతున్న కూలీలు..

వేసవి అదనపు భత్యం చెల్లింపులు నిలిపివేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కూలీలు ఒక్కో సీజన్‌కు రూ.65 కోట్లు వరకు నష్టపోతున్నారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద ప్రతి కూలీకి ఏడాదికి వంద రోజులు పని కల్పించాలి. ఉదాహరణకు వికారాబాద్ జిల్లాను తీసుకుంటే.. జిల్లాలోని 566 గ్రామ పంచాయతీల్లో 1,82,794 జాబ్ కార్డులు ఉండగా, వాటిల్లో 3,75,638 మంది కూలీలు నమోదయ్యారు. జిల్లాలో 1.34 లక్షల వరకు యాక్టివ్ జాబ్ కార్డులు ఉండగా 2.54 లక్షల మంది కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి పనులకు 44,744 మంది కూలీలు పాల్గొంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం కూలీలకు 62,83,158 రోజుల పని కల్పించాలనే లక్ష్యం ఉండగా, ఈనెల 18వ తేదీ వరకు 57,13,609 పని రోజుల ఉపాధి కల్పించగలిగారు. జిల్లాకు కేటాయించిన పని రోజుల లక్ష్యంలో 90.93 శాతం పూర్తి చేయగలిగారు. జిల్లాలో ఇప్పటి వరకు 5,029 కుటుంబాలకు 100 రోజుల పని దినాలు కల్పించారు. జిల్లాలో కూలీలు సరాసరి వేతనంగా రూ.186.96 పొందుతుండగా ఈ ఏడాది ఇప్పటిదాకా రూ.106.82 కోట్ల విలువైన పని రోజులు పూర్తి చేశారు. అయితే, అదనపు భత్యం నిలిపివేయడంతో వేసవి సీజన్‌లో ఒక్క వికారాబాద్ జిల్లాలోనే ఉపాధి కూలీలు సుమారు రూ.2 కోట్ల వరకు వేతనం నష్టపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇది రూ.55 నుంచి రూ.65 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

మెట్రో ఎండీకి మేనేజర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రదానం



మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న ఎన్వీఎస్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మక హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(హెచ్‌ఎంఏ) మేనేజర్ ఆఫ్ ది ఇయర్-2023-24 అవార్డు లభించింది. శుక్రవారం రాత్రి ఆయన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్వీఎస్ రెడ్డి 40 ఏళ్లకు పైగా వివిధ ప్రభుత్వ సంస్థల ద్వారా రాష్ట్రంలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేశారని కొనియాడారు. ప్రపంచంలోనే అతి పొడవైన మెట్రో ప్రాజెక్టును నగరంలో నిర్మించేందుకు ఎంతో కృషి చేశారని, నిర్మాణ సమయంలో తలెత్తిన సమస్యలను ఆయన సానుకూలంగా పరిష్కరించారన్నారు. మెట్రో స్టేషన్లపై సౌర ఫలకాల ఏర్పాటు ద్వారా ప్రాజెక్టుకు అవసరమైన 12% విద్యుత్ ఉత్పత్తి చేసి, కర్బన ఉద్గారాలను 3.34 లక్షల టన్నుల వరకు తగ్గించారని తెలిపారు. అలాగే 14.47 కోట్ల లీటర్ల ఇంధనాన్ని ఆదా చేయడం లాంటి వినూత్న కార్యక్రమాలను ఆయన చేపట్టారని ప్రశంసించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఏ అధ్యక్షుడు జయవంత్ నాయుడు, హెచ్‌సీయూ వీసీ, ప్రొఫెసర్ బీజే రావు, మిస్సైల్, స్ట్రాటజిక్ సిస్టమ్ డైరెక్టర్ జనరల్ రాజాబాబు పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుంచి టీఎస్‌ఎస్పీ కానిస్టేబుళ్ల శిక్షణ

హైదరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పోలీస్‌శాఖలో ఖాళీల భర్తీ ప్రక్రియలో భాగంగా ఇటీవల ఎంపికైన టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏప్రిల్ 1 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఫేజ్-1లో ఇప్పటికే సివిల్, ఏఆర్ తదితర విభాగాల అభ్యర్థులకు శిక్షణ ప్రారంభం కాగా, శిక్షణ కేంద్రాలు సర్దుబాటు కావడంతో ఫేజ్-2లో టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన 4250 మంది కేడెట్లకు శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నారు. ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇదివరకే నియామక పత్రాలు అందజేశారు. టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ అభ్యర్థులు శిక్షణకు సంబంధించిన సమాచారం అధికారిక వెబ్‌సైట్ https://tssp.telangana.gov.in/లో పొందవచ్చని శిక్షణ విభాగం చీఫ్ అభిలాష బిస్త్ ఒక ప్రకటనలో తెలిపారు.

హోలీ సందర్భంగా మద్యం దుకాణాలు బంద్

- నేటి సాయంత్రం నుంచి 26 ఉదయం వరకు

హైదరాబాద్ సిటీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): హోలీ సందర్భంగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మద్యం షాపులు బంద్ కానున్నాయి. రాచకొండ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులపై ఆంక్షలుంటాయని తెలిపారు. అదేవిధంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సోమవారం తెల్లవారుజామునుంచి మంగళవారం ఉదయం 6 గంట ల వరకు ఆంక్షలుంటాయని కమిషనర్ మహంతి వెల్లడించారు. వైన్‌షాపులు, కల్లు దుకాణాలు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లపై ఆంక్షలుంటాయని వివరించారు. ఇష్టం లేని వారిపై రంగులు చల్లడం.. వాహనాలపై వెళ్లే వారిపై రంగులు వేయడం నిషేధమని కమిషనర్లు పేర్కొన్నారు.

ఆర్ అండ్ బీలో రోడ్స్ ఈఎన్సీ రాజీనామా

- ప్రభుత్వ ఆమోదం.. ఆలస్యంగా వెలుగులోకి
- రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ పోస్టు నుంచీ రిలీవ్

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖలోని రహదారుల విభాగం ఇన్‌చార్జి ఈఎన్సీ(ఇంజనీర్ ఇన్ చీఫ్) పి.రవీందర్‌రావు తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను ఆమోదించిన ప్రభుత్వం.. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ బాధ్యతల నుంచి కూడా ఆయన్ను రిలీవ్ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు మార్చి 14నే జారీ అయ్యాయి. కానీ, ఈ అంశం ఆలస్యంగా బయటికొచ్చింది. అయితే, రహదారుల విభాగానికి ఈఎన్సీగా ఎవరు వస్తారనే విషయం ప్రస్తుతం ఆ శాఖలో చర్చనీయాంశమైంది. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి వివిధ శాఖలకు చెందిన కొందరు అధికారులు బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారు. కొందరు రాజీనామాలు చేస్తుంటే, కొందరు దీర్ఘకాలిక సెలవులపై వెళుతున్నారు. ఇందులో భాగంగానే ఆర్ అండ్ బీలోని రహదారుల విభాగం ఇన్‌చార్జి ఈఎన్సీ రవీందర్‌రావు, భవనాలు, నేషనల్ హైవేస్ విభాగం ఈఎన్సీ గణపతిరెడ్డి తమను పదవుల నుంచి రిలీవ్ చేయాలని గత ఏడాది డిసెంబరులోనే ఆ శాఖ సెక్రటరీకి లేఖలు పంపారు. అదే సమయంలో శాఖకు కొత్త మంత్రి రావడంతో వారి ప్రతిపాదన పెండింగ్‌లో ఉండిపోయింది. చివరికి రవీందర్‌రావు రాజీనామాకు ఆమో దం లభించింది. ఇక భవనాలు, నేషనల్ హైవేస్ విభాగం ఈఎన్సీ గణపతి రెడ్డి అంశంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం జరిగిన సచివాలయం, అమరుల స్థూపం, అంబేడ్కర్ విగ్రహం ప్రాజెక్టుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నిర్మాణాలన్నీ భవనాల విభాగం పరిధిలోకే వస్తాయి. దాంతో గణపతిరెడ్డిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని ఆ శాఖలో చర్చ జరుగుతోంది.

పంటనష్టంపై కొనసాగుతోన్న సర్వే

- జొన్న, మొక్కజొన్న, మామిడి, వరి పంటలకు అధికంగా నష్టం వాటిల్లినట్టు గుర్తింపు

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల జరిగిన పంటనష్టాన్ని తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే కొనసాగుతోంది. ఇందుకోసం వ్యవసాయ శాఖ మండలాలు, క్లస్టర్లు, గ్రామాల వారీగా అధికారులను నియమించింది. ఆయా అధికారులు దెబ్బతిన్న పొలాల వద్దకు వెళ్లి రైతులతో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరిస్తున్నారు. ఆయా వివరాలను ప్రభుత్వ సూచనల మేరకు వ్యవసాయ శాఖకు చెందిన క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట, మెదక్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, ఆదిలాబాద్, సంగారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లో అధికారులు శనివారం సర్వే చేశారు. ఈదురుగాలుల వల్ల జొన్న, మొక్కజొన్న, మామిడి, వరి పంటలు అధికంగా నేలవాలినట్టు గుర్తించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉన్న సర్వే నెంబర్లలో రైతులు ఏ సర్వే నెంబర్‌లో ఏ పంటను, ఎంత విస్తీర్ణంలో సాగుచేశారనే వివరాలను కూడా అధికారులు పొందుపర్చుతున్నారు. కాగా, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.

యూటీఎస్ యాప్, ఏటీవీఎంల ద్వారా 44% అన్-రిజర్వ్‌డ్ టికెట్ల కొనుగోలు

- స్మార్ట్ బుకింగ్ పై పెరుగుతున్న ఆసక్తి: దక్షిణమధ్య రైల్వే

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): అన్‌రిజర్వ్‌డ్ టికెట్ల కోసం బుకింగ్ కౌంటర్‌ల వద్ద క్యూ లైన్‌లో నిరీక్షించే అవసరంలేకుండా ప్రవేశపెట్టిన ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు(ఏటీవీఎం), యూటీఎస్ యాప్ ద్వారా 44% టికెట్లు విక్రయించినట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. పండగలు, సెలవులు, రద్దీ కాలంలో బుకింగ్ కోసం ప్రయాస పడవలసిన అవసరం లేకపోవడంతో ప్రయాణికులు అన్‌రిజర్వ్‌డ్ టికెట్లను పొందడానికి ఏటీవీఎం, యూటీఎస్ యాప్‌లను వినియోగించడంపై ఆసక్తి చూపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దక్షిణమధ్య రైల్వే జోన్ పరిధిలోని 147 ప్రధాన రైల్వేస్టేషన్లలో 300ల ఏటీవీఎంలు అందుబాటులో ఉన్నాయని, ఇదీగాక కౌంటర్లలో లభించే స్మార్ట్‌కార్డుల ద్వారా, ఏటీవీఎం స్క్రీన్‌పై కనిపించే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చార్జీలు చెల్లించవచ్చని తెలిపారు. ఆర్-వ్యాలెట్, పేటీఎం, యూటీఎస్, ఇంటర్నెట్‌బ్యాంకింగ్ తదితర డిజిటల్ పద్ధతుల ద్వారా చెల్లింపులు చేసే వీలుందని అధికారులు పేర్కొన్నారు.

ఎస్‌ఐబీ మాజీల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన సమాచారంతో వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో 10 బృందాలు ప్రభాకర్‌రావు ఇంటితో పాటు.. మీడియా సంస్థ యజమాని శ్రవణ్‌కుమార్ రావు ఇంట్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సోదాలు నిర్వహించాయి. పలు కీలక ఆధారాలు సేకరించాయి. శ్రవణ్ రావు నివాసంలో 2 ల్యాప్‌టాప్‌లు, 4 ట్యాబ్‌లు, 5 పెన్‌డ్రైవ్‌లు, 1 హార్డ్‌డిస్క్, డీవీఆర్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అయితే కేసు ఎక్కడ తమ మీద పడుతుందోనన్న ఆలోచనతో ముందే ప్రభాకర్‌రావు అమెరికాకు.. శ్రవణ్ రావు లండన్‌కు వెళ్లిపోయినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో వారిపై లుక్ ఔట్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది.

ఇద్దరు అదనపు ఎస్పీల అరెస్టు..

ఈ కేసులో గతంలో ఎస్ఐబీలో అదనపు ఎస్పీగా పనిచేసిన తిరుపతన్న, ఇంటెలిజెన్స్ టాప్ సీక్రెట్ వింగ్‌లో చేసిన మరో అదనపు ఎస్పీ భుజంగరావును శనివారం వేర్వేరుగా అదుపులోకి తీసుకొని ఆరేడు గంటల పాటు విచారించారు. వీరి నుంచి పలు కీలక విషయాలు రాబట్టినట్లు తెలిసింది. ప్రస్తుతం భుజంగరావు భూపాలపల్లి అదనపు ఎస్పీగా ఉన్నారు. ప్రైవేటు వ్యక్తులపై ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి వారికి సంబంధించిన ప్రొఫైల్ తయారు చేశామని, అందుకు సంబంధించిన సాక్ష్యాలను నాశనం చేశామని తిరుపతన్న, భుజంగరావు విచారణలో అంగీకరించారు. దీంతో వీరిని అరెస్టు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన డబ్బులను వీరిద్దరే వాహనాల్లో తరలించారని విచారణలో తేలింది. అలాగే గతంలో ఎస్ఐబీలో పనిచేసి ప్రస్తుతం నల్గొండ జిల్లాలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్.. పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరై ఇప్పటికే తన వాంగ్మూలాన్ని ఇచ్చి వెళ్లారు. ఆ తర్వాత వరంగల్‌కు చెందిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ప్రణీత్‌రావు బ్యాచ్‌మెట్స్ సైతం విచారణకు వచ్చి వెళ్లినట్లు తెలిసింది. ఇక గత పాలకుల మెప్పు కోసం, వారికి రాజకీయ లబ్ధి కలిగించేందుకే పోలీసు అధికారులు ఫోన్ ట్యాపింగ్ కుట్రకు పాల్పడినట్లుగా విచారణాధికారులు గుర్తించారు. ఈ కుట్రలోని పాత్రధారులందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి లబ్ధి పొందిన నేతలెవరనేది ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. ఇందులో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన పలువురు నేతల ప్రమేయమున్నట్లుగా తెలిసింది.

విదేశీ టెక్నాలజీ సాయంతో..

ఇక 2018లో ఎస్ఐబీలో ఇన్‌స్పెక్టర్ హోదాలో చేరిన ప్రణీత్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కోసం 2 గదులు, 17 కంప్యూటర్లతో పాటు.. ప్రత్యేక అధికారాలు కట్టబెట్టినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కుట్ర అంతా ఆ రెండు గదుల్లోంచి మాత్రమే జరిగినట్లు నిర్ధారించిన పోలీసులు.. విదేశాల నుంచి తెచ్చిన అధునాతన టెక్నాలజీని ఇందుకోసం వాడినట్లు గుర్తించారు. అయితే సాంకేతిక పరికరాలకు అయిన ఖర్చును ప్రభుత్వ నిధుల నుంచి భరించారా..? లేక ప్రధాన సూత్రధారులే భరించారా..? అనేది తేలాల్సి ఉంది. ప్రణీత్‌రావుకు ఏడు రోజుల కస్టడీ ముగియడటంతో ఆదివారం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచి తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు.

కవిత ఆడపడుచు కొడుకు

మేక శరణ్‌పై ఈడీ ఫోకస్!

(మొదటిపేజీ తరువాయి)


కేసు విచారణ కోసం రౌజ్ అవెన్యూ కోర్టుకు వెళుతున్న కవిత

కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. మరోవైపు, శనివారం కవిత కేసు విచారణ సందర్భంగా ఈడీ.. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కొన్ని కీలకాంశాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేసింది. సౌత్ గ్రూప్ ఆర్థిక లావాదేవీల్లో శరణ్ కీలక పాత్ర పోషించారని అఫిడవిట్‌లో పేర్కొంది. అతని గురించి కవితను అడిగితే వివరాలేమీ చెప్పడం లేదని తెలిపింది. "ఈ కేసులో శరణ్‌ది కీలక పాత్రని తెలిసింది. కవితను అరెస్టు చేసేటప్పుడు ఆమె నివాసంలో శరణ్ కూడా ఉన్నారు. ఆయన ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నాం. అందులో సౌత్ గ్రూపు లావాదేవీల సమాచారం గుర్తించాం. విచారణకు రావాలని రెండు సార్లు పిలిచినా రాలేదు. కేసు దర్యాప్తునకు అవసరమైన సమాచారం శరణ్ దగ్గర ఉంది"ని ఈడీ పేర్కొంది. కవిత, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సమీర్ మహేంద్ర కలిసి కుట్ర పన్ని ఇండోస్పిరిట్ ద్వారా అక్రమ లావాదేవీలు చేశారని, ఈ అక్రమ సొమ్మును శరణే బదిలీ చేశారని తెలిపింది. సమీర్ మహేంద్రను కూడా విచారించనున్నామని వెల్లడించింది. 'శరణ్‌కు అక్రమ సొమ్ము ఎలా బదిలీ చేశారు? వాటి వినియోగం ఎలా జరిగింది? అనేది తెలుసుకోవాల'ని తెలిపింది. కవితను ఆమె కుటుంబ వ్యాపార వివరాలు, ఆర్థిక అంశాల పత్రాలు ఇవ్వాలని కోరామన్నారు. కుటుంబ సభ్యులు, న్యాయవాది కలిసినప్పుడు వారికి డాక్యుమెంట్ల వివరాలు తెలియజేస్తానని ఆమె చెప్పారని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి డాక్యుమెంట్లు అందించలేదని ఈడీ వివరించింది.

కవిత కస్టడీ 3 రోజులు పొడిగింపు

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టైన కవితను మరో మూడు రోజులు ఈడీ కస్టడీలో ఉంచేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలలోపు తిరిగి కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశించింది. ఈ నెల 15న హైదరాబాద్‌లో ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. 16న ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. కవిత నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉన్నందున 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. అయితే వారం రోజుల కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. ఆ గడువు ముగియడంతో ఈడీ శనివారం కోర్టులో కవితను హాజరుపరిచింది. కవిత కేసుపై సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా విచారణ చేపట్టారు. ఈడీ తరఫున న్యాయవాది జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవితది కీలక పాత్ర అని, రూ.100 కోట్ల ముడుపుల చెల్లింపులో ఆమె కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ కేసులో మరో నలుగురి వాంగ్మూలాలు తీసుకుని, కలిపి ప్రశ్నించినట్లు తెలిపారు. కవిత మొబైల్ ఫోన్ నుంచి సేకరించిన డేటాను విశ్లేషించి, ఫోరెన్సిక్ నివేదికతో సరిపోల్చామన్నారు. కవిత ఉద్దేశపూర్వకంగానే ఫోన్‌లోని సమాచారాన్ని డిలీట్ చేశారన్నారు. శరణ్ వ్యాపార లావాదేవీల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరపూరిత సొమ్మును కవిత అతని ద్వారా వినియోగించుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై సమీర్ మహేంద్రుతో కలిసి విచారణ చేయడానికి అనుమతి కోరుతూ పిటిషన్ వేశామని తెలిపారు. కేసులో మరి కొన్ని ఆధారాలు సేకరించాల్సి ఉన్నందున కవితను మరో ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరారు.

కస్టడీలో ఉంటే పత్రాలెలా ఇస్తారు?

కవిత విచారణకు సహకరించడం లేదని, అడిగిన పత్రాలు ఇవ్వడం లేదని ఈడీ ఆరోపించడంపై ఆమె తరఫున సీనియర్ న్యాయవాది నితేష్ రానా అభ్యంతరం వ్యక్తం చేశారు. కస్టడీలో ఉన్న వ్యక్తి, పత్రాలు ఇవ్వడం ఎలా సాధ్యమని అన్నారు. అందుకే కవితకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈడీ కస్టడీ ముగిసే రోజే బెయిల్ పిటిషన్‌పై కూడా విచారణ జరపాలని కోరారు. దీనిపై ఈడీ తరఫున జోహెబ్ హుస్సేన్ అభ్యంతరం తెలిపారు. ఆమె బెయిల్‌పై బయటికి వెళితే కేసును ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. ఇరు వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. కవిత విజ్ఞప్తి మేరకు ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత మూడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అనుమతిస్తున్నట్టు ప్రకటించింది. విచారణలో జాప్యం లేకుండా చూడాలని, సీసీటీవీ సమక్షంలోనే విచారించాలని ఆదేశించింది. సీసీటీవీ ఫుటేజీలను భద్రపరచాలని, వైద్య పరీక్షలు కొనసాగించాలని, సమయానికి మందులు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈసీ జోక్యం చేసుకోవాలి: కవిత

ఈడీ విచారణపై కవిత అసహనం వ్యక్తం చేశారు. కోర్టుకు వచ్చిన కవిత లోపలికి వెళ్లేటప్పుడు, బయటికి వచ్చేటప్పుడు మీడియాతో మాట్లాడారు. తన అరెస్టును రాజకీయ కుట్రగా అభివర్ణించారు. ఏడాది నుంచి అడిగిన వివరాలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని చెప్పారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్రలో భాగమైన కేసేనని తెలిపారు. తన అరెస్టు పూర్తిగా చట్ట విరుద్ధమని తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకుల అరెస్టు కక్ష సాధింపు కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. జై తెలంగాణ జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈడీ కస్టడీలో ఉన్న కవితను భర్త అనిల్‌తోపాటు కుమారుడు ఆదిత్య, తోటికోడలు నవిత కలిశారు. శనివారం రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు కవితతో సమావేశమయ్యారు. కాగా, విచారణకు రావాలని అనిల్‌కు కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే ఆయన విచారణకు హాజరు కాలేదు.

కవిత భావోద్వేగం.. కొడుకులకు ధైర్యం..

కోర్టు హాలులోనే కవిత తన కుటుంబ సభ్యులు, సన్నిహితులను కలిశారు. మధ్యాహ్నం 12.15 నుంచి సుమారు అరగంటసేపు వారితో మాట్లాడారు. కవిత భర్త అనిల్, కుమారులు ఆర్య, ఆదిత్య, తోటికోడలు నవితతో పాటు ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి, మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, జాగృతి జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి కలిశారు. కుమారులను చూసిన కవిత భావోద్వేగానికి లోనయ్యారు. దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. సత్యవతి రాథోడ్, మాలోతు కవితతో పాటు కుటుంబ సభ్యులు కవితను చూసి కన్నీరు పెట్టుకున్నారు. "అందరూ ధైర్యంగా ఉండండి. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ఇందతా తాత్కాలికమే. మీరందరూ ఉన్నారు కదా? నాకేం అవుతుంది" అని కవిత ధైర్యం చెప్పారు. ఢిల్లీకి ఎప్పుడు వచ్చారు? ఎలా వచ్చారు? ఎన్ని రోజులు ఉంటారని అడిగి తెలుసుకున్నారు. తోటికోడలు నవిత బయట ఉండగా లోపలికి పిలిచి మరీ మాట్లాడారు. కవిత వ్యక్తిగత సహాయకుడు శరత్ కనిపించడం లేదేంటని అడిగారు. తర్వాత లోపలికి వచ్చిన శరత్‌తో కొంతసేపు మాట్లాడారు. మొదట భావోద్వేగానికి గురైన కవిత ఆ తర్వాత మాత్రం అందరితో నవ్వుతూ మాట్లాడారు. తనను కలవడానికి వచ్చిన కొంతమంది ఆత్మీయులు, బీఆర్ఎస్ కార్యకర్తలను పేరుపేరున పలకరించారు. అంతలోనే కోర్టు ఇచ్చిన సమయం ముగియడంతో అందరికీ అభివాదం చేస్తూ లోపలికి వెళ్లిపోయారు.



పోలీసు కొలువుపై..

లాక్‌డౌన్ కేసుల ఎఫెక్ట్!

- అన్ని పరీక్షల్లో అర్హత సాధించినా.. శిక్షణకు నో
- ప్రభుత్వం అవకాశమివ్వాలంటున్న అభ్యర్థులు

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): వారంతా పోలీసు కొలువుల అభ్యర్థులు..! కరడుగట్టిన నేరస్థులు కాదు..! తీవ్రమైన నేరాలేమీ చేయలేదు..! కనీసం తమ చర్యతో ఇతరులకు హాని చేయలేదు..! కానీ.. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో బయటకు రావడమే ఇప్పుడు వారిపాలిట శాపంగా మారింది..! అప్పట్లో పోలీసులు విపత్తు నిర్వహణ చట్టం-2005, ఎపిడెమిక్ యాక్ట్-1897 కింద కేసులు పెట్టడం.. కొందరు పోలీసు సివిల్, టీఎస్ఎస్పీ కానిస్టేబుల్, ఫైర్‌మన్ అభ్యర్థులను ఇప్పటికీ వెంటాడుతోంది. అప్పట్లోనే వీరు జరిమానాలు చెల్లించినా.. కోర్టులు ఆ కేసులను కొట్టివేసినా.. ఇప్పుడు పోలీసు కొలువులకు అనర్హులుగా మారారు. ఎంతో కఠినమైన ఈవెంట్లను పూర్తిచేసి, కఠోర దీక్షతో రాత పరీక్షల్లో నెగ్గుకొచ్చినా.. అవగాహన లోపంతో అటెస్టేషన్ కాపీలో ఆ కేసులను పేర్కొనకపోవడంతో శిక్షణకు ఎంపిక కాలేదు. శరీర దారుఢ్య పరీక్ష, రాతపరీక్ష, మెడికల్ టెస్ట్.. ఇలా అన్నింటా విజయం సాధించినా.. స్పెషల్ బ్రాంచ్(ఎస్‌బీ) నిర్వహించిన విచారణలో లాక్‌డౌన్ కేసులున్నట్లు తేలడంతో.. ఉన్నతాధికారులు వారిని శిక్షణకు అనర్హులుగా ప్రకటించారు. ఇప్పటికే సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్(ఏఆర్), ఫైర్‌మన్ శిక్షణలు ప్రారంభమయ్యాయి. టీఎస్ఎస్పీ అభ్యర్థులకు త్వరలో శిక్షణ మొదలవ్వనుంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు పెద్దమనసుతో స్పందించాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు. కొవిడ్ లాక్‌డౌన్ కేసులు పెద్దగా గుర్తుపెట్టుకోదగినవి కాదనే ఉద్దేశంతో అటెస్టేషన్ కాపీలో పేర్కొనలేదని, తమకూ ట్రైనింగ్‌కు అవకాశమివ్వాలని కోరుతూ డీజీపీ కార్యాలయ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. కొవిడ్ సమయంలో ఎంతో నష్టపోయామని, ఇప్పటికీ లాక్‌డౌన్ కేసులు వెంటాడడం.. కష్టపడి సాధించిన కొలువులను కోల్పోవాల్సి రావడం బాధాకరంగా ఉందని వాపోతున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు మానవతాదృక్పథంతో తమ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. కాగా.. పోలీసు శాఖ కూడా ఈ అంశంపై సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. లేనిపక్షంలో మళ్లీ బ్యాక్‌లాగ్ పోస్టులకు రిక్రూట్‌మెంట్ చేపట్టాల్సి ఉంటుందని భావిస్తున్నట్లు సమాచారం.

రాష్ట్రంలో రోడ్లకు మోక్షం

- పూర్తికానున్న పెండింగ్ పనులు
- పీఎంజీఎస్‌వై, సీఆర్‌ఐఎఫ్ పనుల్లో రాష్ట్రం వాటా చెల్లింపు
- త్వరలోనే తన వాటా ఇవ్వనున్న కేంద్రం
- రూ.490 కోట్లకు పైగా బిల్లులు క్లియర్

హైదరాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు రోడ్ల నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. వాటి పనులు త్వరలోనే పూర్తికానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టే పలు పనులకు ఇవ్వాల్సిన వాటాధనాన్ని చెల్లించేందుకు శ్రీకారం చుట్టడమే ఇందుకు కారణం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించే పనుల్లో కేంద్రం 60%, రాష్ట్రం 40% చొప్పున నిధులను వెచ్చిస్తాయి. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను అందిస్తే.. తరువాత కేంద్రం తన వాటాను జమ చేస్తుంటుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై), సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సీఆర్‌ఐఎఫ్) కింద నిర్వహించిన పలు పనులకు సంబంధించి రాష్ట్రం వాటాను ప్రభుత్వం ఆయా గుత్తేదారులకు చెల్లించింది. ఇందుకు ఉత్తర్వులను కూడా విడుదల చేసినట్లు సమాచారం. పీఎంజీఎస్‌వై కింద చేసిన రూ.407 కోట్ల పనుల్లో రాష్ట్రం వాటా కింద చెల్లించాల్సిన రూ.182 కోట్లు, సీఆర్‌ఐఎఫ్ కింద మంజూరైన రూ.125 కోట్ల పనుల్లో రూ.83 కోట్లను కలిపి మొత్తం రూ.265 కోట్ల మేర చెల్లింపులు చేసింది. దీంతో కేంద్రం వాటా కింద పీఎంజీఎస్‌వైకి రూ.225 కోట్లు, సీఆర్‌ఐఎఫ్‌కి రూ.40 కోట్లు త్వరలోనే అందనున్నాయి. వెరసి కేంద్రం, రాష్ట్రం వాటాలతో రెండింటికి(పీఎంజీఎస్‌వై, సీఆర్‌ఐఎఫ్) కలిపి మొత్తం రూ.490 కోట్ల మేర బిల్లులు క్లియర్ కానున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రం వాటాను చెల్లించడంలో తీవ్ర జాప్యం చేయడంతో కేంద్రం కూడా తన వాటాను చెల్లించలేదు. దీంతో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కాగా రాష్ట్రం వాటా బిల్లులను చెల్లించిన సీఎం రేవంత్‌రెడ్డికి.. అందుకు కృషి చేసిన మంత్రి సీతక్కకు బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేందర్ ధన్యవాదాలు తెలిపారు. పీఎంజీఎస్‌వై కింద మిగిలిన రూ.1000 కోట్ల పనులను ప్రారంభించేందుకు కాంట్రాక్టర్లందరం సిద్ధమవుతున్నామని చెప్పారు.

సచివాలయం ఖర్చు డబుల్!

అంచనా రూ.617 కోట్లు.. వ్యయం రూ.1,140 కోట్లు.. సవరించిన అంచనాల్లో పొందుపర్చిన ఆర్‌అండ్‌బీ


ఎర్త్ అవర్ సందర్భంగా సచివాలయానికి గంటసేపు విద్యుత్ నిలిపివేసినప్పుడు తీసిన చిత్రం

హైదరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గత సర్కారు హయాంలో మొదలుపెట్టిన సచివాలయ నిర్మాణం ఖర్చు దాదాపు రెట్టింపు అయింది. ఈ మొత్తాన్ని చూసి ప్రస్తుత ప్రభుత్వం విస్మయం చెందింది. ఇంత వ్యయం ఎందుకైంది? ఏయేదానికి ఎంతెంత వెచ్చించారనే పూర్తి వివరాలను ఇవ్వాలని ఆదేశించింది. ఈ విషయమై ప్రస్తుతం ప్రభుత్వంలో తీవ్ర చర్చ నడుస్తోంది. నిన్న, మొన్నటిదాక సచివాలయ నిర్మాణ ఖర్చు వివరాలు తెలపాలంటూ సమాచార హక్కు చట్టం ద్వారా ఎవరు కోరినా బీఆర్ఎస్ సర్కారు మంజూరు చేసిన రూ.617 కోట్ల జీవో కాపీనే చూపిస్తూ వచ్చింది రోడ్లు భవనాల (ఆర్‌అండ్‌బీ) శాఖ. తాజాగా మాత్రం ఖర్చు, పెరిగిన అంచనాలను నివేదించింది. ఈ మొత్తాన్ని రూ.1,140 కోట్లుగా పేర్కొంది. దీంతోనే పూర్తి వివరాలు ఇవ్వాలని ప్రభుత్వం, సంబంధిత మంత్రి కోరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. వాస్తవానికి, సచివాలయ నిర్మాణ ఖర్చెంత అన్నది తేలడం లేదు. ముందుగా వేసిన నిధుల అంచనా, తర్వాత వ్యయం విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వడంలేదన్న ఆరోపణలూ ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా కోరినా.. ఇదివరకు నిర్ణయించిన బడ్జెట్ గురించే చెబుతున్నారు తప్ప, వాస్తవ అంచనాలు, కేటాయింపులు, వ్యయం వివరాలు లేదు. ఈ తీరు చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని శాఖలు, వాటిలో జరిగిన ఖర్చులపై దృష్టిపెట్టింది. ముఖ్యంగా ఆర్‌అండ్‌బీ చేపట్టిన సచివాలయంపై నిశిత పరిశీలన చేస్తోంది. ఈ నేపథ్యంలోనే నిర్మాణ ఖర్చు, అంచనాలను తెలుపుతూ ఆ శాఖ నివేదిక ఇచ్చినట్లుగా తెలిసింది.

అన్ని నిధులెలా ఖర్చయ్యాయి.?

సచివాలయం నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.617 కోట్లను మంజూరు చేసిందని, వాటిలో రూ.588 కోట్లు ఖర్చు చేసినట్లు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ఆర్‌అండ్‌బీ శాఖ ఫిబ్రవరి 12న తెలిపింది. కానీ, తాజాగా నివేదికలో మాత్రం సవరించిన అంచనాల మేరకు ఖర్చు రూ.1,140 కోట్లకు చేరిందని పేర్కొంది. ఈ నిధుల చెల్లింపునకు ప్రభుత్వానికి ఫైల్ పంపినట్లు తెలిపింది. కాగా, ప్రభుత్వానికి నివేదిక ఇచ్చే సమయానికి రూ.558.10 కోట్లు ఖర్చయ్యాయని, రూ.13.15 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించింది. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగిన సంస్థకు ఆర్‌అండ్‌బీ శాఖ ఫిబ్రవరిలోనే సమాధానం ఇచ్చింది. వాస్తవానికి సవరించిన అంచనాలను అధికారులు జనవరిలోనే ప్రభుత్వానికి ఇచ్చినట్లు తెలిసింది. అంటే, సమాచార హక్కు దరఖాస్తుకు సమాధానం ఇవ్వడానికి ముందే ఈ అంచనాలు వచ్చినట్టు. కానీ, అధికారులు దాన్ని తొక్కిపెట్టి తప్పుడు వివరాలు ఇచ్చినట్టు స్పష్టమవుతోంది. కొత్త సచివాలయం నిర్మాణం ప్రారంభమైన కొంతకాలానికి శాఖకు వచ్చిన ఉన్నతాధికారే ఇప్పటికీ విధుల్లో ఉన్నారు. అన్ని వ్యవహారాలను పర్యవేక్షించారు కూడా. ఆయనకు పూర్తి అవగాహన ఉండే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుతం ఇచ్చిన నివేదికే అంతిమమా..? ఇంకేమైనా పెరిగే అవకాశముందా అనే ప్రశ్నలు వస్తున్నాయి.

సవరించిన అంచనా రూ.1,140 కోట్లకు చేరిందని నివేదించినా గతంలో మంజూరైన రూ.617 కోట్ల బిల్లులకు సంబంధించిన చెల్లింపులు, అందులోనే కొంత పెండింగ్ ఉందని మాత్రమే తెలిపారు. అంచనా కంటే ఖర్చు పెరిగినపుడు బిల్లుల చెల్లింపు కూడా అదే స్థాయిలో ఉన్నదని చెప్పలేదు. పెరిగిన అంచనాల మేరకు రూ.500 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని స్పష్టమవుతోంది. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ అంచనాల్లో సచివాలయ భవనం, ఇతర కొన్ని పనులను మాత్రమే చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అనంతరం వేరే శాఖలకు అప్పగించి నిర్మించదల్చిన మసీదు, గుడి, చర్చి, ఇతర రోడ్లు సహా మరికొన్ని పనులు కూడా ఆర్‌అండ్‌బీనే చేపట్టింది. దీంతోనే సచివాలయ నిర్మాణ ఖర్చు పెరిగినట్లు అధికారుల ద్వారా తెలుస్తోంది. అయితే, నిర్మాణ వ్యయం, అంచనాలన్నీ గతంలోనే పెరిగినప్పటికీ ఆర్‌అండ్‌బీ అధికారులు మాత్రం పాత అంచనాలు, నిధుల కేటాయింపు, ఖర్చును మాత్రమే ఇప్పటిదాక చెబుతూ రావడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయ నిర్మాణం ఖర్చు అంశాలపై దృష్టిసారించడంతోనే.. నిర్మాణ అంచనాలు పెరిగినట్లు తెరమీదకు వచ్చింది.

ఇంతకీ చెల్లింపులెన్ని? అసలు వ్యయం ఎంత?

ఉల్లి ఎగుమతిపై నిరవధిక నిషేధం

ముంబై, మార్చి 23: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై నిరవధిక నిషేధాన్ని విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మూడవ దఫా రాజ్యాధికారాన్ని చేపట్టాలని ఉవ్విళ్లూరుతున్న మోదీ ప్రభుత్వం గత ఏడాది డిసెంబరులోనే ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని విధించింది. మార్కెట్‌లో ధరల పెరుగుదలను అడ్డుకోవడానికి విధించిన ఈ నిషేధం మార్చి 31తో ముగియనుంది. శుక్రవారం పొద్దుపోయిన తరువాత కేంద్రం ఉల్లి నిషేధాన్ని నిరవధికంగా పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలోనే అత్యధికంగా ఉల్లి పాయను పండించేది మహారాష్ట్ర. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తున్న నేపథ్యంలో ముంబయి హోల్‌సేల్ మార్కెట్‌లో డిసెంబరులో క్వింటా రూ.4,500 ధర పలికిన ఉల్లి నేడు రూ.1,400కు పడిపోయింది. కాగా, 2023, మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 25 లక్షల టన్నుల ఉల్లిని ఇండియా ఎగుమతి చేసింది.

పైరేట్ల నుంచి 110 మందిని కాపాడిన నేవీ

న్యూఢిల్లీ, మార్చి 23: ఇటీవలి కాలంలో అరేబియా సముద్రంలో చేపట్టిన వివిధ ఆపరేషన్లలో పైరేట్ల నుంచి సుమారు 110 మందిని భారత నావికాదళం కాపాడింది. వారిలో 27 మంది పాకిస్థానీలు, 30 మంది ఇరాన్ దేశస్థులు కూడా ఉన్నారు. పైరేట్ల దాడికి సంబంధించిన 13 ఘటనల్లో ఎమర్జెన్సీ ఫోన్‌కాల్స్‌కు భారత నేవీ స్పందించి ఆపరేషన్లు చేపట్టింది. ఈ విషయాన్ని నేవీ అధికారులు శనివారం ఇక్కడ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 'ఆపరేషన్ సంకల్ప్ సహా వివిధ మిషన్లు చేపట్టి భారత నేవీ 110 మందిని కాపాడింది. వీరిలో 45 మంది భారతీయులు, 65 మంది ఇతర దేశాల పౌరులు ఉన్నారు. 13 దాడి ఘటనలకు సంబంధించిన అత్యవసర ఫోన్‌కాల్స్‌కు సైతం భారత నేవీ స్పందించింది' అని అధికారులు తెలిపారు.

ఎల్ఏసీ వెంట స్వదేశీ యాంటీ డ్రోన్ వ్యవస్థ

న్యూఢిల్లీ, మార్చి 23: చైనా సరిహద్దు వెంట భారత సైన్యం అధునాతన యాంటీ డ్రోన్ రక్షణ వ్యవస్థను మోహరించింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఏడు ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్, ఇంటర్‌డిక్షన్ వ్యవస్థల (ఐడీడీ, ఐఎస్)ను చైనాతో ఉత్తర సరిహద్దుల్లో ప్రవేశపెట్టింది. డీఆర్‌డీవో, భారత్ ఎలక్ట్రానిక్స్ ఈ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. వాహన ఆధారిత ఈ వ్యవస్థలను మార్క్-1 వేరియంట్లుగా పిలుస్తారు. 5 నుంచి 8 కిలో మీటర్ల పరిధి లోపు శత్రు డ్రోన్లను గుర్తించగలవు. తక్కువ రాడార్ క్రాస్-సెక్షన్ డ్రోన్లు లేదా మానవ రహిత వైమానిక వాహనాలను ఈ వ్యవస్థల ద్వారా గుర్తించవచ్చని భారత సైన్యానికి చెందిన అధికారి వెల్లడించారు. సాఫ్ట్, హార్డ్ కిల్స్ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్ ద్వారా శత్రు డ్రోన్లను విధ్వంసం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు.

సీబీఎస్ఈలో 3-6 తరగతులకు సిలబస్ మార్పు

న్యూఢిల్లీ, మార్చి 23: సీబీఎస్ఈ విద్యార్థులకు 3 నుంచి 6 తరగతుల సిలబస్‌తోపాటు పాఠ్య పుస్తకాల్లో మార్పులు చేయనున్నారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచే ఇది అమల్లోకి రానుంది. అయితే ఇతర తరగతుల సిలబస్‌లో మార్పులు ఉండవని సీబీఎస్ఈ అధికారులు వెల్లడించారు. 3 నుంచి 6 తరగతులకు నూతన సిలబస్, పాఠ్య పుస్తకాలు సిద్ధం చేస్తున్నట్లు ఎన్‌సీఈఆర్‌టీ సమాచారం ఇచ్చిందని సీబీఎస్ఈ అధికారులు తెలిపారు. 2020లో తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా పాఠశాల విద్యార్థులకు నూతన పుస్తకాలను ఎన్‌సీఈఆర్‌టీ రూపొందిస్తోంది.

అసోంలో భూముల అమ్మకాలపై ఆంక్షలు

డిస్పూర్, మార్చి 23: భిన్న మతాల వారి మధ్య భూముల క్రయవిక్రయాలు జరగకుండా తాత్కాలిక నిషేధం విధిస్తూ అస్సాం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ నిర్ణయం మూడు నెలల పాటు అమల్లో ఉండనుంది. ఈ సమయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల (ఎన్‌వోసీ) జారీని నిలిపివేయనుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి మత ఘర్షణలు జరగకుండా నివారించడం కోసం ఈ చర్య తీసుకొంది. అత్యవసర పరిస్థితులు, శాంతి భద్రతలకు భంగం కలగదని భావించే సందర్భాల్లో రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ అనుమతి తీసుకొని జిల్లా కలెక్టర్లు ఎన్‌వోసీలు జారీ చేయవచ్చంటూ మినహాయింపులు ఇచ్చింది.

ఇండియాకు గ్యాంగ్‌స్టర్ ప్రసాద్ పూజారీ

▸▸ చైనాలో గతేడాది అరెస్టు.. భారత్‌కు రప్పించిన సీబీఐ

ముంబై, న్యూఢిల్లీ, మార్చి 23: కాల్పులు, హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు వంటి తీవ్రమైన నేరాలు భారత్‌లో చేసి చైనాలో దాక్కున్న గ్యాంగ్‌స్టర్ ప్రసాద్ పూజారీని ముంబై పోలీసులు ఎట్టకేలకు అరెస్టుచేసి స్వదేశానికి తీసుకువచ్చారు. సుభాష్ విఠల్ పూజారీ, సిద్ధార్థ శెట్టి, సిద్ధూ, సిద్ధ్, జానీ తదితర మారుపేర్లతో పూజారీ భారత్‌లో హత్యలు, దోపిడీలకు పాల్పడ్డాడు. ముంబైలో మాఫియా డాన్ల హవా బలంగా ఉన్నప్పుడు కుమార్ పిళ్లై, చోటా రాజన్ గ్యాంగ్‌ల కోసం అతడు పనిచేశాడు. అనంతర కాలంలో తన మకాం చైనాకు మార్చాడు. ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు జారీచేసిన నేపథ్యంలో గత ఏడాది చైనాలో పూజారీని అరెస్టు చేశారు. అతడిని స్వదేశం తీసుకురావడానికి అప్పటినుంచి చైనా అధికారులతో ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంప్రదింపులు జరుపుతున్నారు. ముంబై పోలీసులకు సాయంగా సీబీఐ అధికారులు ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్నారు.

నా అరెస్టు చట్ట విరుద్ధం

వెంటనే విడుదలకు ఆదేశించండి.. ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్

▸▸ తక్షణమే విచారణకు కోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కేసులో ఈడీ తనను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపడాన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టు చట్ట వ్యతిరేకమని, తనను వెంటనే విడుదల చేసేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసి మర్నాడు ప్రత్యేక కోర్టులో హాజరుపరిచిన తర్వాత ఈ నెల 28 వరకు రిమాండ్‌కు పంపిన విషయం తెలిసిందే. తొలుత కేజ్రీవాల్ తన అరెస్టును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌ను సుప్రీం తిరస్కరించడంతో కేజ్రీవాల్ తన పిటిషన్‌ను చివరి నిమిషంలో ఉపసంహరించుకున్నారు. తనకు ఈడీ సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ గతంలోనే హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో మధ్యంతర రక్షణ కావాలని కోరినందువల్ల తన అరెస్టుపై హైకోర్టునే ఆశ్రయించాలని ఆయన నిర్ణయించుకున్నట్లు న్యాయ వర్గాలు తెలిపాయి. అయితే ఆయన పిటిషన్‌పై వెంటనే విచారణ చేపట్టేందుకు హైకోర్టు నిరాకరించింది. హోలీ సెలవు తర్వాత బుధవారం కోర్టు పునఃప్రారంభమైనప్పుడు ఈ పిటిషన్‌ను విచారణకు లిస్టింగ్ చేయనున్నారు. ఢిల్లీ మద్యం విధానాన్ని కేజ్రీవాలే రూపొందించారని, కొన్ని ప్రైవేట్ కంపెనీలకు 12% మేరకు లాభాల్లో వాటా ఇచ్చేందుకు ఆయన కుట్రపన్నారని, తన సన్నిహితుడు విజయ్ నాయర్ ద్వారా సౌత్ గ్రూప్‌ను సంప్రదించి ముడుపులు కోరారని ఈడీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనను కోర్టులో హాజరుపరిచే సమయంలో ఏసీపీ ఏకే సింగ్ దురుసుగా వ్యవహరించారని కేజ్రీవాల్ కోర్టుకు ఫిర్యాదు చేశారు.

ఏ జైలూ నన్ను బంధించలేదు: కేజ్రీవాల్

ఏ జైలూ తనను బంధించలేదని, త్వరలో తాను జైలు నుంచి బయటకొచ్చి ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేరుస్తానని కేజ్రీవాల్ ఒక సందేశంలో పేర్కొన్నారు. ఈడీ కస్టడీ నుంచి ఆయన పంపిన సందేశాన్ని ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్ మీడియాకు వీడియో ద్వారా చదివి వినిపించారు. 'మీ సోదరుడు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ జైలు నుంచి ఈ సందేశం పంపారని ఆమె చెప్పారు. 'ప్రియమైన నా దేశవాసులారా' అన్న సంబోధనతో ప్రారంభించిన ఈ సందేశంలో తాను జైలులో ఉన్నా దేశానికి సేవ చేస్తూనే ఉంటానని కేజ్రీవాల్ చెప్పారు. తన మొత్తం జీవితం దేశానికి అంకితమైందని, జీవితంలో తానెంతో సంఘర్షించానని, ఇది కొనసాగుతుందని తనకు తెలుసని తెలిపారు. తాను జైలుకు వెళ్లినంత మాత్రాన సామాజిక సంక్షేమ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పని ఆగకూడదని వారికి తెలిపారు. ఎన్నో శక్తులు దేశాన్ని బలహీనపరుస్తున్నాయని, మనం అప్రమత్తంగా ఉండి, ఈ శక్తులను గుర్తించి ఓడించాలని పిలుపునిచ్చారు. మోదీ అధికార గర్వంతో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని, ఇది ఆయనను ఎన్నుకున్న ప్రజలను వంచించడమేనని సునీతా కేజ్రీవాల్ పేర్కొన్నారు. మోదీ అందర్నీ అణచివేయాలని అనుకుంటున్నారన్నారు. జైలులో ఉన్నా కేజ్రీవాల్ ప్రజల కోసమే తపిస్తారన్నారు.


కేజ్రీవాల్ సందేశాన్ని వినిపిస్తున్న ఆయన సతీమణి సునీత

అప్రూవర్‌గా మారతా: సుఖేశ్

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా అప్రూవర్‌గా మారతానని సుఖేశ్ చంద్రశేఖర్ పేర్కొన్నాడు. కేజ్రీవాల్‌కు, ఆయన టీమ్‌కు సంబంధించిన విషయాలను బయటపెడతానని హెచ్చరించాడు. పోలీసులు అతన్ని కోర్టులో హాజరపరచడానికి తీసుకెళుతున్నప్పుడు విలేకరులతో మాట్లాడారు. కేజ్రీవాల్‌కు తీహార్ జైలుకు స్వాగతం పలుకుతున్నానని వ్యాఖ్యానించాడు. రూ.200 కోట్ల మనీ లాండరింగ్ కేసులో అరెస్టైన సుఖేశ్ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నాడు.

నిష్పాక్షికంగా విచారించాలి

కేజ్రీవాల్‌ను నిష్పాక్షికంగా విచారించాలని జర్మనీ విదేశాంగ ప్రతినిధి చేసిన వ్యాఖ్యను భారత్ తీవ్రంగా పరిగణించింది. భారత్ ప్రజాస్వామిక దేశమని, అక్కడ న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు చెందిన ప్రమాణాలు పాటిస్తారని ఆశిస్తున్నామని జర్మనీ విదేశాంగ ప్రతినిధి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. కేజ్రీవాల్ విషయంలో కనీస ప్రజాస్వామిక సూత్రాలను అన్వయిస్తారని భావిస్తున్నామని, ఆయన ఎలాంటి అడ్డంకులు లేని చట్టపరమైన మార్గాల్ని ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ఏ వ్యక్తి అయినా నేరస్థుడిగా రుజువు కానంతవరకూ అమాయకుడేనన్నది న్యాయ పాలన ప్రధాన సూత్రమని, అది కేజ్రీవాల్‌కు వర్తించాలన్నారు. ఈ ప్రకటన గురించి తెలిసిన వెంటనే భారత్... జర్మనీ రాయబారిని పిలిచి తన నిరసన తెలిపింది. జర్మనీ విదేశాంగ ప్రతినిధి వ్యాఖ్యలు భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని పేర్కొంది. జర్మనీ దౌత్య కార్యాలయంలోని డిప్యూటీ రాయబారి జార్జి ఎంజ్ వీలర్‌ను సౌత్ బ్లాక్‌లోని భారత విదేశాంగ శాఖకు పిలిపించారు. ఈ వ్యాఖ్యలు భారత న్యాయ వ్యవస్థ స్వతంత్రతను లోకువ చేయడమేనని విదేశాంగ శాఖ ఆ సమావేశం తర్వాత ఒక ప్రకటనలో తెలిపింది. భారత్‌లో ప్రజాస్వామ్యం, న్యాయపాలన అద్భుతంగా, బలంగా పని చేస్తున్నాయని, అన్ని ప్రజాస్వామిక దేశాల్లో మాదిరి భారత్‌లో కూడా చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొంది. ఈ విషయంలో పక్షపాత దృష్టితో చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని పేర్కొంది.

కాంగ్రెస్‌లో తరం మారుతోంది

▸▸ రేవంత్‌రెడ్డే ఉదాహరణ: జైరామ్ రమేశ్



న్యూఢిల్లీ, మార్చి 23: కాంగ్రెస్‌లో ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న 'తరం మార్పు' ప్రస్తుతం ఆచరణలోకి వచ్చిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. ఇందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని చెప్పారు. "తెలంగాణలో ఎంతో మంది కొత్తవారు పార్టీలోకి వస్తున్నారు. కొత్తవారిని రంగంలో నిలపడమే తెలంగాణలో విజయానికి ఒక కారణం. ఆయన రెండు మూడేళ్ల క్రితమే పార్టీలో చేరారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లోనూ తరం మార్పిడి ప్రారంభమయింది. మిగిలిన రాష్ట్రాలూ ఈ మార్గాన్ని అనుసరిస్తాయి" అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం 70 ఏళ్ల వ్యక్తుల తరం నుంచి 50 ఏళ్ల వ్యక్తుల తరానికి వెళ్తోందని అన్నారు. "కాంగ్రెస్‌లో ఎప్పటి నుంచో కొనసాగుతున్న అనుభవజ్ఞులు కూడా ఉన్నారు. రెండు తరాల మధ్య సమన్వయం అవసరం. ఈ విషయంలో బీజేపీకి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఎందుకంటే అది చాలా రాష్ట్రాల్లో ఇంకా స్టార్ అప్ మాత్రమే" అని జైరామ్ వ్యాఖ్యానించారు. మనుగడ కోసమే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేస్తోందా అన్న ప్రశ్నకు జైరాం రమేష్ సమాధానం ఇస్తూ "కాంగ్రెస్‌ను తీసి పారేయడం చాలా కష్టం. కచ్చితంగా తిరిగి అధికారంలోకి వస్తాం" అని అన్నారు. 2004లోనూ ఇలాగే అన్నారని, కానీ ప్రభుత్వం ఏర్పాటు చేశామని అన్నారు.

46 మందితో కాంగ్రెస్ 4వ జాబితా

▸▸ బరిలో సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్

న్యూఢిల్లీ, మార్చి 23 : వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ఎంపిక చేసిన అభ్యర్థుల నాలుగో జాబితాను కాంగ్రెస్ శనివారం ప్రకటించింది. పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సహా 46 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ నుంచి దిగ్విజయ్ బరిలో దిగనున్నారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ మరోసారి వారాణసీ నుంచి పోటీ చేయబోతున్నారు. వారాణసీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో వరుసగా మూడోసారి పోటీపడబోతున్నారు. తమిళనాడులోని శివగంగ నుంచి కార్తీ చిదంబరం, విరుధనగర్‌లో మాణిక్కమ్ ఠాకూర్ పోటీ చేయనున్నారు. కాగా, ఈ నాలుగో జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతల పేర్లు లేవు.

కరువుసాయంపై సుప్రీంకు కర్ణాటక

▸▸ ఎన్‌డీఆర్‌ఎఫ్ నిధులను తక్షణం విడుదల చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి



బెంగళూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం తీవ్ర కరువుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సాయం విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని, దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు. బెంగళూరులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం చట్టబద్ధమైన హక్కును పొందేందుకు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని అన్నారు. రాష్ట్రానికి ఎన్‌డీఆర్‌ఎఫ్ నిధులను తక్షణం విడుదల చేసేలా కేంద్రానికి తగిన సూచనలివ్వాలని పిటిషన్‌లో కోరామని అన్నారు. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన వాటాను కేంద్రం విడుదల చేస్తుందని గత ఐదునెలలుగా ఎదురు చూస్తున్నా ఫలితం కనిపించలేదని అన్నారు. ఈ అంశంపై కేంద్ర మంత్రులను కలిశామని, పరిస్థితిని వివరించామని, లేఖలు కూడా రాశామని అన్నారు. గత్యంతరం లేక, అనివార్య పరిస్థితులలో కరువుసాయం కోసం సుప్రీంకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చిందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రాల హక్కుల విషయంలో కేంద్రం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. కరువు సమయంలో ప్రజల సమస్యలపై తక్షణం స్పందించాల్సిన కేంద్రం, కేవలం రాజకీయ కారణాలతోనే జాప్యం చేస్తూ ప్రజలకు ద్రోహం చేయడం అన్యాయమని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి విడుదల విషయంలో రాజకీయాలు తగవని అన్నారు. రాష్ట్రంలోని 240 తాలుకాలకుగాను 223 తాలుకాల్లో తీవ్ర కరువు పరిస్థితి నెలకొని ఉందని తెలిపారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం.. నిబంధనల ప్రకారం పరిస్థితిని స్వయంగా సమీక్షించేందుకు వారంలోగా రాష్ట్రానికి రావాల్సి ఉండగా, చాలా ఆలస్యంగా అక్టోబరులో వచ్చి పరిస్థితిని సమీక్షించి, కేంద్రానికి నివేదికను అందజేసిందని అన్నారు. ఇది జరిగిన తర్వాత కూడా పరిపరి విధాల కేంద్రానికి, ప్రధానికి తాము చేసిన విజ్ఞప్తులను పట్టించుకోలేదని, రాష్ట్రానికి నయాపైసా కరువుసాయం విడుదల కాలేదని సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కాగా, ఉత్తర కర్ణాటక జిల్లాల్లో తాగు నీటి కోసం కనీసం 3 టీఎంసీల నీటిని విడుదల చేయాలని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య లేఖ రాశారు.

రాష్ట్రపతిపై సుప్రీంకోర్టులో కేరళ దావా

నాలుగు బిల్లులపై సంతకాలు చేయడం లేదని ఆరోపణ

▸▸ కారణాలు కూడా చెప్పడం లేదని ఫిర్యాదు

▸▸ గవర్నర్ ఆరిఫ్ ఖాన్‌పైనా వ్యాజ్యం



కోచి, మార్చి 23: కేరళ ప్రభుత్వం శనివారం అసాధారణ చర్యకు పాల్పడింది. కేరళ అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లులపై సంతకాలు చేయకుండా జాప్యం చేస్తున్నారని, ఇందుకు కారణాలు కూడా చెప్పడం లేదని పేర్కొంటూ ఏకంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సుప్రీంకోర్టులో దావా వేసింది. రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌పైనా దావా వేసింది. అసెంబ్లీ తీర్మానించిన ఈ బిల్లులను దీర్ఘకాలం, అనిశ్చితి కాలం పాటు తన వద్ద పెండింగ్‌లో పెట్టుకొని, చివరకు రాష్ట్రపతి పరిశీలనకు పంపించడాన్ని కూడా ప్రశ్నించింది. సుప్రీంకోర్టు ప్రశ్నిస్తుందన్న కారణంతోనే ముందు జాగ్రత్తగా వాటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపినట్టు అభిప్రాయపడింది. విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లు-2022, విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లు (నెంబరు-2)-2022, విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లు (నెంబరు-3)-2022, కేరళ సహకార సంఘాల సవరణ బిల్లు-2022లకు రాష్ట్రపతి ఆమోదం తెలిపి సంతకం పెట్టకపోవడాన్ని ఆ పిటిషన్‌లో ప్రశ్నించింది. ఎలాంటి కారణాలు చెప్పకుండానే ఆమోదం తెలపకపోవడాన్ని రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోరింది. ఈ నాలుగు బిల్లులతో పాటు మరో మూడు బిల్లులు...మొత్తం ఏడింటిని గవర్నర్ ఆరిఫ్ ఖాన్ రాష్ట్రపతి పరిశీలనకు పంపించడాన్ని కూడా తప్పుపట్టింది. గవర్నర్ చర్యను చట్టవ్యతిరేకమైనదిగా ప్రకటించాలని కోరింది. ఈ ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం ద్వారా రాజ్యాంగ నైతికతను ఉల్లంఘించినట్టయిందని, అందువల్ల ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కేరళ ప్రభుత్వం తన రిట్ పిటిషన్‌లో విజ్ఞప్తి చేసింది. అయితే, ప్రతివాదిగా మాత్రం రాష్ట్రపతి కార్యదర్శిని పేర్కొంది. ఆరిఫ్‌ఖాన్‌పై పిటిషన్‌లో గవర్నర్‌ను, గవర్నర్ కార్యాలయ అదనపు ప్రధాన కార్యదర్శిని ప్రతివాదులుగా పేర్కొనడం గమనార్హం. కేరళ అసెంబ్లీ 11 నుంచి 24 నెలల క్రితం ఆమోదించిన ఈ బిల్లులపై సంతకాలు చేయకుండా ఆపాలంటూ కేంద్రం రాష్ట్రపతికి సలహా ఇవ్వడాన్ని కూడా ప్రశ్నించింది. ఈ బిల్లులన్నీ రాష్ట్ర పరిధిలోకి వచ్చే అంశాలని తెలిపింది. వీటికి అనుమతి నిరాకరించడం అంటే సమాఖ్య వ్యవస్థకు నష్టం కలిగించడం, ఆటంకపరచడం కిందకే వస్తుందని వివరించింది.

కన్నీటి మాస్కో



(మొదటి పేజీ తరువాయి)

పుతిన్ శనివారం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న నలుగురు పారిపోయి, ఉక్రెయిన్ సరిహద్దు దాటటానికి ప్రయత్నిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. వారితోపాటు మొత్తం 11 మందిని భద్రతా దళాలు అరెస్టు చేశాయన్నారు. దాడిని పాశవిక ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఆదివారం దేశవ్యాప్త సంతాపదినంగా ప్రకటించారు. ఉగ్రదాడికి సంబంధించి మరిన్ని వివరాలు శనివారం వెల్లడయ్యాయి. వాటి ప్రకారం.. మాస్కో శివార్లలోని క్రాస్‌నొగోర్స్క్ ప్రాంతంలో ఉన్న క్రాకస్ సిటీ హాల్‌లో సోవియట్ యూనియన్ కాలం నాటి 'పిక్‌నిక్ రాక్‌బాండ్' సంగీత కార్యక్రమాన్ని తిలకించటానికి శుక్రవారం వందలాది మంది తరలివచ్చారు. ఆ హాల్‌లో 6,200 మంది కూర్చోగల సామర్థ్యం ఉంది. కొద్దిసేపట్లో మ్యూజిక్ షో ప్రారంభమవుతుందనగా.. రాత్రి 7.40 గంటలకు సైనిక దుస్తులు ధరించిన నలుగురు ఉగ్రవాదులు ఏకే 47 తుపాకులతో ఓ మినీవ్యాన్‌లో వచ్చారు. వచ్చీరాగానే హాల్‌లోకి ప్రవేశించి అమాయక జనంపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. బాంబులు వేసి విధ్వంసం సృష్టించారు. హాలును తగలబెట్టటానికి మంటలను పుట్టించే ద్రావకాన్ని కుర్చీలపై, కర్టెయిన్లపై వెదజల్లారు. మంటలు క్షణాల్లో ఎగిసిపడ్డాయి. జనం కకావికలమై.. ప్రాణాలు రక్షించుకోవటానికి పరుగులు తీశారు. పారిపోతున్న జనంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. హాలుపై అంతస్తులో కూర్చున్న వారు ఈ దృశ్యాలను తమ సెల్‌ఫోన్లలో రికార్డు చేశారు. ఆ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాదుల కాల్పులతోపాటు, హాలులో పొగ దట్టంగా అలుముకోవటంతో ఊపిరాడక కూడా చాలా మంది మరణించి ఉంటారని పేర్కొన్నారు. కాగా, దాడి నేపథ్యంలో మాస్కో నగరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రులకు రక్తదానం చేయటానికి మాస్కో వాసులు ఆసుపత్రుల ముందు బారులు తీరి మానవత్వం చాటుకున్నారు. 145 మంది గాయాలు పాలుకాగా వారిలో ఐదుగురు పిల్లలతో సహా 115 మంది చికిత్స పొందుతున్నారని ప్రభుత్వ ఆరోగ్య శాఖ అధికారులు ఓ జాబితాను వెలువరించారు.

ఇది మా పనే: ఇస్లామిక్ స్టేట్

రష్యాలో జరిగిన దాడి తమ పనేనని ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) ఉగ్రసంస్థ అఫ్ఘానిస్థాన్ శాఖ ప్రకటించింది. మాస్కో సమీపంలో భారీ సంఖ్యలో సమావేశమైన క్రైస్తవులపై దాడి జరిపి పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించామని, తమ ఫైటర్లు తిరిగి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారని తమ సోషల్ మీడియా ఖాతాల్లో వెల్లడించింది. దాడి ఇస్లామిక్ స్టేట్ పనేనన్న సంగతిని అమెరికా కూడా ధ్రువీకరించింది. మాస్కోపై దాడికి ఐఎస్ కుట్ర పన్నుతోందని తమకు లభించిన సమాచారాన్ని రష్యాకు ఈ నెలలోనే అందజేశామని అమెరికా అధికారులు వెల్లడించారు. దీనిపై అప్పట్లో వార్తలు రాగా.. ఇదంతా రష్యన్లను భయపెట్టటానికి అమెరికా చేస్తున్న ప్రచారంలో భాగమని పుతిన్ కొట్టివేశారు. కాగా, సిరియాలో 2012లో చెలరేగిన అంతర్యుద్ధంలో ఆ దేశ ప్రతిపక్షం, ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థ.. దేశాధ్యక్షుడు బషార్ అల్ అస్సాద్‌పై సాయుధ పోరు జరిపాయి. ఈ అంతర్యుద్ధంలో రష్యా అధ్యక్షుడు పుతిన్.. అస్సాద్‌కు మద్దతుగా 2015లో తమ సైన్యాన్ని పంపించారు. దీంతో తిరుగుబాటు విఫలమైంది. ఈ నేపథ్యంలోనే, పుతిన్‌పై ఇస్లామిక్ స్టేట్ ప్రతీకారం తీర్చుకోవటానికి తాజా దాడి జరిపినట్లుగా భావిస్తున్నారు.

తీవ్రంగా ఖండించిన ప్రపంచదేశాలు

రష్యాపై ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు. ఈ విషాద సమయంలో రష్యాకు బాసటగా ఉంటామన్నారు. అత్యంత హీనమైన పిరికి చర్యగా రష్యాపై ఉగ్రదాడిని ఐక్యరాజ్యసమితి అభివర్ణించింది. పలు దేశాలు దాడిని తీవ్రంగా ఖండించి, రష్యన్లకు సానుభూతి ప్రకటించాయి.

యుద్ధోన్మాదాన్ని పెంచటానికే మాపై ఆరోపణలు

ఉగ్రదాడిలో ఉక్రెయిన్ కోణం ఉందంటూ పుతిన్‌తోపాటు రష్యా అధికారులు చేస్తున్న ప్రకటనలను ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. యుద్ధాన్ని మరింతకాలంపాటు పొడిగించటానికి, రష్యన్లలో ఉక్రెయిన్ వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టటానికి, అంతర్జాతీయంగా ఉక్రెయిన్‌ను దోషిగా నిలబెట్టటానికి రష్యా ఈ ఆరోపణలు చేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సలహాదారు పేర్కొన్నారు. కాగా, పాతికేళ్లుగా అధికారంలో ఉన్న పుతిన్ ఇటీవల రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల నిష్పాక్షికతపై తీవ్ర సందేహాలున్నాయి.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Madikonda Village, Hanamkonda (Mdl), Warangal (Dist.), Editor: K. Srinivas. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.

మహిళా చిత్రాలకు మళ్లీ మంచి రోజులు

గ్లామర్ పాత్రలకే పరిమితమవకుండా నటనకు అవకాశమున్న సినిమాలను ఎంచుకుంటున్నారు మన కథానాయికలు. మహిళా ప్రాధాన్యం ఉన్న కథాంశాలతో తెరకెక్కుతున్న చిత్రాల్లో నటిస్తూ, తమకంటూ సొంత మార్కెట్‌ను పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. యాక్షన్ రోల్స్ కు సైతం సై అంటూ అభిమానులను అలరించేందుకు వస్తున్నారు.









నవ్వులు పంచే నాయిక

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలతో అభిమానులను అలరిస్తున్నారు కీర్తిసురేశ్. అగ్ర హీరోలతో నటిస్తూనే అడపా దడపా కథానాయిక ప్రాధాన్య చిత్రాలు చేయడం మొదట్నుంచి కీర్తి కొనసాగిస్తున్నారు. 'మహానటి' లాంటి ఘన విజయం ఆమె సొంతమైంది. అయితే ఆ తర్వాత ఆమె నటించిన హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాలు ఏవీ ఆ స్థాయి విజయాన్ని అందుకోలేదు. తాజాగా మరోసారి ఈ తరహా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు కీర్తిసురేశ్. 'రఘుతాత' చిత్రంలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రేక్షకులను ఆద్యంతం నవ్వుల్లో ముంచే వినోదాత్మక చిత్రమిదని కీర్తిసురేశ్ తెలిపారు. సుమన్ కుమార్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ, హోంబలే సంస్థ నిర్మిస్తోంది. అలాగే ఆమె టైటిల్ రోల్ పోషిస్తున్న మరో చిత్రం 'రివాల్వర్ రీటా'. ఇందులో కీర్తిసురేశ్ పాత్ర వినూత్నంగా ఉండబోతోంది, యాక్షన్ హీరోయిన్‌గా ఆమెకు సరికొత్త ఇమేజ్‌ను తెస్తుందని చిత్రబృందం తెలిపింది. కే చంద్రు దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ సీక్వెన్స్ కోసం కీర్తి ఫిటెనెస్ పైన దృష్టి పెట్టారు. వీటితో పాటు ఆమె హిందీలో 'బేబీ జాన్' అనే చిత్రం చేస్తున్నారు. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడు.





గర్ల్‌ఫ్రెండ్‌గా రష్మిక

కథానాయికగా బుడి బుడి అడుగులతో మొదలైన రష్మిక మందన్న ప్రస్థానం నేడు పాన్ ఇండియా స్థాయికి చేరింది. వరుస సినిమాలతో సక్సెస్‌ను కూడా ఎంజాయ్ చేసే తీరిక లేకుండా ఉన్నారు ఆమె. 'యానిమల్' చిత్రంతో సూపర్‌హిట్ అందుకున్నారు. ప్రస్తుతం హిందీలో 'ఛావా' అనే చిత్రం చేస్తున్నారు. తెలుగులో అల్లు అర్జున్ సరసన 'పుష్ప 2' చిత్రం చేస్తున్నారు. దీంతో పాటు రెండు హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నారు.

శాంతా రూబన్ దర్శకత్వం వహిస్తున్న 'రెయిన్‌బో' చిత్రం షూటింగ్ పూర్తయింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకొనే కథాంశంతో రూపొందుతోంది. నటుడు దేవ్‌మోహన్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఓ చిలిపి అమ్మాయితో ప్రేక్షకుల ప్రయాణం క్రేజీ రైడ్‌గా ఉండబోతోందని రష్మిక పేర్కొన్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' టైటిల్‌తో తెరకెక్కుతోన్న విభిన్న ప్రేమకథా చిత్రంలోనూ రష్మిక లీడ్‌రోల్‌లో నటిస్తున్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు.

డిటెక్టివ్ అను

ప్రభాస్ హీరోగా నటించిన 'సలార్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు శ్రుతీహాసన్. ఇప్పుడు ఆమె అడివిశేష్‌తో 'డెకాయిట్' చిత్రం చేస్తున్నారు. ఇందులో ఆమె యాక్షన్ రోల్ చేస్తున్నారు. ఇక తను లీడ్‌రోల్‌లో నటిస్తున్న 'చెన్నై స్టోరీస్' అనే ప్రాజెక్ట్‌ను ఆమె ఇటీవలే ప్రకటించారు. 'ది అరేంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్' అనే నవల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీని గురించి శ్రుతీ మాట్లాడుతూ 'ఇందులో ఇప్పటిదాకా నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నంగా ఉండడమే కాదు, నా మనసుకు బాగా నచ్చింది. ఇందులో నేను డిటెక్టివ్ అనే పాత్రను పోషిస్తున్నాను' అని చెప్పారు. తొలుత ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించిన సమంత తప్పుకోవడంతో ఈ ప్రాజెక్ట్ శ్రుతి చేతికి వచ్చింది. ఫిలిప్ జాన్ దర్శకత్వంలో సునీత తాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



రెండు చిత్రాలతో జేజమ్మ

ఇటీవలే 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో అభిమానులను అలరించారు అనుష్క శెట్టి. దీని తర్వాత ఆమె నటిస్తున్న రెండు చిత్రాలూ కథానాయిక ప్రాధాన్యమున్నవే. ఇటీవలే క్రిష్ దర్శకత్వంలో 'ఘాటీ' చిత్రాన్ని ప్రకటించారు. దీంతో కథానాయికగా ఆమె 50వ మైలురాయిని చేరుకుంటున్నారు. ఇప్పటికే కొంత భాగం చిత్రీకరణ పూర్తయింది. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నాయి. వ్యాపార రంగంలో రాణిస్తున్న ఓ యువతి కొంతమంది కుట్రల వల్ల నష్టపోయి వారి మీద ఎలా పగ తీర్చుకున్నారు అనే నేపథ్యంలో సాగుతుంది. అలాగే 'కథనార్' అనే చిత్రంతో జేజమ్మ మలయాళ చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రం విడుదలవుతోంది. 14 భాషల్లో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

కెరీర్ ఆరంభం నుంచీ ఎక్కువగా కథానాయిక ప్రాధాన్య చిత్రాలు చేస్తూ వస్తున్నారు ఐశ్వర్యా రాజేశ్. 'కౌసల్యా కృష్ణమూర్తి, ఫర్హానా, ది గ్రేట్ ఇండియన్ కిచెన్' లాంటి చిత్రాలు నటిగా ఆమె అభిరుచికి అద్దం పడతాయి. ఇప్పుడు ఆమె మరో లేడీ ఓరియంటెడ్ చిత్రానికి పచ్చజెండా ఊపారు. సవరి ముత్తు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి 'సిస్టర్' అనే టైటిల్ ఖరారుచేశారు. ఒక ఆస్పత్రిలో రాత్రి జరిగిన అనూహ్య సంఘటనల నేపథ్యంలో కథ సాగుతుంది. వేదిక కథానాయికగా తెరకెక్కుతోన్న లేడీ ఓరియంటెడ్ చిత్రం 'ఫియర్'. ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌కు హరిత గోగినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో నటిగా సవాల్‌గా నిలిచే పాత్ర పోషించాను అని ఆమె చెప్పారు.

ప్రస్తుతం బాలీవుడ్ చిత్రాలకు పరిమితయ్యారు పూజా హెగ్డే. 'దేవా'లో షాహిద్‌కు జోడీగా ఆమె నటిస్తున్నారు. 'కోబ్రా' దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో ఆమె ఓ చిత్రం చేయబోతున్నారని కోలీవుడ్ టాక్. హీరోయిన్ ఓరియంటెడ్‌గా ఈ చిత్రం ఉండబోతోందని తెలుస్తోంది.

అందం అభినయంతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టిన కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత రూట్ మార్చారు. హీరోయిన్ పాత్రలను పక్కనపెట్టి ప్రాధాన్యమున్న పాత్రలను ఎంపిక చేసుకుంటున్నారు. పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా తన సత్తా చూపించబోతున్నారు కాజల్. ఏసీపీ సత్యభామగా భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో తన పోరాట పటిమను ప్రదర్శించబోతున్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పణలో బాబీ తిక్క, శ్రీనివాసరావు టీ నిర్మిస్తున్నారు. అలాగే హిందీలో మహిళా ప్రాధాన్యం చిత్రంగా రూపొందుతున్న 'ఉమ'లోనూ ఆమె నటిస్తున్నారు. తథాగత సింహ దర్శకుడు. అవిషేక్ ఘోష్, మంత్రరాజ్ పలివాల్ నిర్మిస్తున్నారు.



ఇకపై నన్ను కలవాలంటే డబ్బు ఇవ్వాల్సిందే!

గ్యాంగ్స్ ఆఫ్ వసీపూర్, నో స్మోకింగ్, దేవ్ డి, బ్లాక్ ఫ్రైడే వంటి సంచలన సినిమాలు తీశారు డైరెక్టర్ అనురాగ్ కశ్యప్. ఆయన తీసే సినిమాలు విమర్శకుల ప్రశంసలు అందుకుంటూనే ఇండస్ట్రీలోకి వచ్చే కొత్త దర్శకులకు దిక్సూచిలా ఉంటాయి. ఎందరో ఔత్సాహిక దర్శకుల్ని, నటుల్ని ఆయన ఇండస్ట్రీకి పరిచయం చేసి వారిని ఓ స్థాయిలో నిలబెట్టారు. డైరెక్టర్ విక్రమాదిత్య మొత్వానే, విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి ఎంతో మంది ఈ రోజు బాలీవుడ్‌లో దూసుకుపోవడానికి కారణం అనురాగ్ వారికి అందించిన ప్రోత్సాహమే. తాజాగా ఈ దర్శకుడు పెట్టిన ఓ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. "ఫిల్మ్ మేకింగ్ పరంగా సలహాలు, సూచనలు అడిగే ఔత్సాహికుల్ని చూసి విసిగిపోయా. వారు ప్రతిభను నమ్ముకోకుండా కేవలం విజయానికి షార్ట్‌కట్ కోసమే నా దగ్గరకు రావడం నాకు ఎంతో అసహనం తెప్పించింది. ఇకపైన అలాంటివారిని ఉచితంగా కలవను. నా సమయాన్ని వృథా చేసుకోను. ఇకపై నన్నెవరైనా కలవాలంటే ముందుగానే డబ్బులు చెల్లించాలి. పదిహేను నిమిషాలకు లక్ష, 30 నిమిషాలకు రెండు లక్షలు, గంటకు ఐదు లక్షలు చార్జ్ చేస్తాను. మేము డబ్బులివ్వలేం.. కేవలం టెక్స్ట్ మెసేజ్ చేస్తాం అనే వారు దూరంగా ఉండొచ్చు" అని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన అనురాగ్ కూతురు ఆలియా కశ్యప్ "నన్ను కూడా ఎంతో మంది వారి స్క్రిప్ట్‌ను మీకు పంపమని నాకు మెసేజ్ చేస్తుంటారు. వారందరికీ ఇదే విషయాన్ని రిప్లైగా పంపిస్తాను" అని కామెంట్ చేశారు

వెయ్యి మంది డాన్సర్లతో హీరో ఇంట్రడక్షన్ సాంగ్




ఒక పాట చిత్రీకరణలో వెయ్యి మంది డాన్సర్లు పాల్గొనడం అంటే మాములు విషయం కాదు. అప్పుడెప్పుడో 1948 లో 'చంద్రలేఖ' చిత్రం కోసం జెమినీ వాసన్ దాదాపు ఐదు వందల మందితో డ్రమ్ డాన్స్ చిత్రీకరించి సంచలనం సృష్టించారు. ఆ తర్వాత మళ్లీ అంత భారీ స్థాయిలో డాన్సర్లపై పాట చిత్రీకరించిన సందర్భాలు లేవనే చెప్పాలి. 'భూల్ భూలయ్య 3' హిందీ చిత్రంలో హీరో ఇంట్రడక్షన్ సాంగ్ కోసం ఇప్పుడు వెయ్యి మంది డాన్సర్లతో పాట చిత్రీకరించనున్నారనే వార్త బీ టౌన్‌లో వైరల్ అవుతోంది. హారర్, కామెడీ కథాంశంతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తున్నారు. ముంబైలోని ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్‌లో ఈ పాటను చిత్రీకరించనున్నారు. నృత్య దర్శకుడు గణేశ్ ఆర్యన్ ఆధ్వర్యంలో వెయ్యి మంది డాన్సర్లు ప్రస్తుతం పాట చిత్రీకరణలో పాల్గొంటున్నారు. కార్తీక్ కూడా రెండు వారాలుగా ఈ పాట కోసం తయారవుతున్నారు. 'బాలీవుడ్ చరిత్రలోనే భారీ స్థాయిలో పాటలను చిత్రీకరించిన చిత్రాలు కొన్ని ఉన్నాయి. వాటిలో 'భూల్ భూలయ్య 3' పాట కూడా ఒకటిగా నిలుస్తుంది. ఈ సినిమా ఒక విజువల్ ఫీస్ట్ అని చెప్పవచ్చు. హీరో కార్తీక్ కెరీర్‌లోనే ఇదొక అద్భుత చిత్రంగా నిలిచిపోతుంది' అని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో భూషణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రం దీపావళి సందర్భంగా విడుదలవుతుంది.

ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు






ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
టెస్టామెంట్	వెబ్‌సిరీస్	మార్చి 27
హార్ట్ ఆఫ్ ది హంటర్	హాలీవుడ్ మూవీ	మార్చి 29
లాల్‌సలామ్	తెలుగు డబ్బింగ్	మార్చి 29
ది బ్యూటిఫుల్ గేమ్	హాలీవుడ్ మూవీ	మార్చి 29
ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో	హిందీ టీవీ షో	మార్చి 30
అమెజాన్ ప్రైమ్		
టిగ్ నొటారో	వెబ్‌సిరీస్	మార్చి 26
ది బాక్స్‌టర్స్	వెబ్‌సిరీస్	మార్చి 28
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
లవర్	తమిళ చిత్రం	మార్చి 27
పట్నా శుక్లా	హిందీ చిత్రం	మార్చి 29
ప్రేమలు	తెలుగు డబ్బింగ్	మార్చి 29
రెనెగడె నెల్ల్	వెబ్‌సిరీస్	మార్చి 29
బుక్ మై షో		
ది హోల్డోవర్స్	హాలీవుడ్ మూవీ	మార్చి 29
జియో సినిమా		
ఎ జెంటిల్‌మాన్ ఇన్ మాస్కో	వెబ్‌సిరీస్	మార్చి 29
ఈటీవీ విన్		
ఏం చేస్తున్నావ్?	తెలుగు చిత్రం	మార్చి 28



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం దర్శకుడు కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం.

ఆ గొంతులో మత్తు, గమ్మత్తు

కంఠంలో మెత్తని శృంగారాన్ని రంగరించి, మత్తు గొలిపే స్వరంతో పాటలు పాడే అరుదైన గాయని ఎల్.ఆర్.ఈశ్వరి. 'తీస్కో కోకో కోలా' (రౌడీలకు రౌడీలు), 'మాయదారి సిన్నోడు మనసే లాగేసిండు'(అమ్మమాట), 'గుడియెనక నా సామి గుర్రమెక్కి కూకున్నాడు (ఇదా లోకం), 'మసక మసక చీకటిలో మల్లెతోట ఎనకాల(దేవుడు చేసిన మనుషులు), 'సన్నాజాజూలోయ్ కన్నె మోజులోయ్(సింహబలుడు) 'మాయజేసి పోతివిరో నాగులు' (జీవితం), 'లే లే నా రాజా' (ప్రేమనగర్) వంటి ఎన్నో శృంగార గీతాలు ఎల్.ఆర్.ఈశ్వరి స్వరంతో జీవం పోసుకుని ప్రేక్షకులను అలరించాయి. ఆ రోజుల్లో క్రైమ్ చిత్రాలకు ఎల్.ఆర్.ఈశ్వరి పాట, సత్యం సంగీతం, జ్యోతిలక్ష్మి డాన్స్ ఉండాల్సిందే. కేవలం శృంగార తారలకే కాకుండా 'భార్యాబిడ్డలు' చిత్రంలో 'ఆకులు పోకలు ఇవ్వద్దు.. నా నోరు ఎర్రగ చేయద్దు' అంటూ హీరోయిన్ జయలలితకు కూడా తన స్వరాన్ని అందించారు ఈశ్వరి.

ఒకటా, రెండా.. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ, సింహళ భాషల్లో వేలాది పాటలు పాడిన ఈశ్వరి పూర్తి పేరు ఎల్.రాజేశ్వరి. అప్పట్లో ఎమ్మెస్ రాజేశ్వరి పేరుతో మరో గాయని ఉండడంతో ఈమె పేరుని ఎల్.



ఆర్.ఈశ్వరిగా మార్చారు నిర్మాత ఎ.పి.నాగరాజన్. ఆయనే 1959లో నిర్మించిన 'నల్ల ఇడత్తు సంబంధం' చిత్రంతో ఈశ్వరిని గాయనిగా పరిచయం చేస్తూ అందులో నాలుగు పాటలు ఆమెతో పాడించారు. 1964లో వచ్చిన 'జగన్నాటకం' చిత్రంలో ఈశ్వరి తొలి తెలుగు పాట పాడారు. నారాయణరెడ్డి రాసిన 'నాణ్యమైన పిల్లదాన్ని..అందాల చిన్నదాన్ని' అంటూ రాసిన పాట అది. దీన్ని నృత్యతార ఇ.వి. సరోజపై చిత్రీకరించారు. ఇక అప్పటి నుంచి ఈశ్వరి పాట ఒక చరిత్ర అయింది.

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
diksuchi@andhrajyothy.com
హైదరాబాద్ ● ఆదివారం 24 మార్చి 2024

ఏపీ పీజీ ఈసెట్ నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపీఎస్‌సీహెచ్‌ఈ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీ పీజీ ఈసెట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనిని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ (ఎస్వీయూ) నిర్వహిస్తోంది. ఈ టెస్ట్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంటెక్/ఎం ఫార్మసీ/ఫార్మాడీ (పీబీ)ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఏఐసీటీఈ గుర్తింపు పొందిన ఇంజనీరింగ్/ఫార్మసీ కాలేజీల్లో అడ్మిషన్స్ ఇస్తారు. సీట్ల భర్తీలో గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్న అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. తరవాతనే ఏపీపీజీఈసెట్ 2024 స్కోర్ సాధించిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.



విభాగాలు: కెమికల్, అగ్రికల్చరల్, ఏరోనాటికల్, అప్లయిడ్ పెట్రోలియం, ఆర్కిటెక్చరల్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, బయో కెమికల్, బయోఇన్ఫర్మాటిక్స్, బయోటెక్నాలజీ, బయోమెడికల్, సివిల్ కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, సివిల్ ఎన్విరాన్‌మెంటల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్, డెయిరీ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలిమాటిక్స్, ఫుడ్ సైన్స్/ఇంజనీరింగ్/టెక్నాలజీ, జియో ఇన్ఫర్మాటిక్స్, జియో సైన్స్, ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ప్రొడక్షన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ఇంజనీరింగ్, మెకట్రానిక్స్, మెకానికల్, మెటలర్జీ, మైనింగ్, మెకానికల్ మెరైన్, నేవల్ ఆర్కిటెక్చర్, పెట్రోలియం ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, ఫార్మసీ, వెటర్నరి సైన్స్, డెంటల్, అప్లయిడ్ కెమిస్ట్రీ, అప్లయిడ్ ఫిజిక్స్, అప్లయిడ్ మేథమెటిక్స్, టెలీ కమ్యూనికేషన్, అప్లయిడ్ స్టాటిస్టిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పవర్ ఇంజనీరింగ్, మైక్రో బయాలజీ, లైఫ్ సైన్సెస్ తదితరాలు.

ఏపీ పీజీ ఈసెట్ 2024 వివరాలు: ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. ఇందులో 120 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. విభాగానికి నిర్దేశించిన ప్రకారం సంబంధిత స్పెషలైజేషన్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నకు ఒక మార్కు. చొప్పున మొత్తం మార్కులు 120. ప్రశ్న పత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. పరీక్ష సమయం రెండు గంటలు. ఈ టెస్ట్‌లో అర్హత సాధించాలంటే కనీసం 30 మార్కులు(25 శాతం) రావాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఈ నిబంధన వర్తించదు.

అర్హతల వివరాలు: ఏఐసీటీఈ/యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఇంజనీరింగ్/ఫార్మసీ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి.

- ఎంటెక్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో బీఈ/బీటెక్/బీ ఆర్క్/ఏఎంఐఈ+డిప్లొమా/ఎమ్మెస్సీ/ఎంసీఏ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు.
- ఎంఫార్మసీ/ఫార్మాడీ(పీబీ) ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి బీఫార్మసీ/బీడీఎస్/ఎమ్మెస్సీ/ఎంబీబీఎస్ పూర్తిచేసినవారు అప్లయ్ చేసుకోవచ్చు.
- పీజీ ఈసెట్ రాయడానికి నిర్దేశించిన ఇతర అర్హత కోర్సుల వివరాలు, విభాగానికి ప్రత్యేకించిన ఏపీ పీజీ ఈసెట్ టెస్ట్ పేపర్‌ల వివరాలు, సిలబస్ కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1200; బీసీ అభ్యర్థులకు రూ.900; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.700
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 20
- **కరెక్షన్ ఆఫ్ ఆన్‌లైన్ అప్లికేషన్:** మే 8 నుంచి 14 వరకు
- **హాల్‌టికెట్స్ డౌన్‌లోడింగ్:** మే 22 నుంచి
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, అనంతపురం, చిత్తూరు, తిరుపతి, గూడూరు, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, నర్సరావుపేట, విజయవాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, భీమవరం, కడప
- **ఏపీ పీజీ ఈసెట్ 2024 తేదీలు:** మే 29 నుంచి 31 వరకు
- **వెబ్‌సైట్:** cets.apsche.ap.gov.in

కాకినాడ ఐఐఎఫ్‌టీలో బీబీఏ-ఎంబీఏ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ) - కాకినాడ క్యాంపస్‌లో ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్(ఐపీఎం)ను అందిస్తోంది. ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. ఇందులో బీబీఏ(బిజినెస్ అనలిటిక్స్), ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) కోర్సులు ఉంటాయి. ఇండోర్ ఐఐఎం నిర్వహించే ఐపీమ్యాట్ 2024 స్కోర్, అకడమిక్ ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మొత్తం 60 సీట్లు ఉన్నాయి.

ప్రోగ్రామ్ వివరాలు: మొదటి మూడేళ్లు బీబీఏ(బిజినెస్ అనలిటిక్స్) కోర్సు చదవాల్సి ఉంటుంది. ఇందులో సెమిస్టర్ విధానాన్ని అనుసరిస్తారు. దీనికి 150 క్రెడిట్స్ నిర్దేశించారు. ఈ కోర్సు పూర్తిచేసి బీబీఏ డిగ్రీతో ప్రోగ్రామ్‌నుంచి వైదొలగవచ్చు. తరవాత రెండేళ్లపాటు ఎంబీఏ(ఇంటర్నేషనల్ బిజినెస్) చదవాలి. ఇందులో ట్రైమెస్టర్ విధానాన్ని అనుసరిస్తారు. దీనికి 120 క్రెడిట్స్ నిర్దేశించారు. ప్రోగ్రామ్‌లో భాగంగా థియరీ సెషన్స్, ప్రాక్టికల్ సెషన్స్, కేస్ స్టడీస్, ప్రాజెక్ట్స్, ప్రజంటేషన్స్, సిమ్యులేషన్స్, గేమ్స్, రోల్ ప్లేస్, ఫీల్డ్ విజిట్స్, ఇండస్ట్రీ సెషన్స్ ఉంటాయి.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఆర్ట్స్/కామర్స్/సైన్స్ గ్రూప్‌లతో ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. మేథమెటిక్స్/ బిజినెస్ మేథమెటిక్స్/అప్లయిడ్ మేథమెటిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. పదోతరగతి, ఇంటర్ స్థాయిల్లో ప్రథమశ్రేణి మార్కులు తప్పనిసరి. 2022, 2023 సంవత్సరాల్లో ఇంటర్/తత్సమాన కోర్సు పూర్తిచేసినవారు, 2024లో చివరి సంవత్సర పరీక్షలు రాసినవారు అప్లయ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు 2004 ఆగస్టు 1న/ఆ తరవాత జన్మించి ఉండాలి. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్ల మినహాయింపు వర్తిస్తుంది.

ముఖ్య సమాచారం

ఐఐఎం ఇండోర్-ఐపీమ్యాట్ 2024

- **ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.4130; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2065
- **ఐపీమ్యాట్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 26
- **ఐపీమ్యాట్ 2024 తేదీ:** మే 23
- **వెబ్‌సైట్:** www.iimidr.ac.in

ఐఐఎఫ్‌టీ-ఐపీఎం

- **ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.2000; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 23
- **వెబ్‌సైట్:** www.iift.ac.in





పారని నక్క జిత్తు

ఒక అడవిలో ఓ నక్క ఉండేది. దానికి ఆహారం సులువుగా రావాలన్న ఆలోచన ఉండేది. దీంతో సోమరిగా ఉండేది. కష్టపడకుండా ఆహారం సంపాదించేది. ఒక రోజు ఉదయాన్నే వేటకు బయలుదేరింది. అడవిలో ఓ కుందేళ్ల గుంపు కనపడింది. హాయిగా ఉన్నాయవి. నేలమీద దుంపలను, క్యారెట్లను తింటున్నాయి. ఎంత రుచిగా ఉంటుందో వీటి మాంసం అనుకున్నది నక్క. పొదలమాటున దాక్కుంది.





రెండో రోజు మళ్లీ అదే ప్రాంతానికి వచ్చింది. కుందేళ్ల గుంపు అలానే ఉంది. అంటే ఉదయం పూట రోజు ఇలా ఆహారానికి వస్తాయన్నమాట అనుకుంది నక్క. పొదలచాటున నుంచి దూకింది. కుందేలు అప్రమత్తమై వేగంగా పరిగెత్తాయి. నక్కను తికమక పెడుతూ దొరికి నట్లే దొరికి.. తప్పించుకుపోయాయి. ఒక్క కుందేలు కూడా దొరక్క పోవటంతో నక్క బాధతో వెళ్లి పోయింది. కుందేళ్లు జాగ్రత్తపడ్డాయి.

నక్క ఈసారి ఆలోచన మార్చాలనుకుంది. దానికి ఆహారం పెద్దగా దొరకలేదు. ఆకలితో మాడిపోతున్నప్పుడు ఓ ఆలోచన వచ్చింది. రెండు రోజుల తర్వాత అటువైపు వెళ్లింది. ఈ సారి పొదలచాటున గంటలపాటు నిలబడి అట్లానే ఉంది. దాని నీడను గ్రహించాయి కుందేళ్లు. అలా సహనంతో కొన్ని గంటలపాటు నిలబడుకుంది. సాయంత్రం పూట నక్క ఇలా అనుకుంది మనసులో. 'ఈ కుందేళ్లకు ఈ సంతోషం ఉన్నదా? ఎంత హాయి జీవులు. ఇన్ని గంటలపాటు ఆడుకుంటే ఏవైనా నీరసపడిపోతాయి. అందుకే పరిగెత్తలేవు' అనుకుంది. కుందేళ్ల మీద దాడి చేయబోయింది. మళ్లీ కుందేళ్లు అదే వ్యూహాన్ని అనుసరించాయి. రెండు కుందేళ్లు దొరికినట్లే దొరికి తప్పించుకున్నాయి. క్షణాల్లో కుందేళ్లన్నీ వాటి కాలనీల్లోకి వెళ్లిపోయాయి. నీరసంతో నక్క ఇంటికి వెళ్లిపోయింది.

ఈసారి ఎలాగయినా కుందేళ్లను పట్టుకోవాలని అనుకున్నది. చూస్తుండగానే చలికాలం వచ్చింది. నక్క కోపంతో ఊగిపోకుండా వ్యూహం పన్నది. ఒక రోజు ఉదయాన్నే .. కుందేళ్ల రాకకు ముందే వెళ్లి చెట్టు ఎక్కి కూర్చుంది. ఆకుల మధ్యన నక్కి ఉంది. కుందేళ్లకు నక్క పైన ఉన్నది అనే విషయం నీడ వల్ల తెలుసుకున్నాయి. జాగ్రత్తగా ఉండాలని వాటి అరుపులతో చెప్పుకున్నాయి. నక్క చెట్టు పైనుంచి కిందకి కుందేళ్ల మీదకు దూకపోయింది. క్షణాల్లో పారిపోయాయవి. ఓ కుందేలు నాయకుడు దూరంగా ఆగి నిలబడ్డాడు. 'నాతో మీరు స్నేహం చేయవచ్చు' కదా అన్నది నక్క. 'నీ మోసం భరించలేం. మాకు స్నేహితులు వద్దు. మా చావు కోరికొనేవారితో మేమెందుకు స్నేహం చేయాలి' అన్నది కుందేలు. నక్క ఏమీ మాట్లాడకుండా వెళ్లిపోయింది.


ఎన్ని ఉన్నాయి?





సరైన నీడ ఏది?

దారి కనుక్కోండి



మహిళలకు 'జనరేషన్ గూగుల్ స్కాలర్‌షిప్'



ప్రముఖ ఎంఎన్‌సీ 'గూగుల్'- మహిళలకు 'జనరేషన్ గూగుల్ స్కాలర్‌షిప్' పేరిట ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే మహిళలు అర్హులు. భారత విద్యార్థినులు 'ఆసియా పసిఫిక్' కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 1250 దరఖాస్తులను అనుమతిస్తారు. ఎంపికైనవారికి 2500 యూఎస్ డాలర్ల స్కాలర్‌షిప్ లభిస్తుంది.

అర్హత: ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఏదేని ఆసియా పసిఫిక్ దేశంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీలో బ్యాచిలర్స్ డిగ్రీ ప్రవేశం పొందాలనుకునేవారు అప్లయ్ చేసుకోవచ్చు. కంప్యూటర్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్/తత్సమాన సాంకేతిక విభాగాలకు సంబంధించిన డిగ్రీ కోర్సులు ఎంచుకోవాలి. స్కూల్ స్థాయి నుంచి మంచి అకడమిక్ రికార్డ్ తప్పనిసరి. నాయకత్వ లక్షణాలు ఉండాలి. కంప్యూటర్లపై ప్రాథమిక అవగాహన కూడా లేనివారికి అవసరమైన పరిజ్ఞానాన్ని అందించడంలో ఆసక్తి ఉండాలి. టెక్నికల్ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన నైపుణ్యాలు ఉండాలి. దరఖాస్తుతోపాటు ఇచ్చిన రెండు షార్ట్ ఆన్సర్ ఎస్సే క్వశ్చన్స్‌కు కనీసం 500 పదాలకు తగ్గకుండా సమాధానాలు రాసి అప్‌లోడ్ చేయాలి. 2023-2024 విద్యా సంవత్సరంలో డిగ్రీ రెండో ఏడాది/మూడో ఏడాది కోర్సు రిజిస్టర్ చేసుకున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక: వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అకడమిక్ ప్రతిభ, సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 23
- వెబ్‌సైట్: https://buildyourfuture.withgoogle.com/

జాబ్ కార్నర్

ఫోరెన్సిక్ సైన్స్ వర్సిటీలో ఖాళీలు

గాంధీనగర్‌లోని కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చెందిన నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ... కింద పేర్కొన్న ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టుల వివరాలు

1. డిప్యూటీ డైరెక్టర్: **2 పోస్టులు**
2. సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్: **5 పోస్టులు**
3. జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్: **10 పోస్టులు**
4. సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్: **8 పోస్టులు**

విభాగాలు: ఫోరెన్సిక్ నార్కోటిక్స్/ఎన్‌డీపీఎస్, బాలిస్టిక్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్స్, డీఎన్ఏ ఫోరెన్సిక్స్, ఫోరెన్సిక్ సైకాలజీ, న్యూట్రిషన్ సప్లిమెంట్స్ టెస్టింగ్/ఫుడ్ ఫోరెన్సిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్, మల్టీమీడియా ఫోరెన్సిక్స్.

ఖాళీలు: 25


అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం ఉండాలి.

ఎంపిక విధానం: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా

దరఖాస్తు ఫీజు: రూ.1000. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 14

వెబ్‌సైట్: https://www.nfsu.ac.in/



విదేశాల్లో చదువులకు ఎంట్రెన్స్ టెస్టులు



విదేశాల్లో చదవాలనే కల చాలా మందికి ఉంటుంది. అయితే ఈ మధ్య కాలంలో విదేశాల్లో చదువులపై మరింత ఆసక్తి పెరిగింది. ఇంగ్లీష్ సహా కోర్సును బట్టి ఇంకొన్ని టెస్టులు ఇందుకు రాయాల్సి ఉంటుంది. కొన్ని యూనివర్సిటీలు ఆ పరీక్షలు అవసరం లేదనిచెబుతుంటాయి. అయినప్పటికీ ఆ టెస్టులను క్లియర్ చేస్తే విదేశీ వర్సిటీలు, కాలేజీలకు పెట్టిన దరఖాస్తు మరింత పటిష్టంగా ఉంటుంది. అంతేకాదు, కాలేజీ క్రెడిట్స్ నుంచి స్కాలర్‌షిప్స్ పొందేందుకు అర్హతను సాధించి పెడతాయి. అసలా టెస్టులు ఏవో చూద్దాం.

విదేశాల్లో చదవాలనుకునే వారు సాధారణంగా ఇంగ్లీష్ టెస్ట్ రాయాలి. ఈ పరీక్షల్లో నాలుగు మాడ్యూల్స్ - లిజనింగ్, రైటింగ్, రీడింగ్, స్పీకింగ్ స్కిల్స్ ఉంటాయి. ఇంగ్లీష్ మాట్లాడే దేశాల్లో ప్రధానంగా ఆ భాషపై అభ్యర్థికి ఉన్న పట్టును తెలిపేవి ఈ టెస్టులు. తాము ఆఫర్ చేసే కోర్సులను అర్థం చేసుకోగలరా లేదా అని తెల్సుకునేందుకు ఈ ఇంగ్లీష్ టెస్టుల్లో సాధించిన స్కోర్‌ను అడుగుతాయి. మినిమమ్ స్కోర్‌ను ఆశిస్తాయి. ఒక దేశం, చదవాలని భావిస్తున్న కాలేజీ లేదా విశ్వవిద్యాలయాన్ని బట్టి ఈ మినిమమ్ స్కోర్ కొద్దిగా అటూ ఇటూగా ఉంటుంది.

ఐఈఎల్‌టీసీ అకడమిక్ (www.ielts.org), ఐఈఎల్‌టీఎస్ యూకెవీఐ, టోఫెల్ ఐబీటీ (www.ets.org), డుయోలింగో(www.englishtest.duolingo.com), పియర్సన్(www.pearsonpte.com)- ఇంగ్లీష్ టెస్టుల్లో ముఖ్యమైనవి. యూకే విశ్వవిద్యాలయాలు ఎక్కువగా ఐఈఎల్‌టీఎస్‌కు ప్రాధాన్యం ఇస్తాయి.

యూజీ ప్రోగ్రామ్‌లకు

విదేశాల్లో యూజీ ప్రోగ్రామ్‌లకు ఇంగ్లీష్ టెస్టుకు తోడు కోర్సును అనుసరించి మరొక టెస్టును కూడా పాసవ్వాలి.

ఎల్ఎన్ఏటీ: యూకేలో (www.lnat.ac.uk)లా చదివేందుకు ఉద్దేశించిన టెస్ట్ ఇది. యూకే యూనివర్సిటీల కన్సార్టియం ఈ టెస్టుని డెవలప్ చేసింది. లా కోర్సు చేసేందుకు అవసరమైన ఆప్టిట్యూడ్, వెర్బల్ రీజనింగ్, కాంప్రహెన్షన్, ఇంట్రప్రెటేషన్, అనాల్సిస్, సింథసిస్, ఇండక్షన్, డిడక్షన్‌ను ఈ టెస్ట్‌లో పరిశీలిస్తారు.

ఎల్‌శాట్: అమెరికా, కెనడాలో లా చదివేందుకు(www.Lsac.org/lsat) అవసరమైన టెస్ట్‌గా దీన్ని నిర్దేశించారు. అభ్యర్థికి ఉన్న లాజికల్, వెర్బల్ రీజనింగ్ నైపుణ్యాలను పరీక్షించేందుకు అనువుగా దీన్ని రూపొందించారు.

ఎస్ఏటీ: స్కాలస్టిక్ అసెస్‌మెంట్ టెస్ట్ (www.collegeboard.com)దీని పూర్తి రూపం. అమెరికా, సింగపూర్, కెనడాలో చదువుకోవాలంటే ఈ టెస్ట్ రాయాలి. వెర్బల్, మేథమెటికల్, రైటింగ్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు. ఆ మూడూ జనరల్ కాగా, సబ్జెక్ట్ టెస్ట్‌లో ప్రత్యేకించి చదవాలని భావిస్తున్న సబ్జెక్టులో అభ్యర్థికి ఉన్న పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు.

అమెరికాలో చదువులకు ఏపీ టెస్టులు(www.collegeboard.com): అడ్వాన్స్‌డ్ ప్లేస్‌మెంట్స్ ఎగ్జామ్స్ ఇవి. చదవాలని అనుకుంటున్న కాలేజీ క్రెడిట్స్ సాధించేందుకు ఈ టెస్టులను ప్రత్యేకించారు.

ఇవి కాకుండా ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్(www.admissiontesting.org) ఉన్నాయి. యూకే మెడిసిన్‌లో చేరేందుకు యూక్యాట్ రాయాలి. బయోమెడికల్ సైన్సెస్ కోసం బీమ్యాట్, మేథమెటిక్స్ అలాగే ఎకనమిక్స్ కోసం టీఎంఏఏ రాయాల్సి ఉంటుంది. ఈ ఏడాది ఈ టెస్టుల నుంచి మినహాయింపు ఇవ్వవచ్చని భావిస్తున్నారు.

గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ కోసం

జీఆర్ఈ: యూఎస్, కెనడా, యూరప్, సింగపూర్‌లో ఇంజనీరింగ్, సైన్స్ ప్రోగ్రామ్స్ చేరేందుకు ఈ టెస్ట్ (www.gre.org) రాయాలి. ఈ గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామినేషన్‌లో రీజనింగ్, క్రిటికల్ థింకింగ్, అనలిటికల్, క్వాంటిటేటివ్, వెర్బల్స్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు.

జీమ్యాట్: గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (www.mba.com) ఇది. ప్రపంచవ్యాప్తంగా ఎంబీఏలో చేరేందుకు ఇందులో సాధించిన మార్కులు ప్రాతిపదిక. ఈ కంప్యూటర్ అడాప్టివ్ టెస్టులో ప్రధానంగా రీజనింగ్, క్రిటికల్ థింకింగ్ అనలిటికల్, క్వాంటిటేటివ్, వెర్బల్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు. ఎంబీఏ ఆఫర్ చేసే బిజినెస్ స్కూల్స్ మాత్రం ఈ టెస్టును ఒక సెలక్షన్ ప్రాతిపదికగా మాత్రమే పరిశీలిస్తాయి.

జీఏఎంఎస్ఏటీ: యూకే, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, సింగపూర్, ఐర్లాండ్‌లో గ్రాడ్యుయేట్ మెడికల్ ప్రోగ్రామ్‌ల్లో చేరేందుకు ఈ గ్రాడ్యుయేట్ మెడికల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్(www.gamsat.acer.org)ని రాయాలి. మెడిసిన్, డెంటిస్ట్రీ, ఆప్టోమెట్రీ, ఫార్మసీ, వెటర్నరీ సైన్స్ కోర్సుల్లో చేరేందుకు దీన్ని రాయాలి.

ఎంక్యాట్: అమెరికా, కెనడాలో మెడికల్ ప్రోగ్రామ్‌ల్లో చేరేందుకు దీన్ని(www.aamc.com) రాయాలి. ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష. ప్రాబ్లెమ్ సాల్వింగ్, క్రిటికల్ థింకింగ్, రిటన్ అనాల్సిస్, సైంటిఫిక్ కాన్సెప్ట్స్, ప్రిన్సిపల్స్‌పై విద్యార్థికి ఉన్న పరిజ్ఞానాన్ని ఇందులో పరీక్షిస్తారు.

పరీక్షపై అవగాహనకు తోడు సదరు పోర్టల్స్ ఉండే ప్రాక్టీస్ పేపర్స్‌ను సాల్వ్ చేస్తే ఈ పరీక్షల్లో గట్టెక్కవచ్చు.

డైలీ సుడోకు - 263

2		6	3		4			
		7					3	
	4				2			6
	8	3	1			9		5
1		9			5	6	7	
4			9				8	
	9					3		
			7		6	4		9

సుడోకు - 262 సమాధానం

3	5	8	4	7	2	9	1	6
9	6	2	5	8	1	7	4	3
4	7	1	3	6	9	8	5	2
5	9	7	8	4	3	6	2	1
1	2	4	7	9	6	3	8	5
6	8	3	2	1	5	4	7	9
7	1	9	6	5	8	2	3	4
2	4	6	1	3	7	5	9	8
8	3	5	9	2	4	1	6	7

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.